ఆంధ్ర సచిత్ర వారపత్రిక

సంక్రాంతి సంచిక

కొత్త సీరియల్
పసిడి బొమ్మ
ప్రారంభం!



11-17, జనవరి, '85
రు. 2/-

సంగీతం సార్వజనీకం

హైదరాబాద్ నోట్‌బుక్‌పై శ్రీ కె వి సూర్య-నారాయణ, హైదరాబాదు (30-11-84) వ్రాసిన లేఖ ప్రచురించిన మీకు అభినందనలు–


శ్రీ సూర్యనారాయణ వ్రాసినవి అక్షర సత్యాలు ఈ శీర్షికలో యిత పూర్వం కూడ ఒక సందర్భంలో (రిటైర్ అవుతానన్న కళాకారుని ఉద్దేశించి) విని వినీ విసుగు చెందకుండా అంటూ ఏమేమో వ్రాసారు శీర్షికా నిర్వాహకులు విసుగనేది ప్రతివారికి ఏదో స్థితిలో కలుగుతుంది కొన్ని రాతలు కొన్ని మాటలు వినగా వినగా

విన్న గాత్రాన్నే లేక పాటనే విని వినీ విసుగు చెందటం అనేది సినిమా పాటల శ్రోతల పరిధివారికి ఒప్పవచ్చును ఒక సృజనాత్మక కళా నిష్ణాతుల కళా నిధిపై విసుగు అనేమాట ఒప్పదు ప్రస్తార విశేషాలు, ప్రయోగాలు, లక్షణాలు కచేరీ, కచేరీకి విపులంగాను, కొంగ్రొత్తగాను కనిపిస్తూ అలరించే యిప్పట్నున విసుగనే మాట తెలివి తక్కువ మాట మాత్రమే కచేరీ కోసం అఖ్ఖులు చాచి ఎదురు చూచే శ్రోతలు ఆంధ్రలోనే కాదు దేశంలో లెక్కకు మిక్కిలిగా వుండటం, ఉన్న మాట నిర్భీతితో అనటం, ఎవరినీ లెక్క చేయని స్థాయిలో ఉండటం యిలాంటి రాతలకు మూల కారణం అయి వుండవచ్చును

ఆస్థాన విద్వాంసునిగా ఆహ్వానిస్తేగాని (ప్రభుత్వ-పరంగా) కచేరీ చేయననటంలో అనౌచిత్యం ఏమిటో తప్పు ఏమిటో తెలియటం లేదు

ఇదే శీర్షికలో చెరువు-అలక సామెత కూడ వచ్చింది ఒక మాట చెప్పాలి! భాషకు, సంగీతానికి తేడా భాషా కోవిదులకు తెలుసు సంగీతం సార్వ-జనికం భాషా భేదం అడ్డురాదు దేశం నాల్గు చెరుగులా ఔపాసన పట్టిన ఆ కళాకారునికి ఇలాంటి కలుషిత తటాక జలం కంటే స్వచ్ఛమైన అనేకానేక సెలయేళ్ళు, నదులూ, తటాకాలూ మన దేశంలో కోకొల్లలుగలవని ఏ మాత్రం భౌగోళిక పరిజ్ఞానంగల వారైనా తెలుసుకోగలరు కనుక 'ఎండిపోవుననే' జాలి చెంది బాధపడవలదని మనవి చేసుకొంటున్నాను

పల్లా గంగాధర చయనులు, ఏలూరు



మొదటి రాత్రి

కమలహాసన్ ముఖ చిత్రం బావుంది. అందులో ప్రచురించిన "మొదటి రాత్రి" కథ చాలా బావుంది అనేకంటే ఉదాత్తంగా తీర్చి దిద్దబడింది- అంటే బావుంటుంది– చిన్న కథ అయినా ఎంతో భావ-స్ఫోరకంగా వుండి, రస హృదయుల– సున్నిత మనస్సులను అతి సుకుమారంగా మీటింది!

కోలపల్లి ఈశ్వరరావు, నెల్లూరు. ☐

సంక్రాంతి శోభ

విధుర ఏకాంత మొకతో ఋతో జతగు వరవి
చలి చెంత చిరుసెగల కౌగిళ్ళ పొదల నుంచి
వచ్చింది సంక్రాంతి వసుధ వన్నెలు పరచి
తెచ్చింది నవకాంతి ధరణి పైమీగవిడిచి....

నీహార ప్రతిసీర హరివిల్లు సంధించ
అవనిపై అణువెల్ల అందగించిన వేళ
శబలవర్ణ తచాదు సుందరాకృతి దాల్చి
సంక్రాంతి సుమబాల తెలుగింటి ముగ్గులు...

మలికారు పంటలో ముడులు నిలిచి
పూల పచ్చని నోరు సగల ముడిచి
శైతన్న మోములో కళలు విరియ
పైరు పచ్చగ నవ్వె నాగేటి చాలు....

గొంతెత్తి రోపాన కోడి పుంజు
కాల్మువ్వ కసమసగ గొబ్బిపాట
హరిదాసు తంబుర సమరసంబున
బసవన్న తలయూచి వదము కదిపె....

ముద్దబంతుల ముదువు మెప్పూత పూసె
చేమంతి వన్నెల చెంప కొప్పులు మెరిసె
పల్లె నడుమ చిల్లు పాల్పే నకముతోడ
ఆరుబయట అంగళ్ళ ఆవని సంక్రాంతి...

–సాంధ్యశ్రీ

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938 - 1972)

శుక్రవారం 11-17 జనవరి, '85

శ్రీ రక్తాక్షినామ సం పుష్య బ పంచమి

సంపుటము 77 : సంచిక 19

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడిప్రతి వెల	రు 2-00
ఆరు మాసాల చందా	రు 55-90
పోస్టులో ఏడాది చందా	రు. 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం

సంక్రాంతి అలంకరణ

(చిత్రం టి వి ఎన్ మూర్తి)

కథలు :

ప్రణయ కలహం	24
కొయ్య బొమ్మలు	34
మమకారమే ఆరని జ్యోతి	58

సీరియల్ నవలలు :

పసిడి బొమ్మ	12
మౌన విపంచి	28
కాగితపు పడవలు	50
ఎద వీణ మ్రోగిన వేళ	62

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు-4, మనలో మాట-6, ధర్మపథం-8, న్యూ ఢిల్లీ లేఖ-10, వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి పొందిన వ్యాసం-20, వ్యక్తిగతం, వారఫలం-22, రెండవ బహుమతి పొందిన వ్యాసం-33, ఇ'వేమన' పద్యాలు-37, సినిమా విశేషాలు-38, కారు మబ్బుల్లో కాంతి రేఖ-40, సినిమా బాలట్ పత్రం-45, సరాగ మాల-46, ప్రశ్నావళి-56, మూడవ బహుమతి పొందిన వ్యాసం-60, ఫాలాక్షుని డైరీ-68, డాక్టర్ సలహాలు-70, హైదరాబాద్ నోట్‌బుక్-72

పై వారమే ప్రారంభం!

:కొత్త సీరియల్ నవల


రాగ సంధ్య


రచన

కాశీనాథుని సువర్చలా దేవి


ఆరోగ్యానికి రాచబాట
నెర్విటాల్®
బాల బాలికల పెరుగుదలకు
విద్యార్థుల వికాసానికి
వృద్ధుల ఆరోగ్య రక్షణకు
కార్మికుల కండపుష్టికి
సుఖ సంసారమునకు
SILVER JUBILEE
NERVITOL®
1955-1980
క్రీడాకారుల జవసత్వాలకు
లాయర్ల సమయస్ఫూర్తికి
Regd No 256479.
IMH
NERVITOL®
AN EFFICACIOUS TONIC
PRINCIPAL INGREDIENTS
GOLD BHASMA
MUTYA BHASMA
SARPA GANDHA
ASWA GANDHA
AMONG OTHERS
B. No. 349
Date of mfg Sep 80
220 ml.
MRP
INDIAN MEDICINE HOUSE
Prop: Dr. D Radhakrishnamurty
సోల్ డిస్ట్రిబ్యూటర్స్
మాన్ ఫార్మా ఏజన్సీస్
ఏలూరు రోడ్, విజయవాడ 520 002
P.B.NO.353


శ్రీమతి అవదానుల విజయలక్ష్మి


శ్రీ బులుసు వేంకటేశ్వర్లు


శ్రీ జి ఎన్ సూరి

మనలో మాట

మా పాఠకులు, రచయిత(త్రు)లు, ఏజంట్లు, ప్రకటనకర్త-లందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

(1984 దీపావళి కథల పోటీలో రు 650/- బహుమతి పొందిన ఆరు కథలపై మేము నిర్వహించిన పాఠకుల బాలట్, వ్యాస రచన పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వాటిని జయప్రదం చేసిన వారందరికీ మా కృతజ్ఞతలు)

బాలట్‌లో మొట్టమొదటిదిగా శ్రీమతి అవధానుల విజయలక్ష్మి రాసిన 'గురుస్సాక్షాత్. ' కథని పాఠకులు ఎన్నుకున్నారు రెండవ కథగా శ్రీ బులుసు వెంకటేశ్వర్లు రచన 'మ్రోగని మువ్వ, మూడవదిగా శ్రీ జి. ఎన్. సూరి రాసిన 'నాకూ ఓ ముహూర్తం పెట్టవ్ నాన్నా?' కథలు ఎన్నిక అయినాయి

ఇక మిగిలిన నాలుగు, అయిదు, ఆరు స్థానాలలో వరుసగా శ్రీ గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు రాసిన 'నేనేం చెయ్యనే చెప్పవే అమ్మా?', శ్రీ పులికంటి కృష్ణారెడ్డి రచన 'తెల్ల కాకి,' శ్రీ విశ్వనాధ గణపతిరావు రాసిన 'ఒంటిద్దు' కథలు వచ్చాయి

(ఈ అరుగురికీ మా ప్రత్యేక అభినందనలు తెలియ చేస్తున్నాము

పాఠకుల బాలట్‌లో మొదటి కథగా ఎన్నికై మరో రు 700/-లు అదనపు బహుమతిని అందుకున్న గురుస్సాక్షాత్ కథా రచయిత్రి శ్రీమతి అవదానుల విజయలక్ష్మి 1950లో సామర్లకోటలో జన్మించారు విద్యాభ్యాసం హైస్కూలు చదువు కాజీపేటలో కాలేజి చదువు హైదరాబాదులో కాస్టింగ్ చదువు నాగపూర్‌లో జరిగాయి కాస్త ఆలస్యంగా మొదలెట్టినా ఐ సి డబ్ల్యు ఎ చదువు జీవితానికి అర్థం చెప్పి వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దిందని అంటున్నారు ఈ రచయిత్రి ప్రస్తుతం నాగపూర్‌లో ఉన్న వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్‌లో అకౌంటెంట్‌గా పని చేస్తూ ఐ సి - డబ్ల్యు ఎ ఫైనల్‌కి చదువుతున్నారు వీరి తండ్రి శ్రీ సామవేదం సీతారామశాస్త్రిగారు సహజ కవే కాక చక్కని రచయిత కూడా తమకి పన్నెండో ఏడునించీ చిన్న కదలు రాయాలనే ఆసక్తికి తల్లి దండ్రుల ప్రోత్సాహం ఉండేదని వివాహం అయిన తర్వాత శ్రీవారు జగన్నాదరావుగారు స్నేహితులు మల్లంపల్లి గాందీరామారావు దంపతులూ ఇచ్చే ప్రోత్సాహం మరింతగా తోడై తమలోని సృజనాత్మక శక్తిని వెలికి తీస్తున్నదని ఆమె పేర్కొన్నారు ఇప్పటి వరకూ ప్రముఖ దిన వార మాస పత్రికలలో దాదాపు ముప్పయి అయిదు కదలు ప్రచురితం అయినట్లుగా తమ మొదటి కదని అచ్చులో చూసుకున్నప్పటి థ్రిల్ మళ్లీ తమ కథకి బహుమతి వచ్చిందన్న ఉత్తరాన్ని చూసినప్పుడు కలిగిందని రాశారు కీర్తిశేషులు కొడవటిగంటి కుటుంబరావు-గారు తమ అబిమాన రచయిత అని రాచకొండ విశ్వనాదశాస్త్రి బీనాదేవి లత ముప్పాళ రంగ నాయకమ్మ గోపీచంద్ బుచ్చిబాబుగార్లు కూడా తమ అబిమాన రచయిత(త్రు)లనీ పేర్కొన్నారు ఉద్యోగ బాద్యతలు ఇంటి బాద్యతలు చదువు- ఈ మూడింటివల్లా తమ అబిమాన రచయిత(త్రు)ల రచనలని ఎక్కువగా చదవలేకపోతున్నామనే అసంతృప్తి ఎప్పుడూ తమని వెంటాడుతూ ఉంటుందని అన్నారు

బాలట్‌లో రెండవ కదగా ఎన్నికై మరో రు 600/-లు అదనపు బహుమతిని అందుకున్న మ్రోగని మువ్వ కథా రచయిత శ్రీ బులుసువెంకటేశ్వర్లు తమ స్వస్థలం అయిన తూర్పు గోదావరి జిల్లా టి కొత్తపల్లిలో 1955వ సంవత్సరంలో జన్మించారు విద్యాబ్యాసం పోలవరం రాజమండ్రిలలో జరిగింది ప్రస్తుతం విశాఖజిల్లా లంకలపాలెంలోని జిల్లా-పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా ఉద్యోగం చేస్తున్నారు పద్య కవిగా తమని మొట్ట-మొదట పరిచయం చేసిన పత్రిక బారతి అని తెలియచేశారు గత పదేళ్ళుగా వీరి పద్య ఖండికలు సాహిత్య విమర్శన వ్యాసాలు కదలు బారతి ఆంధ్ర-పత్రిక తదితర పత్రికలలో వస్తున్నాయి శివా-లాపము అనే కావ్యాన్ని ప్రచురించారు ప్రియ-దర్శిని ఋతుదీప్తి తమ అముద్రిత కావ్యాలుగా కావ్య పఠనం తమ అబిమాన విషయం అనీ అబిమాన కవి విశ్వనాథ అనీ పేర్కొన్నారు కదల పోటీలో పాల్గొనటం బహుమతి పొందటం ఇదే ప్రదమం అని తెలియచేశారు


బాలట్‌లో మూడవ కదగా ఎన్నికై అదనపు బహుమతిగా రు 500/ లు అందుకున్న నాకూ ఓ ముహూర్తం పెట్టవ్ నాన్నా? కథా రచయిత శ్రీ జి ఎన్ సూరి పూర్తి పేరు గాదె సూర్యనారాయణ వీరు



శ్రీ గుండు సుబ్రహ్మణ్యదీక్షితులు

అమలాపురంలో జన్మించారు హైస్కూలు కాలేజి చదువు ' అక్కడే పూర్తి చేశారు కమ్మర్షియల్ ఆర్టిస్టుగా ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నారు సిస్టర్ సుజాత డ్రీమ్ గరల్ వైదేహి మధుమతి నవలలు చాలా కధలు ప్రచురింపబడినట్లు తెలియచేశారు తాము రాసిన జరుగుతున్న కధ సినిమాగా రూపుదిద్దుకున్నట్లు పేర్కొన్నారు తీయటి జ్ఞాపకాలతో పాటు చేదు అనుభవాలు తమని రచయితని చేశాయని అంటున్నారు స్నేహితునిగా అభిమానించే రోహిణీకుమార్ అస్తమానూ శ్రీ వీరేంద్రనాద్ పేరు చెప్పి తమలోని రచయితని రెచ్చగొట్టడానికి ప్రయత్నించే తమ్ముడు శ్రీ జి పి సి ప్రభు తమకెలాంటి బహుమతి వచ్చినా అది వారికే వచ్చినంతగా గర్వపడే అన్నయ్యలు శ్రీ జి ఎస్ రావు శ్రీ జి శంభుప్రసాద్‌లు తమని ప్రోత్సహించే వ్యక్తులుగా పేర్కొన్నారు కార్యేషు మంత్రి అన దగ్గ శ్రీమతి రామసీత చిన్న చిన్న అల్లర్లతో సార్ధక నామదేయుడనిపించే చిరంజీవి కృష్ణ తమ తోడూ నీడా అని తెలిపారు ఇక్కడ అంతా క్షేమం తర్వాత ఆంధ్రసచిత్రవారపత్రికలో బహుమతి పొందిన రెండవ కధ నాకూ ఓ ముహూర్తం పెట్టవ్ నాన్నా? అని పేర్కొన్నారు

ఇక కన్సొలేషన్ బహుమతిగా ఒక్కొక్కటీ రు 300/- చొప్పున అదనంగా అందుకున్న మూడు కధలలో నేనేం చెయ్యనే చెప్పవే అమ్మా? కధా రచయిత శ్రీ గుండు సుబ్రహ్మణ్యదీక్షితులు పుట్టిందీ పెరిగిందీ గుంటూరుజిల్లా నూతక్కిలో విద్యాభ్యాసం రాజమండ్రి విశాఖపట్నాలలో ఉద్యోగం ఇంచుమించు అన్ని కోస్తా జిల్లాలో ప్రస్తుతం స్వస్థలమైన ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్కల లెక్చరర్‌గా కృష్ణా జిల్లా ఉయ్యూరు మహిళతో వివాహం బి టెక్ చదువుతున్న కుమారుడు హైస్కూలు చదువులో ఉన్న ఇద్దరు కుమార్తెలూ ఒక ఇల్లు ఒక నవల (పడగ్గది వైరాగ్యం)



శ్రీ పులికంటి కృష్ణారెడ్డి

వీరి సంపదలుగా పేర్కొన్నారు పాశ్చాత్య సిద్ధాంతాల గొడవలు లేని మంచి కదలు స్వతంత్ర రచనలు నేడుచాలా వస్తున్నా తెలుగు సాహిత్యసేవే ప్రధానంగా పెట్టుకుని ఆ మంచిని పంచడానికి ప్రయత్నిస్తున్న బహు కొద్ది సంస్థలలో ఒకటైన ఆంధ్రపత్రికలో కధ బహుమతికి ఎన్నిక కావడం ఆనందాన్ని కలిగిస్తున్నది అని రాశారు ఈ కధ మోసానికి పట్టం కడుతోందేమిటి? మనిషంటే స్వార్థాల పుట్ట అంటుందేమిటి ఈ నవల? ఆడదంటే రేప్ చెయ్యబడ దగ్గ వస్తువంటాడేమిటీ రచయిత? ఇదేనా ఈ సమాజంయొక్క జీవన నాడి? వేల ఏళ్ళుగా భారతీయ సమాజం ఇట్లా బతికే బట్ట కట్టిందా? వగైరా ప్రశ్నలు పదేళ్ల క్రితం ఓ శుభ ముహూర్తాన తమని ఉక్కిరి బిక్కిరి చేసి ఊపేశాయనీ మొదటి కదని రాయించాయనీ వీరు తెలియ చేశారు హైస్కూలునాటి రచనా శక్తి లేటుగా తలెత్తి విజృంభిస్తోందని దానికి తాము చేస్తున్న ఉద్యోగం దోహదం కల్పిస్తున్నదనీ పేర్కొన్నారు ఒక పాత్రని అన్ని కోణాలనించీ పరిశీలించి దానిని తమలో ఆవహింప చేసుకుని ఆ పాత్రే తామైన అనుభూతిని పొందితేగానీ తమకి కాగితం మీద కలం నడవదని అంటున్నారు చిరకాలం నిలిచే కదలు నవలలు రాయాలన్నది తమ ఆశయంగా పేర్కొంటూ అందులో తాము కొంత వరకు కృతకృత్యులైనట్లు మిత్రులు అంటున్నా ఇంకా కావలసిందీ చెయ్యవలసిందీ అనంతంగా ఉందని తాము అనుకుంటున్నట్లు తెలియ చేశారు ఉత్తమాభిరుచులు ఉన్న పాఠకులు ఉన్నంతకాలం తమకి ప్రోత్సాహానికి లోటు ఉండదనీ ఆవేదనలనీ ఆనందానుభూతులనీ వారితోనే పంచుకుంటామని పేర్కొన్నారు శ్రీ దోనేపూడి వెంకయ్య (విజయవాడ) తమ రచనా మార్గ దర్శిగా వెల్లడించారు తాము రాసిన నేనేం చెయ్యనే చెప్పవే అమ్మా? కదలో నాలుగోవంతు మాత్రమే కల్పితం అని అన్నారు



శ్రీ విశ్వనాధ గణపతిరావు

కన్సొలేషన్ బహుమతిగా రు 300/ లు అదనంగా పొందిన మరో కధ తెల్ల కాకి రచయిత శ్రీ పులికంటి కృష్ణారెడ్డి కవిత్వం కదా రచయితగా పాఠకులకి సుపరిచితులే ఈయన తమ వివరాలని తెలియ చేస్తూ ఈ కింది విధంగా రాశారు

❦

ఇంట గెలిచి రచ్చ గెలవమన్నారు విజ్ఞులు అయితే అది అంత సులభమైన పనిగాదని మహా కవి వేమనే సెలవిచ్చినాడు మళ్లీ ఆయనే సాధనమున పనులు సమకూరు ధరలోన! అన్నాడు ఆ సాధనే యింత కాలానికి యింట గెలిచే అవకాశాన్ని కాదు అదృష్టాన్ని ప్రసాదించింది చాలా ఆనందంగా ఉంది! కారణం- ఆంధ్రపత్రిక నాకే కాదు ఎందరో మహా రచయితలకు పుట్టినిల్లు! ఆ యింట గెలిచినందుకు కలిగిన ఆనందం- యువ మాస పత్రికలో చక్రపాణి అవార్డు ఒకసారి కదకు మరొక సారి నవలకు ఆంధ్రభూమి సచిత్రవారపత్రికలో రెండుసార్లు కదలకు స్వాతిలో కదకు పల్లకిలో కదకు బహుమతులు వచ్చినప్పటి ఆనందంకంటే ఎక్కువగా ఉంది ఒక ప్రముఖ వారపత్రిక నాకు నచ్చిన నా కదను ఆరు నెలలు తన వద్ద సురక్షితంగా ఉంచుకొని తిప్పి పంపితే అదే కదను కీ శే శివలెంక శంభుప్రసాద్‌గారు భారతి మాసపత్రికలో మొదటి కదగా ప్రచురించి ఉండకపోతే నేను అడపా దడపా మొగానికంత రంగు పులుముకొంటూ నటుడిగానో లేకుంటే రైల్వే ప్లాట్‌పారం మీద ఎర్ర జండా పచ్చ జండా ఊపుకొంటూ అసిస్టెంటు స్టేషన్ మాస్టరుగానో ఉండవలసినవాణ్ని! నా కదకు బహుమతినిచ్చినందుకు కాదుగానీ- నన్నింత ఎత్తుకు ఎదగడానికి దోహదం చేసిన ఆంధ్రపత్రిక భారతి అధినేతలైన సంపాదకులకు ఎప్పటికీ కృతజ్ఞుడుగా ఉండడం నా విధి ఇక నన్ను గురించి నేను చెప్పుకొవడం కాదు- లోకం నన్ను గురించి చెబితే వినదామని సాహితీ వ్యవసాయం చేస్తున్న రాయలసీమ రైతును!

ప్రభువును సేవిస్తున్న వీరభటుడు ప్రాణాలకు తెగించి యుద్ధం చేసి, ఆయనను కాపాడి, ఆయనకు విజయం చేకూర్చగలడు సేవకుడు తన ప్రాణాలను ఒడ్డి అయినా ప్రభువుకు కలిగే అపాయాన్ని తప్పిస్తాడు. ఆ విధంగానే ఆయనను ఆశ్రయించి ఉన్న కవులూ, పండితులూ ఆయన కీర్తి ప్రతిష్ఠలకు లోటు రాకుండా చూసి, వాటికి వ్యాప్తిని కలిగించ గలరు ఇలా చెయ్యడం వారి వారి ధర్మం ఒకప్పుడు ప్రభువులు



వారిని ఉపేక్షించినా, ఆ ప్రభువు పట్ల ఆశ్రితులకు గౌరవం తగ్గదు. భక్తి తగ్గదు

విజయనగర సంస్థాన ప్రభువు విజయ రామ గజపతి మహారాజుగారి ఆస్థాన కవి అడిదం–సూరకవి. ఉదార బుద్ధిలేని దివాను ఆయనను సత్కరించ దలచినప్పుడల్లా అడ్డుపడుతూ ఉండేవాడు. గంపె డాశతో వచ్చిన ఆస్థాన కవికి నిరాశయే కలిగేది. అందువల్ల సూరకవి ఇతరుల నాశ్రయించి కాలం గడపవలసి వచ్చేది. విజయనగరంలో ఉండడం అరుదు.

ఒకప్పుడు పెద్దాపురంలో వత్సవాయి- తిమ్మ జగపతిరాజులుంగారి భవనంలో సంస్థానాధీశుల మహాసభ ఏర్పాటయింది. దానికి సంస్థానాధీశు లందరూ తమ ఆస్థాన కవులతో కూడా వచ్చారు. విజయ రామప్రభువు కూడా వచ్చారు. కాని ఆయన వెంట సూరకవి రాలేదు అప్పుడాతడు ఊరిలో లేడు. అత్తవారింటికి– కోటిపల్లి వెళ్లాడు విజయ రామరాజుగారికి నిరుత్సాహంగానే ఉండినది

మహాసభ జరుగుతున్నది. ఆయా ఆస్థాన కవులందరూ తమ తమ ప్రభువులను స్తుతిస్తూ పద్యాలు చదవసాగారు. విజయ రామరాజుగారి ముఖం చిన్న బోయింది కాని యింతలోనే ఒక వైపు నుండి మధుర కంఠ స్వరంతో ఆయనను ప్రశంసిస్తున్న పద్యం వినబడింది. ఆ పద్యం ఇదీ –

"రాజు కళంకమూర్తి, రతి
 రాజు శరీర విహీను, డంబికా
రాజు దిగంబరుండు, మృగ
 రాజు గుహాంతర సీమవర్తి, వి
భ్రాజిత పూష వాడ్విజయ
 రామ నృపాలుడు రాజుగాక, యీ
రాజులు రాజులే పెనుత
 రాజులుగాక, ధరాతలంబునన్"

ఈ పద్యం విని అందరూ కరతాళ ధ్వనులు చేశారు. విజయ రామరాజుగారు పొంగి పోయి, ఆ వైపు చూచారు పద్యం గానం చేసినది ఆయన ఆస్థాన కవి అడిదం– సూరకవియే! ఇతర కవుల పద్యాలన్నిటి కంటే ఆ పద్యమే ప్రశస్తంగా ఉన్నదని అందరూ ఎంతో మెచ్చుకొన్నారు.

కోటిపల్లికి వెళ్లిన సూరకవికి ఈ మహా సభ సంగతి తెలిసింది. ఆయన హుటాహుటిని బయలుదేరి సమయానికి పెద్దాపురం వెళ్లి తన బాధ్యతను నిర్వహించి ప్రభు భక్తిని ప్రకటించి ఆయనకెంతో ఆనందాన్ని కలిగించాడు.

బులుసు వేంకట రమణయ్య.

మనతో మాట.....

బాలట్‌లో చివరి కథగా వచ్చి కన్సొలేషన్ బహుమతిగా రు 300/-లు అదనంగా పొందిన 'ఒంటిద్దు' కథా రచయిత శ్రీ విశ్వనాధ గణపతిరావు శ్రీకాకుళం జిల్లా వీర ఘట్టంలో 1953 ఆగస్టు 24న జన్మించారు పెరగటం, చదవటం, ఉద్యోగం విశాఖపట్నంలో నేవల్ డాక్‌యార్డ్‌లో పైప్ ఫిట్టర్‌గా పని చేస్తున్నారు భార్య పేరు గంగాభవానీ వీరికి ఒక బాబు, ఇద్దరు పాపలు సంతానం తాము పరిశీలన ద్వారా మంచి రచనలు చెయ్యవచ్చునే కోవకి చెందిన వాణ్ణని ఈ రచయిత అంటున్నారు ఈ కథ అచ్చయిన తమ కథలలో తొమ్మిదవదనీ, బహుమతి పొందిన మొదటి కథ అనీ తెలియ చేశారు కథకి బహుమతినిచ్చి తమని మరిన్ని రచనలు చెయ్యమని ప్రోత్సహించిన ఆంధ్రసచిత్రవారపత్రికకి, తాము కలం పట్టిన నాటినించీ వచ్చే శంకలని తీరుస్తూ వెన్ను తట్టి రచనలు చేయమని ప్రోత్సహించిన విశాఖ షిప్‌యార్డు రచయితల సంఘం సభ్యులు శ్రీ కొరుకొండ సత్యానంద్, శ్రీ ఎం ఉమామహేశ్వరరావుగార్లకి, 1982లో తమ మొదటి రచనని ప్రచురించి రచయితగా పాఠక లోకానికి తొలిసారిగా పరిచయం చేసిన 'విజయ' మాసపత్రిక సంపాదకులకీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్లు రాశారు

దీపావళి కథలపై మేము నిర్వహించిన వ్యాస రచన పోటీలో కొత్త ఢిల్లీలో ఉంటున్న శ్రీమతి లక్ష్మీ కమలాకర్ రాసిన వ్యాసానికి మొదటి బహుమతి రు. 250/- లభించింది. విశాఖకి చెందిన శ్రీమంత్రవాది మహేశ్వర్ రాసిన వ్యాసానికి రెండవ బహుమతి రు. 150/-, హైదరాబాదు నించి శ్రీ కె. రామారావు రాసిన వ్యాసానికి మూడవ బహుమతి రు. 100/-లు లభించాయి. ఈ ముగ్గురు వ్యాస రచయిత(త్రి)లకీ మా అభినందనలు. బహుమతి పొందిన మూడు వ్యాసాలనీ ఈ సంచికలోనే వేశాము.

ఎప్పటివలెనే ఈ ఏడాది కూడా సినిమా బాలట్ నిర్వహిస్తున్నాము పాఠకులు ఈ సంచికలో వేసిన బాలట్ పత్రాన్ని పూర్తి చేసి 4-2-1985లోగా పంపగోరుతున్నాము పాఠకుల సౌకర్యం కోసం 1984లో విడుదలైన తెలుగు చిత్రాలు,వాటి దర్శకుల, సంగీత దర్శకుల వివరాల జాబితాని ఈ సంచికలోనే వేశాము. పాఠకులందరూ ఎంతో ఉత్సాహంగా సినిమా బాలట్‌లో పాల్గొని దానిని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాము. □











అమృతాంజన్‌కే తెలుసు ఒంటి నొప్పులు మరియు బెణుకుల బాధ



మృదువైన మూలపదార్థము వల్ల
ఉపయోగించుట సులభము

క్రొత్త కార్క్ అమరిక వల్ల
మందు శక్తికి రక్షణ



OBM 8777 TG




1984 ఒలింపిక్స్ క్రీడలలో
పాల్గొన్న భారత క్రీడాకారులకు
అధికారపూర్వకంగా పెయిన్ బామ్
సరఫరా చేసినవారు

అమృతాంజన్

ఏ ఇతర బాధలు కల్గించని
శీఘ్ర నివారిణిని నమ్మండి

న్యూఢిల్లీ లేఖ

దేశం ఎటువైపు వెళుతున్నది?



డా. జయదుబాషి

1984 ఒక భయంకరమైన సంవత్సరం మృత్యువు, వినాశనం విలయ తాండవం చేసిన సంవత్సరం ఈ సంవత్సరంలోనే ప్రపంచ వార్తా పత్రికలలో భారత దేశం పతాక శీర్షికలలోకి ఎక్కింది ఆ పతాక శీర్షికలు మృత్యువు, విషాదానికి సంబంధించినవి పంజాబులో మొదట ఒకటి అర హత్యలతో ప్రారంభమై తరువాత చిన్నచిన్న సామూహిక హత్యలు జరిగాయి స్వర్ణ దేవాలయంలో సైనిక చర్య జరిగినప్పుడు ప్రశాంతంగా ఉన్న ప్రజల మధ్య నెమ్మదిగా పురి విప్పుకుంటున్న తీవ్రవాదాన్ని ప్రపంచం గుర్తించింది అక్టోబరు 31 న జరిగిన హత్యలతో వారి భయాలు నిజమయ్యాయి ఇది జరిగిన ఒక నెల అయినా కాక ముందే భోపాల్ విషవాయు సంఘటన ప్రపంచ వార్తా పత్రికలలో మరోసారి పతాక శీర్షికలను ఆక్రమించింది ఈ సంఘటనలు అన్నీ ఒక దానితో ఒకటి సంబంధం లేనివా? నాకు తెలీదు ఇలాంటి సంఘటనలు జరగడంతో ఈ దేశం భయంకరమైన సుడి గుండంలో చిక్కుకుపోయింది, అంటే జరుగుతున్న సంఘటనలు ఎవరి చేతుల్లోను లేనట్లు కనిపిస్తోంది, సంఘటనలన్నీ, వాటంతటవే ఎవరి ప్రమేయం లేకుండా అవే జరిగిపోతున్నట్లు ఉన్నాయి

స్వాతంత్ర్యానంతరం దేశ పరిస్థితిని మూడు దశలుగా విభజిస్తాను ప్రతి ఒక్కదశ ఒక పుష్కర కాలం తీసుకుంది 1947 నించి 60 వరకు ముఖ్యంగా ఆశాజనకమైన దశ దేశంలో కొంతవరకూ ప్రణాళిక ప్రకారం జరుగుతున్నట్లు కనిపించింది కొత్త కర్మాగారాలు, ఆనకట్టలు, విద్యుత్ కేంద్రాలు నెలకొల్పబడినాయి భారత దేశం పురోభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రపంచం గుర్తించడం ప్రారంభించింది, అది ఇతర దేశాల మధ్య కూర్చోగల స్థాయిని కల్పించింది ఈ దశలోని ప్రథమార్ధంలో నేను ఇక్కడ లేను అయితే భారత దేశం, భారతీయులు ఒక గణనీయతను సాధించడాన్ని మీరు చూస ఉంటారు

రెండవ దశ 1961–73 ఈ దశ ఆందోళన కరమైనది పరిస్థితులు అదుపు తప్పడం మొదలయింది మిత్రులే శత్రువులైనారు, ఉత్తర దిక్కునించి దాడులు జరిగాయి ప్రణాళికలన్నీ నేలకూలాయి, అంచనాలు తప్పుదోవ పట్టాయి ఈ దశ ద్వితీయ భాగంలో శ్రీమతి గాంధీ పాలనలో దేశ పరిస్థితి అంతకు ముందు ఉన్న దాని కన్నా అధ్వాన్నం అయింది కొత్త పార్టీలు రావడం, పోవడంవల్ల ఏర్పడిన గందరగోళాలవల్ల నిరంతర రాజకీయ అశాంతితో కూడుకున్న సమయం అది అధికార పార్టీ క్రమేపీ దిగ జారిపోయింది కాంగ్రెసు పార్టీ రెండుగానూ, ఇంకా అనేక ఇతర పార్టీలగానూ, సోషలిస్టులు, కమ్యూనిస్టులుతో సహా చిన్నా పెద్దా పార్టీలుగా చీలిపోయింది కాంగ్రెసు పార్టీలో చీలిక శ్రీమతి గాంధీకి గొప్ప విజయంగా చెప్పబడింది కానీ దేశానికి సంబంధించినంతవరకు అది పూర్తిగా తప్పు అది ఏకాభిప్రాయ సాధన అన్న దానిని అంతం చెయ్యడానికి, కలతలు ప్రారంభం కావడానికి స్వచ్ఛందమైన వ్యూహంగా రూపొందింది అయితే దేశం ఆత్మలో అంతః కలహాలకి అది నాంది కావడం మనలో చాలా మంది గమనించలేదు అప్పటినుండి ఏకాభిప్రాయ ప్రాతిపదిక మీద కాకుండా సంకుచితమైన దృష్టిగల వారి అధికారం ద్వారా విషయాలు నిర్ణయింపబడ్డాయి, విధానాలు రూపొందించబడ్డాయి రెండవ దశ అనంతరం ప్రజలు ఒకరి నొకరు బెదిరించుకోవడం మొదలైంది దేశమంతటా అశాంతి వ్యాపించింది అసమర్థతతో కూడిన వాతావరణం ఏర్పడింది

మూడవ దశ 1973 నుంచి 1984 వరకు అది మిక్కిలి నిరాశాజనకమైనది ఎక్కువకాలం శ్రీమతి గాంధీ అధికారంలో ఉన్న ఈ దశలో ఆమె దేశ శ్రేయస్సు కోసం కొద్దిపాటి శ్రమని మాత్రమే వెచ్చించి తన శక్తులన్నింటిని పదవి పదిల పరచుకోవడం వైపు మళ్ళించారు భయంకరమైన విషాదంతో ఈ సంవత్సరాలు ప్రారంభమయ్యాయి అది అత్యవసర పరిస్థితి ఫాసిజం బీజాలు నాటిన అత్యవసర పరిస్థితి విషాదాంతంగా పరిణమించిన సంగతి మనందరికీ తెలుసు శ్రీమతి గాంధి తన రక్షక భటుల చేతులలో తన ఇంటి ఆవరణలోనే హత్య గావింపబడటం విషాదకరమైన విషయం అయితే, ఆమె దారుణ హత్య సందర్భంగా ఉద్భవించిన సానుభూతిని అధికార పార్టీవారు ఎన్నికలలో ఓట్లు రూపంలోకి మార్చుకోవాలను కోవడం మరీ విచారకరం చూస్తుంటే ఆమె మరణానికి ఒక విధంగా వారు సంతోషిస్తున్నారా అని అనిపిస్తోంది! ఫాసిజం అంటే ఇదే దేశాన్ని చేజిక్కించుకోవడానికి హింస, వ్యక్తిగతమైన, అందరికీ సంబంధించిన విషాదాన్ని ఉపయోగించుకోవడం అధికారాన్ని చేజిక్కించుకున్నా మనుకునే వాళ్ళు మరో ప్రతి పక్షాన్ని సహించలేరు అందువల్లనే కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్‌లలో గందరగోళాలు

ఎంత భయంకరంగా అది అంత మొందుతుందో తెలియనప్పటికీ ఇంకొక దశ అయిన నాలుగవ దశ ముందుంది అని నాకనిపిస్తోంది ప్రచ్ఛన్న యుద్ధం దిశగా మనం వెళుతున్నామా? నాకు తెలీదు కానీ, ఈ విషయాన్ని చాలామంది పూర్తిగా త్రోసి పుచ్చడం లేదు సంఘర్షణ రాజకీయాలకి పరాకాష్ట ప్రచ్ఛన్న యుద్ధం భారత దేశంలో ఇప్పుడిప్పుడే ప్రారంభమయిన వేర్పాటు వాద రాజకీయాలు నికరాగువా, హోన్డ్యురాస్ లేదా పొరుగున ఉన్న పాకిస్తాన్‌లలో ఏ విధంగా వేళ్ళూనుకున్నదీ మీరు చూస్తూనే ఉన్నారు వీటన్నిటినీ మించి ఒకవైపు పేదరికం విలయతాండవం చేస్తుంటే వేరొక వైపు అయిదు నక్షత్రాల సంస్కృతి వెల్లి విరుస్తోంది ప్రచ్ఛన్న యుద్ధానికి ఇవన్నీకూడా అనుకూల వాతావరణాలు నేనొక వేళ పొరబడి ఉండవచ్చు, కానీ ఈ దేశం మన ఆలోచనలకందని అగాధాల్లో పడబోతోందని నా కనిపిస్తోంది

అగ్రరాజ్యాలు ఆ విధంగా జరగాలని అనుకుంటున్నట్లు మనం తెలుసుకోలేకుండా ఉన్నాం స్వర్ణ దేవాలయంలో సైనిక చర్య జరిగినప్పుడు నేను యూరప్‌లో ఉన్నాను అప్పుడు అక్కడ మొదటి ప్రశ్న భారత దేశం విచ్ఛిన్నం కావడానికి ఇంకెన్ని రోజులు పడుతుంది? భారత వ్యతిరేకవాదులు చౌహాన్, ధిల్లాన్ కాక ఎక్కువగా భారతదేశం అంటే ఏమిటో తెలీని వెనిస్, లేదా లియాన్స్ (ఫ్రాన్స్) లో కూడా ఇదే ప్రశ్నలు వేసారు భారతదేశం ముక్క చెక్కలవుతుందని అమెరికన్లూ, రష్యన్లూ కాక జపాన్‌వారూ, అరేబియా వారూ కూడా అనుకుంటున్నారు జపాన్ దేశస్థుడైన ఒక వ్యాపారవేత్త తాము భారత దేశంలో దీర్ఘకాల ప్రణాళికలు ఏమీ వేయబోమని, ఎందుకంటే అయిదు సంవత్సరాల తరువాత భారతదేశం భవిష్యత్తు ఎలా ఉంటుందో ఎవరి ఊహకీ అందని విషయం అని అన్నారు

1984 వ సంవత్సరానికి ఆఖరి కాలమ్‌లో నేనీ విధంగా నిరాశ, నిస్పృహలతో కూడిన విషయం రాయడం విచారకరం

కానీ జరిగినవన్నీ గుర్తుంచుకుని జాగ్రత్తగా మనం వేసిన తప్పటడుగులు సరిదిద్దుకోలేకపోతే భోపాల్ విషవాయు దుర్ఘటనకన్నా మరింత విషమ పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుంది □

“మీయింట్లో గ్యాస్ లీక్ అయిన వాసన వస్తూంటే ఏంచెయ్యాలో తెలుసా మీకు?”



గాబరా పడకండి. మొట్టమొదట, ప్రెషర్ రెగ్యులేటర్ స్విచ్/సిలెండర్ వాల్వ్‌ని మూసివెయ్యండి. ఆ తర్వాత మీ స్టవ్ మీది గ్యాస్ ట్యాప్స్‌ని మూసి వెయ్యండి. మంటలన్నీ ఆర్పెయ్యండి; దీపం, అగరువత్తి అయినా సరే. ఎలక్ట్రికల్ స్విచ్‌లని వేటినీ ముట్టుకోకండి. కిటికీలు, తలుపులూ అన్నిటినీ తెరవండి. ఇప్పుడిక వెంటనే డిస్ట్రిబ్యూటర్‌ని పిలవండి.

సమస్య గనక మితిమీరిపోతే, అగ్నిమాపక శాఖవారిని పిలవండి.

గ్యాస్ లీకేజిని నిరోధించడం కోసం, తేలికైన యీ నియమాల్ని పాటించండి.

1. సిలెండర్‌ని ప్రతి రాత్రీ మూసి వెయ్యండి, అంతేకాకుండా మీరు పనిలోకి వెళ్ళే ముందూ, లేదా సెలవు మీద వెడుతూన్నప్పుడుగాని సిలెండర్‌ని మూసివెయ్యండి.

2. రబ్బరు ట్యూబుకి పగుళ్ళూ, చిల్లులూ, మెత్తబడిపోవడం లాంటివి వున్నాయోమోనని ఎప్పుడూ క్రమం తప్పకుండా పరీక్ష చేస్తూ వుండండి; మరీ ముఖ్యంగా చివరల్ని పరీక్షించండి.

3. పిల్లలను సిలెండర్ దగ్గరికి రానియ్యకండి.

4. సిలెండర్‌ని మీకు మీరే సొంతంగా రిపేరు, సరిచెయ్యడం లేదా పరీక్ష చెయ్యడంగాని ఎప్పుడూ చెయ్యకండి.

5. గ్యాస్ స్టవ్ వెలుగుతూన్నప్పుడు దాన్ని అలా వదిపెట్టి వెళ్ళకండి.

భద్రతకోసం, తేలికైన యీ నియమాల్ని జాగ్రత్తగా పాటించండి.

Bharatgas



కుకింగ్ గ్యాస్‌ని మీ నేస్తంగా చేసుకోండి.

ARTIG 4364 TEL

ప్రజల హితంకోసం భారత్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వారిచే యిది విడుదల చేయబడినది.

కొత్త సీరియల్ ప్రారంభం !



అనితకు ఆ రోజు అన్ని రోజుల్లాంటిది కాదు. ఆ రోజుకో ప్రత్యేకత వుంది.


ఆ రోజు చికాకులకు బాధలకు దూరంగా వుండాలనుకుంది. సంతోషంగా వుండాలని ప్రయత్నిస్తోంది. అలంకరణ విషయంలో గూడా ఎక్కువ శ్రద్ధ తీసు-కుంటోంది.

తను సహజంగానే అలంకరణ ప్రియురాలు. దానికి తోడు ఆ రోజు ప్రత్యేకంగా వుండాలనుకోడం....

అనిత జీవితంలో ఆ రోజుకు ప్రాముఖ్యత వచ్చి ఎన్నో ఏళ్ళు కాలేదు. సరిగ్గా ఆ రోజుకు రెండేళ్ళు.

ప్రతి సంవత్సరం ఆ రోజు పండుగలా జరుపుకోవాలని ఆమె మొదటి సంవత్సరమే నిశచయించు కొంది. అలాగే జీవితం వక్రించినా జరుపుకుంటోంది.





పద్మ మీనాల ముగ్గు
(13 చుక్కలు, చుక్క మధ్య చుక్క 7 వరకు)
శ్రీమతి యస్. మంగేశ్వరి

పసిడి బొమ్మ

వారం క్రిందటే షాపులు తిరిగి తిరిగి చీర తెచ్చుకుంది క్రీమ్ కలర్, స్నఫ్ కలర్‌తో బార్డర్ డిజైన్‌చేసి వున్న క్రీమ్ సిల్క్ చీర దాన్ని చూడగానే చేతిలోకి తీసుకుంది

"విజయ్‌కు ఈ కాంబినేషన్ ఎంత ఇష్టమో '

క్రిందటి సంవత్సరం అతడితో పాటు షాపుకు వెళ్ళి తన కిష్టమైన చీర తీసుకుంది కాని ఇప్పుడు తన కిష్టమైనది తీసుకోవాలనిపించలేదు విజయ్ అభిరుచులే గుర్తొస్తున్నాయి

విజయ్ దగ్గరుంటే ఇలా అనిపించేది కాదు ఒకరి ఇష్టాలు ఒకరికి చెప్పుకొని ఇద్దరి ఇష్టాలు కలబోసుకొని ఆనందంగా గడిపేవాళ్ళు

ప్చ్ తనకా అదృష్టం లేదు

నిజానికి తను విజయ్ ఇష్టాలనే కాదు విజయ్‌నే అనుకోగూడదు అతడలా ప్రవర్తించాడు

కాని ఈ శుభ దినాన్ని ప్రసాదించినది విజయే అతడు తన గురించి ఏమనుకున్నా ఎక్కడున్నా అతడు తన సౌభాగ్యం

ఆ రోజు వంటలు గూడా అంతే, అన్నీ విజయ్‌కు ఇష్టమైనవే చేయిస్తోంది

క్రిందటి రోజు రాత్రి ఈ రోజు ఏ వంటలు చెయ్యాలో చెబుతుంటే వంటావిడ అనసూయమ్మ జాలిగా చూసింది

భరించలేకపోయింది అనిత

'చూడండి అనసూయమ్మగారూ నేను జాలి పడే విధంగా బ్రతకడం లేదు నా జీవితంలో మరపురాని రోజు రేపు ఈ రోజు నా కిష్టమైనవి తింటాను ఇష్టమైన విధంగా వుంటాను అంటూ తన గదిలోకి వచ్చింది

ఆవిడ ఎవరికి ఇష్టమో తెలియని మనిషి కాదు అనసూయమ్మ ఆమె అయిదేళ్ళుగా ఈ ఇంట్లో వుంటోంది తన గురించి బాగా తెలుసు అందుకే అలా చూసింది ఏడుపు ముంచుకొచ్చింది

రేపటి రోజు గురించి గత సంవత్సరం ఎన్నికలలు గన్నది?"

"విజయ్ మీ రిచ్చిన కొత్త జీవితం పరిపూర్ణానందంతో సాగుతుందనుకున్నాను కాని మీరే ఆ ఆనందాన్ని త్రుంచేశారు " అనసూయమ్మ భోజనానికి రమ్మని పిలిచేవరకు అలాగే పడుకొని ఏడుస్తోంది

ఆమె పిలవగానే లేచి ముఖం కడుక్కొని వెళ్ళి టేబుల్ ముందు కూర్చుంది

ఆమె ముఖం ఏడ్చిన గుర్తుగా ఎఱ్ఱగా వుంది ఇంకా దుఃఖం తీరనట్టు ముక్కు పుటాలు అదురుతున్నాయి కండ్లలో నీటి పొర కదులుతోంది

"క్షమించండమ్మా నేను మిమ్మల్ని బాధపెట్టినట్లున్నాను " నొచ్చుకుంటూ అంది అనసూయమ్మ

అనిత ఏం మాట్లాడ లేదు

మౌనంగా నాలుగు మెతుకులు గతికి గదిలోకి వచ్చేసింది తిననంటే అనసూయమ్మ ఏం మాట్లాడుతుందోనని భయపడ వచ్చింది కాని తనకు తినాలనిపించలేదు

విజయ్ స్మృతులు ఆమెను వీడిపోవడం లేదు

"అనీ " అతడి పిలుపులో లాలిత్యం

అతడి గొంతులో మాధుర్యం

అతడి మోములో అనురాగ రేఖలు

నీ కేదో చెయ్యాలని కాదు నేను నిన్ను చేసుకోడం నీలాంటి అమ్మాయి అయితేనే నన్ను అర్థం చేసుకొని జీవితంలో ఆనందపు అంచులు చూపిస్తుందని ' తొలినాడు తన కండ్లలోకి చూసి అన్నమాటలు కేవలం తనను పొగిడేందుకు అన్నవికాదని అతడి దృఢ గంభీర స్వరం తెలియ చెయ్యగా పొంగిపోయింది

'విజయ్, నేను కోరుకున్నదిదే అనురాగ హృదయాన్ని అతడి ఎదలో గువ్వలా ఒదిగిపోయింది

"తనను అర్థం చేసుకున్న వ్యక్తి తన జీవిత సహచరుడయ్యాడు తనకిక ఏ లోటు వుండదు?" అనుకుంది కాని కాని ఆ ఆలోచన్ను భరించలేని దానిలా రక్కున లేచి టేబుల్‌మీద వున్న టేప్ రికార్డర్ తెచ్చుకుంది

చేదు అనుభవాలు గుర్తు చేసుకుంటే రేపు తను మంచం దిగలేదు మనసును మళ్ళించుకోవాలి మధురమైన జ్ఞాపకాలలో మనసు తేలిపోవాలి " టేప్ పెట్టింది

ఒన్ మినిట్ అనితాదేవి " విజయ్ గొంతు

టేప్ తీసేసింది అనిత

అది తన జీవితంలో మలుపుకు నాంది పలికిన రోజు

రికార్డ్ చేసేందుకు టేప్ సిద్ధం చేసుకొని అతడి దగ్గరికి వెళ్ళింది

అతడి ముందు కుర్చీలో కూర్చుని తను మాట్లాడబోతుండగా ఎవరో వచ్చారు వాళ్ళతో ఆ గదిలోనుండి వెళుతూ అతడన్న మాట అది

ఎంత గంభీర స్వరం అతడిది

మళ్ళీ అతడి గొంతు వినాలనిపించింది టేప్ పెట్టింది

"సారీ మీకు ఆలస్యం చేశాను" నమ్రత వుట్టిపడుతోంది అతడి స్వరంలో

"పరవాలేదు నాపని కొంచెం ఆలస్యం అయ్యే పని కాబట్టి వాళ్ళను పంపించి రావడమే మంచి దయింది " అంది అనిత

"ఆఁ మీరేం కావాలన్నారు?" అతడు కుర్చీలో కూర్చుంటూ అన్నాడు

'మీతో ఇంటర్వ్యూ అని చెప్పాను '

"ఓహో గుర్తొచ్చిన వాడిలా అని' ఇక మొదలు పెట్టండి ' అన్నాడు

నేను ఇక్కడికి వచ్చేవరకు మిమ్మల్ని మా కాలేజి పాత విద్యార్థిగా కొత్త వారిని ఆహ్వానించేందుకు పిలవాలనుకున్నానే కాని మరే ఆలోచనా రాలేదు మిమ్మల్ని చూశాక మీ గురించి నలుగురికి తెలుపాలనిపించింది

ఎన్‌లైవ్స్®

మి జీవితాలను వెలిగిస్తుంది

చీరలు
100% టెరీన్.
పాలియెస్టర్. షిఫాన్.
మరియు 100% కాటన్



ఇండెంటింగ్ ఏజెంట్లు :- ఆంధ్రప్రదేశ్ : బాలాజీ టెక్స్‌టైల్ ఏజన్సీస్, 3-4-384, టొబాకో బజార్, సికిందరాబాద్ 500 003, స్టాక్-కం-సేల్స్ డిపో : ఆర్. పి. డిస్ట్రిబ్యూటర్స్, 3-4-384 టొబాకోబజార్, సికిందరాబాద్ 500 003.

మరో సంక్రాంతి

తోటలో విచ్చిన బంతి పూలన్నీ
తమ వదనాలకు పసుపు రాసుకున్నాయి
పెరటిలో వేసిన భోగి మంటలు
కెంపు కుంకుమను నొసట దిద్దుకున్నాయి
పంటచేలన్నీ ఆకుపచ్చని
పట్టు చీరలు కట్టుకున్నాయి
వరి కంకులన్నీ బంగారు
చేమంతి బిళ్ళలను సిగను పెట్టుకున్నాయి
ముంగిట తీర్చిన రంగవల్లులు
ముత్యాల హారాలను మెడను వేసుకున్నాయి
గడపకు కట్టిన మామిడి తోరణాలు
పచ్చల నగలను మేన ధరించాయి
వీటన్నిటినీ
రవ్వల కాంతుల కన్నులతో తిలకిస్తూ
దరహాస చంద్రికలను పగడాల పెదవులపై మెరిపిస్తూ
సంక్రాంతి లక్ష్మి
ముగ్గుల రథంపై ఊరేగి వస్తోంది.....
మన మనోరథాలు తీరాలని దీవిస్తోంది!

—ఇసుకపల్లి సుజాత

పసిడి బొమ్మ

మీరు రైటర్ గదా అందుకని మీకు మనుషులను చూడగానే ఏమేమో అనిపిస్తుంటాయి నవ్వాడు విజయ్

పొరబడుతున్నారు మనుష్యులందరు ఆలోచన కలిగించలేరు ఏ కొందరో హృదయాన్ని కదిలించేది

అలాగా!" చిన్నగా నవ్వాడు విజయ్

నేను రచయితను కాదు కాబట్టి నాకా విషయాలు తెలియవు లెండి అంటూ టేప్ రికార్డర్ వైపు చూశాడు

'ఇంటర్వ్యూ అంటే వ్రాసుకొని ఏ పత్రికకో పంపిస్తారనుకున్నాను ఇదేమిటి రికార్డ్ చేస్తున్నారు? అనవసరమైన మాటలతో ఇప్పటికి సగం టేప్ వృధా అయివుంటుంది

"అరె, మరిచేపోయాను " అంటూ ఆమె టేప్ తియ్యబోతుంటే వుండనివ్వండి ఇంతవరకు విన్న వాళ్ళు నేనడిగేది గూడా వింటారు" అన్నాడు విజయ్ దానిమీద చెయ్యి వుంచి

"ఏమిటి మీరడిగేది?

మీ వృత్తి ప్రవృత్తి చెప్పారు నిన్న ఇలా రికార్డ్ చెయ్యడం హాబీనా? లేక మరేదైనా పనికోసమా?

"మీరు నన్ను ఇంటర్వ్యూ చేస్తున్నారా?" మెల్లగా నవ్వుతూ అంది అనిత

'నేనలా అనుకొని అడగలేదు తెలుసుకుందామనుకున్నాను '

అనిత సర్దుకొని కూర్చొని ఇంతవరకు నేనిలా చెయ్యలేదు రేపు మీ గురించి మేము స్టేజిమీద చెప్పే మాటలకన్నా ఈ టేపే ఎక్కువ మందిని తన వైపు ఆకర్షించుకొని ఎక్కువ విషయాలు తెలియచేస్తుంది అందుకే ఇలా చెయ్యాలనుకున్నాను అంది

బాగుంది నా గురించి తెలుసుకోడంవల్ల లాభమేమిటి?' అన్నాడు విజయ్ తేలిగ్గా నవ్వుతూ

మహాత్ముల చరిత్ర చదవడంవల్ల లాభమేమిటి? ఎదురు ప్రశ్న వేసింది అనిత

వాళ్లలో వున్న గుణ గణాలను రంగరించుకొని మంచి పౌరులుగా తయారౌతారు '

'ఇదీ అంతే ఇప్పుడు చాలా మంది యువతీ యువకులు ఈ దేశం మాకే మిచ్చింది? అంటూ నిరాశ నిస్పృహలతో వున్నారు మీలాంటి వాళ్ల గురించి తెలుసుకుంటే ఈ దేశానికి మన మేం చేస్తున్నాము?' అని ప్రశ్నించుకొని నిరాశను దూరం చేసుకొనే అవకాశం వుంటుంది

'మీరు నన్ను గొప్పగా వూహించుకుంటున్నారు ' అన్నాడు విజయ్

వూహించుకొనే అయితే ఈ పని కోసం ఇంత దూరం రాను నేను నిన్న ఇక్కడికి వచ్చినప్పుడు మీ గురించి ఎన్నో విషయాలు తెలుసుకున్నాను

"అయితే నేను చెప్పే దేముందింక?'

చాలా వుంది నేను తెలుసుకున్నది పైకి కనిపించే వాటి గురించి

"ఇప్పుడు అంతరంగం గురించి తెలుసు కుంటారా? విజయ్ చూపుల్లో అల్లరితనం చూసి క్షణం తత్తరపడింది అనిత

'మీరు చేస్తున్న పనులు మీ తృప్తి కోసం చేస్తున్నారో సమాజానికి తోడ్పడాలని చేస్తున్నారో తెలుసుకోడం తప్పు కాదనుకుంటాను "అది అంతరంగం గురించి తెలుసుకోడమే అనుకుంటే ఆమె మాటలను మధ్యలో నే త్రుంచేశాడు విజయ్

నేనేదో మాట వరసకంటే మీరు సీరియస్‌గా తీసుకున్నారేమిటి? నా గురించి చెప్పేందుకు నాకేదైనా అభ్యంతరం వుందంటే నేను ఇంటర్వ్యూకే ఒప్పుకొనేవాడ్ని కాదు అందులో మీరు రచయిత్రి మీరు ఇంటర్వ్యూ చెయ్యాలనుకున్నారంటే నన్ను నలుగురి దృష్టిలో పడెయ్యాలనుకున్నట్లేనని తెలుసుకోలేని మూర్ఖుడ్నికాదు అడగండి నా గురించి ఏం చెప్పాలి?

థ్యాంక్యూ అంటూ అతడివైపు కృతజ్ఞతగా చూసింది

"మీరు మా కాలేజిలో ఉత్తమ విద్యార్థి కంటూ ఏటా బహుమానం ఇస్తున్నారు లైబ్రరీకి కొంత డబ్బు ఇస్తున్నారు? ఎందుకు మీరిలా చెయ్యాలనుకున్నారు పాత విద్యార్థిగా ఆ కాలేజి మీద అభిమానంతో నా? మరేదైనా కారణం వుందా?"

విజయ్ చిన్నగా నవ్వాడు

నేను నిజంగా ఆ విషయం గురించి ఇంత వరకు ఆలోచించలేదు ఉత్తమ విద్యార్థికి బహుమానం లైబ్రరీకి కొంత డబ్బు ఇవ్వడంవల్ల నేను గొప్పవాడ్నై పోయానని అనుకోడంలేదు నాకు డబ్బుంది ఇంకా సంపాదిస్తాను ఇవ్వాలనిపించింది ఇస్తున్నాను '

అభిమానం వుంటేనే అలా ఇవ్వాలనిపించేది మీరు చదివిన కాలేజి అంటే మీకు చాలా అబిమానం వుందన్నమాట '

'కావచ్చు అందుకే ఆ కాలేజిలోనే ఈ పద్ధతి ప్రవేశపెట్టి వుంటాను అంతేకాదు అక్కడికి పాత విద్యార్థిగా వస్తున్నాననుకుంటే చాలా సంతోషంగా వుంది" అన్నాడు విజయ్

అనిత సంవత్సరంగా ఆ కాలేజిలో పని చేస్తోంది కాలేజిలో ఉత్తమ విద్యార్థి కంటూ కొంత డబ్బు లైబ్రరీకి కొంత డబ్బు వార్షికోత్సవంనాడు 'విజయ్' అనే వ్యక్తి ఇస్తున్నాడని విన్నది అయితే అతడు స్వయంగా వచ్చి సభాముఖంగా ఇచ్చేందుకు అంగీకరించడని చెప్పారు అతడు ఆ కాలేజి పాత విద్యార్థి అని కొద్ది రోజుల క్రిందటే తెలుసుకుంది

ఆ కాలేజిలో అలవాటుగా కొత్త విద్యార్థులను ఆహ్వానిస్తూ జరిగే



పంక్షన్‌కు ఎవర్ని ఎలవాలో నని ప్రిన్సిపాల్ ఆలో చిస్తొంటే తనే విజయ్ పేరు చెప్పింది

అతడు ఒప్పుకోడన్నాడు ప్రిన్సిపాల్

అతడు ప్రకటించిన బహుమానం ఇచ్చేందుకు రావడం వేరు ఇది వేరు అతడా బహుమానం ఇచ్చేందుకు వస్తే ఎవరైనా పేరు కోసం ఇస్తున్నాడని అనుకుంటారని సందేహించి వుండొచ్చు అతడ్ని పాత విద్యార్థిగా ఆహ్వానిద్దాం అంది అనిత

ప్రిన్సిపాల్ వెంటనే సరేనని ఒప్పుకొని అతడ్ని ఆహ్వానించేందుకు ఆమెను గూడా రమ్మన్నాడు

ప్రిన్సిపాల్ అనితను అతడికి పరిచయం చేసి ఆమే అతడ్ని ఆహ్వానించ వున్నదని గూడా చెప్పాడు

మి పేరు విన్నాను మిమ్మల్ని చూడడం సంతోషంగా వుంది అన్నాడు విజయ్

ఇంతకు మేము అడిగిన దానికి మీరు జవాబు చెప్పలేదు అంది అనిత నవ్వుతూ

మీరు రమ్మన్నది పాత విద్యార్థిగా కాబట్టి రాననేందుకు వీల్లేదు మీ ఆహ్వానాన్ని ఆజ్ఞగా భావించాలి

మీరలా అనుకోడం మా అదృష్టం అన్నాడు ప్రిన్సిపాల్

విజయ్ చదివేటప్పుడు వున్న ప్రిన్సిపాల్ అతడు చదువు ముగించుకొని వెళ్ళిన సంవత్సరమే రిటైరయ్యాడు

దాదాపు ఏడేనిమిదిదేళ్ళ క్రిందటి విద్యార్థి విజయ్ ఎమ్ ఎస్ సి చదివాడు

అతడు చదివేనాడున్న అధ్యాపకు లెందరో మారినా అతడు కళాశాలను అభిమానిస్తూనే వున్నాడు నిన్నటి మాటలు తలుచుకుంటూ అనుకుంది అనిత

తమ ఆహ్వానం అతడికి అంత సంతోషం కలిగిస్తుందనుకోలేదు తను ఇతడు ఒప్పుకుంటాడో లేదోనని అనుమానించింది గూడా ఆ మాటే అతడితో అంది

ఇదివరకు నన్ను నేను ఇవ్వాలనుకున్న బహుమతిని ఇచ్చేందుకు రమ్మన్నారు అది నా కిష్టం లేదు నేను ఆ కాలేజి విద్యార్థిని అందరి దృషిలో అలాగే వుండాలని నా కోరిక అందుకే రానన్నాను

తన వూహ నిజమేనన్నమాట అనుకొని మరో ప్రశ్న అంది అనిత అడగండి

మీరు నర్సింగ్‌హోమ్ పెట్టారని విన్నాను మీరు డాక్టరు కాదు అలాంటప్పుడు మీరు దాన్ని స్థాపించారంటే ఏదో కారణం వుంటుంది అదేమిటో తెలుసుకోవచ్చా?

విజయ్ చిరుదరహాసం చేశాడు మీరు విన్నది పూర్తిగా అబద్ధం నేను నర్సింగ్‌హోమ్ పెట్టలేదు

నిన్న మి ఆఫీసుకు వచ్చిన వాళ్ళు చెప్పారు విజయ్ నర్సింగ్‌హోమ్ మిదేనని నిన్న విజయ్‌తో మాట్లాడేందుకు వచ్చినప్పుడు అతడి రూమ్‌లో ఎవరితో నో మాట్లాడుతుంటే వరండాలోకి వచ్చి నిల్చున్నారు అనిత ప్రిన్సిపాల్

అప్పుడు ఆఫీసుకు పనిమీద వచ్చిన కొందరు అనితను గుర్తించి ఆమెతో మాట్లాడుతూ విజయ్ గురించి చెప్పారు విజయ్ ఆ కంపెని అధినేతగానే కాకుండా నర్సింగ్‌హోమ్ స్థాపించి కొందరి డాక్టర్లను నియమించి ప్రజా సేవకుడిగా పేరు తెచ్చుకుంటున్నాడన్నారు

వాళ్ళకు నిజం తెలియదు నేను అక్కడి డాక్టర్లను తరుచుగా కలవడం చూసి అలా అనుకుంటున్నారు ఆ డాక్టర్లు నా స్నేహితులు

మిమ్మల్ని వాళ్ళతో చూసి అలా అనుకుంటారా? నమ్మలేని దానిలా అంది అనిత

మీరేదో దాస్తున్నారు

దాచేదేముంది? అది నా మిత్రు లిద్దరు కలిసి పెట్టుకున్నది నేను చిన్నతనంలో డాక్టరై నర్సింగ్‌హోమ్ పెట్టాలనుకున్నాను కాని హైస్కూలు చదువు ముగిసి కాలేజికి వెళ్ళే సమయంలో అనిపించింది నా కా వృత్తికి కావల్సిన ఓర్పు ధైర్యం లేవని ఆ ప్రయత్నం విరమించుకున్నాను నా స్నేహితులు మాత్రం మెడిసన్ చదివారు కాని వాళ్లకు వుద్యోగాలు దొరకలేదు ప్రాక్టీసుమీద ఆదాయం లేదు అందుకని నేనే వాళ్ళకు నర్సింగ్‌హోమ్ పెట్టమని చెప్పాను అదయితే ఆట్టహాసంగా కనిపించి ప్రజల దృష్టిని తన వైపుకు తిప్పుకొని వాళ్ళకు నాలుగు డబ్బులు వచ్చేలా చేస్తుందనుకున్నాను వాళ్ళు ఆర్థికంగా అంత శక్తిలేని వాళ్ళవ్వడంవల్ల కొంత డబ్బు అప్పిచ్చాను మరి కొంత డబ్బు బ్యాంక్ ద్వారా ఇప్పించాను దానితో వాళ్ళు నన్ను మీలాగే గొప్ప మనిషిగా భావించారు నర్సింగ్‌హోమ్‌కు నా పేరు పెట్టారు ఒకరకంగా నా సలహాకు పీజు లాంటిది ఆ నర్సింగ్‌హోమ్‌కు నా పేరు పెట్టడం అంతే కాని నేను నర్సింగ్‌హోమ్ పెట్టలేదు వాళ్ళకు నేనేమీ చెయ్యలేదు

విజయ్ మెప్పుకోలుగా చూసింది

డబ్బున్న వాళ్ళందరు మీలా చేస్తారా? అతడు తను చేస్తున్న పనేది ఘనకార్యం అనుకోడం లేదు తన తృప్తి కోసం సంతోషం కోసం చేస్తున్నా ననుకుంటున్నాడు

ఎంత వున్నతుడు!

అలాంటి వ్యక్తి తన జీవితంలోకి ప్రవేశిస్తున్నాడంటే ఏ యువతి పొంగిపోదు! జ్ఞాపకాల్ని మరుగున పడుతూ వాస్తవం గుర్తు రావడంతో కన్నీరు వాగులౌతున్నాయి

తను వింటోంది ఆనందం నిండిన గత జీవిత సంభాషణలను తనకు మిగిలింది కన్నీటి బ్రతుకు టేప్ తీసేసింది

సహజ సంక్రాంతి

సుఖారామం
సుహృద్ధామం
అవాలీ జగతి
అప్పుడే ప్రగతి–
కుచేలుడునూ
కుబేరుడునూ
'త్వమే వాహం'
సహో దరులుగ
బ్రతకవలె నిరతం
అదే అద్వైతం–
కులం అంటే కొలిమిరా అని
మతం అంటే మాయరా అని
మానవతయే ప్రేము కతయే
మనిషి మనుగడ వెలుగు బాటని
చాటుటే సమత
సత్య మౌనవత–
బ్రతుకు గదిలో
భయం దుప్పటి
కప్పుకొని కనువిప్పులేక
మార్పు అంటే
మరణ మనుకొని
విప్లవమును విలయమనుకొని
కలవరించే పలవరించే
పిరికి పందులు ధనంజయుల్లై
లేచుటే క్రాంతి, దేశ
కాల సంక్రాంతి–

— జె. బాపురెడ్డి

పసిడి బొమ్మ

'తెల్లవారగానే విజయ్ స్వరం వినాలనుకుంది కాని అది తనకు ఆనందం కలిగించదు ఆవేదనలో ముంచెత్తుతుంది రేపు దీని వైపు గూడా చూడగూడదు ' టేప్ రికార్డర్‌ను తీసుకొని వెళ్ళి అల్మారాలో పెట్టింది

టేప్ రికార్డర్‌నైతే తీసి పెట్టగలిగింది కాని మనసునేం చెయ్యగలదు? ఆ జ్ఞాపకాల నెలా మరవగలదు?

* *

తెల తెల వారుతుండగా నిద్ర లేచింది అనిత

'తను బాధనే దరికి రానివ్వగూడదీ రోజు ' గుర్తు చేసుకుంటు-ప్పట్లుగా అనుకుంది

రాత్రి స్మృతు లేవీ ఆమెను బాధించడం లేదు

'విజయ్ తనను జీవితంలో వద్దనుకున్నా హృదయం నుండి తొలగించు-లేక పోతున్నాడు అందుకే అతడి జీవిత నౌకలోక మరొకర్ని ఆహ్వానించ-లేదు ఆ భావనే ఆమెకు ప్రశాంతత నిస్తోంది

మంచంమిదినుండి లేచింది

ఎదురుగా విజయ్ ఫోటో

చిరునవ్వులు చిలికిస్తున్నాడు

అతడి చూపులు రారమ్మన్నట్లుగా వున్నాయి

అనీ అటే చూస్తున్న అనితకు అతడు పిలిచినట్లే అనిపించింది ఆ పిలుపులో ఎంత అనురాగం '

విజయ్ ' ఫోటో దగ్గరికి వచ్చింది

మీ అనురాగ జల్లులో తడిసిన నేను మీకు దూరమై ఎలా ఈ జీవితం గడపడం?' కండ్లలో నీళ్ళు చిప్పిల్లగా గబుక్కున తుడుచుకుంది

తనీ రోజు బాధపడగూడదు ' అక్కడి నుండి బాత్ రూమ్ వైపు నడిచింది

అనీ ' మనసు దొంతర్లలో మళ్ళీ విజయ్ పిలుపు

కాళ్ళకు బంధాలు పడ్డాయి

"ఈరోజసలు తొందరగా లేవగూడదు లేస్తున్న అనిత చెయ్యి పట్టి తన దిదికి లాక్కున్నాడు

ఇప్పుడు అర్ధ రాత్రి కాదు తెల్లవారుతోంది ' అంది అనిత

తెల్లవారడం కాదు సూర్యుడు వేడెక్కే వరకు మనం మంచి మంచి కబుర్లు చెప్పుకుంటూ మంచంమీదే వుండాలి "

ఆ మంచి కబుర్లేవో మంచం దిగి చెప్పుకోవచ్చు

"వీలు కాదండి అమ్మాయిగారు తమరు ప్రక నుంటేనే మనసు మొగ్గలు వేసేది దూరం తీపిదనాన్ని మింగేస్తుంది ఆమెను మరింత దగ్గరికి లాక్కున్నాడు

"అనీ, వచ్చే సంవత్సరం మనం ఇలా వుండలేము

"ఎందుకు?'

'మన కలల పంట మన మధ్య వుంటుంది

మీరలాగే కలలుగంటూ పడుకోండి నేను వెళతాను '

"ఏం, నా మాట కాదంటావా?'

"నేనేం అనడంలేదు ఇక లేవండి ఈరోజు మనం తొందరగా లేవాలను-కున్నాము ఏడు గంటలకల్లా గుడికి వెళ్ళాలనుకున్నాము అంది అనిత అతడి చేతులు విడిపించుకొనే ప్రయత్నం చేస్తూ

"నాకిప్పుడలా అనిపించడంలేదు ఎండెక్కే వరకు నీతో గడపాలని వుంది "

పనివాళ్ళు నవ్వి పోతారు అంది అనిత నవ్వుతూ

'అబ్బ! ఎన్ని కష్టాలు " అంటూ లేస్తూ అనితా! వచ్చే సంవత్సరం ఈ

మీ పంటలకు కావలసిన పోషణ అందుతోందా?

జై కిసాన్
సంపూర్ణ
19:19:19

జై కిసాన్
యూరియా
46.4% నత్రజని



పూర్తిగా నీటిలో కరుగుతాయి, అంచేత మొక్కలు మరింత ఎక్కువ పోషక పదార్థాలను పీల్చుకుంటాయి.

- జైకిసాన్ సంపూర్ణ 19:19:19
  పోషక పదార్థములు 1:1:1 పాళ్లలో గల సంకీర్ణ ఎరువులలోకెల్లా మిన్నయైనది.
- నైట్రేట్–నత్రజని గల ఎరువులతో పోల్చితే, సంపూర్ణలోని నత్రజని ఏమీ వృధాపోదు.
- సంపూర్ణలోని పోషక పదార్థములన్నీ నీటిలో కరుగుతాయి.
- అందువలన పంటలపై దీని పనితనం తొందరగా కనబడుతుంది.
- జైకిసాన్ యూరియా 46.4% లో నత్రజని ఎంతో ఎక్కువ. బైయూరెట్ తక్కువ.
  అందుచేత ఇది అన్ని రకాలుగా వేయడానికీ, పంటపై పిచికారి చేయడానికీ సురక్షితమైనది
- అతి తెల్లనిది, అతి శుద్ధమైనది, అతి శక్తివంతమైనది.



జై కిసాన్ ఎరువులు

అత్యధిక దిగుబడి కోసం అత్యధిక పోషణ.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా

ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు : సికింద్రాబాద్, విజయవాడ, బెంగుళూరు, హుబ్లి, నాగ్‌పూర్, పుణె, ఇండోర్, ఆగ్రా, జువారినగర్.

JAI KISAAN

LINTAS ZUA 110 2315 TL (R)

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో మొదటి బహుమతి రు.250/- పొందిన వ్యాసం

సమకాలీన సామాజిక జీవనానికి ప్రతిబింబాలు

రక్షాక్షి దీపావళి కథల్లో కంటి నిండా కాసింత కునుకు కోసం జార్జానా చెల్లించుకున్న సూకరాజు, వృత్తి, ధర్మం పాటిస్తే నడి బజారులో వేలంపాటకు గురైన బడి పంతులు రఘురామయ్యగారి బ్రతుకు. జీవిత చదరంగంలో గతి లేక దొంగదాటు వేసి అంతరాత్మకు పట్టుబడి పాలిపోయిన నారాయణ. పెళ్ళి చూపుల బజారులో నిలచి నిలచి అమ్ముడవక అలసిపోయిన కామాక్షి. పిల్లల్ని పెంచడమంటే అదుపాజ్ఞలలో పెట్టడమే అనుకొని వప్పులో కాలేయ్యబోయిన శకుంతల తెలుగునాట నాటక రంగంలాగే చితికిపోయిన రంగస్థల మహానటుడు రాఘవయ్య సమకాలీన సామాజిక జీవనానికి ప్రతిబింబాలు.

అయితే యీ ఆరు కథలలో తలమానికం 'మ్రోగని మువ్వ' కళామతల్లి కతగండ్లకు యిది ప్రతీక. శిథిలమయిన నాటక రంగంతో చితికిపోయిన మహా నటులు. బ్రతికున్నవాళ్ళు ఎలా బ్రతికేవని అడగని కౌన్సిలర్, ఛైర్మన్లు మృతదేహానికి సన్మానాలు. పిరాలాలు. అమ్మాయమ్మా ముట్టజెప్పనిదే పించను సైతం అర్జీ రాయని అవినీతి కళాకారులు అంత్య దశలో అడక్కు తినకుండా అమ్ముకు తినడానికి పనికి వచ్చే బంగారు పతకాలు వెరసి దిగజారుతున్న మానవతా విలువలకు అద్దం పట్టిన 'మ్రోగని మువ్వ' చదివి మనసు మూగబోవడం తథ్యం.

కాని మనస్తత్వం యింకా చచ్చిపోలేదు! మాష్టారంటే మన్ననిచ్చే విద్యార్థులు మాసిపోలేదు అని చాటి చెబుతుంది 'గురుస్సాక్షాత్' గురువులు తమ బాధ్యత నిర్వర్తించకపోతే కాపీలు కొట్టి పాసయ్యే పితాపతులు డొనేషన్ డిగ్రీల సహకారంతో 'లైసెన్స్‌డ్ కిల్లర్స్' అయ్యే ప్రమాదం వుందని మన తరుగుతున్న విద్యా ప్రమాణాలను తేటతెల్లం చేసింది యీ రచన.

నాగరికతకు ఎన్నేళ్ళు వచ్చినా మన ఆడబిడ్డ పెళ్ళీడు రాగానే తల్లిదండ్రులకు గుదిబండగాను, తను వరించే వాడిని గాక తన్ను వరించిన వాడినే చేసుకోవలసిన దుస్థితికి గురి అవుతూనే వుండడం "నాకూ ఓ ముహూర్తం పెట్టవే నాన్నా?"లో ప్రస్ఫుటమయ్యాయి.

పిల్లల్ని పెంచడం ఒక కళ. తల్లి దండ్రులకు ఛైల్డ్ సైకాలజీ తెలిసి ఉండడం ఎంతైనా అవసరం అని చాటి చెపుతుంది 'నేనేం చెయ్యనో చెప్పవే అమ్మా!'కథ. అది అలా చెయ్యకు. యిది యిలా చెయ్యకు అని చిన్న వెధవల్ని చీటికి మాటికీ బాధించడం వంటి నెగటివ్ అప్ బ్రింగింగ్ ఏటువంటి దారుణ పరిణామాలకు దారి తీస్తుందో విపులంగా వివరించారు రచయిత(త్రి).

శ్రీకాకుళం నుండి పిడుగు పడ్డట్టు వెనుకా ముందూ ఆలోచించకుండా ప్రభుత్వం చేసే కొన్ని నిర్ణయాలు ఎలా ప్రాణం తీస్తాయో గతిల్లి కాళ్ళలో చెప్పబడింది. జీవన సమరంలో ఓటమి అంగీకరించలేక పోరాటం సాగించలేక ముందుకు దూసుకుపోదాములే అని తప్పు దారి పట్టే నారాయణలాంటి సగటు మనిషి చివరకు తన అంతరాత్మ న్యాయస్థానంలో దోషిగా బోనెక్కవలసి రావడం ఎంతో సహజంగా చిత్రించబడింది.

పోతే యిక నిద్దర కూడా యజమానికి అమ్ముడుపోయిన డ్రైవరు బ్రతుకెంతే. ఒంటెద్దు జీవితం మెరుగని 'ఒంటెద్దు' చెబుతుంది. నిద్దర కోసం తన భార్యా బిడ్డల క్షేమం కోసం లంచం యిచ్చినా లాకప్పు లభించని సూకరాజు అవస్థ, సేవకుల సౌకర్యాలను గురించి యిసుమంత కూడా యోచించని యజమానుల ప్రవర్తన ఎ ఫస్ట్ క్లాస్ షాట్.

ఎన్నికైన ఈ ఆరు కథలు వైవిధ్యం, సామాజిక స్పృహ, మంచి కథనం కరువవుతున్నాయనుకుంటున్న రోజుల్లో పాఠకులకు తమ చేవ యింకా చచ్చిపోలేదని రచయిత(త్రు)లు అందించిన మధుర భావనలు.

—లక్ష్మీ కమలాకర్

పసిడి బొమ్మ

రోజుకు మనం ఇక్కడ వుండొచ్చు ఏ దూర ప్రాంతానికో వెళ్ళి హాయిగా గడుపుదాము అన్నాడు

విజయ్ అనిత కామాటలు అనుకోగానే దుఃఖం వచ్చింది

- ఆ నాటి మీ మాట లేమయ్యాయి? ఆ అనురాగం ఏమయింది? ఈనాడు నాకు ఒంటరితనం మిగిల్చారు ముఖం కడుక్కొని కాపీ తాగుతుండగా అనితా మనసు మళ్ళీ గతం పొరలు విప్పబోయింది

వద్దు తనీ జ్ఞాపకాలు భరించలేదు తొందర తొందరగా కాపి తాగి స్నానానికి వెళ్ళింది

విజయ్‌కు బెడ్ కాపీ అలవాటు

ఆ రోజూ అలాగే ఇవ్వమన్నాడు

తను ఒప్పుకోలేదు

ముఖం కడుక్కొని తాగండి ఈనాటి ప్రత్యేకతలలో అది ఒకటి కావాలి

ఏం అన్ని ప్రత్యేకతలు ఈరోజే కావాలా? వచ్చే సంవత్సరానికి కొన్ని దాచి పెడదాము ఇది వచ్చే సంవత్సరం ప్రత్యేకత ఇప్పుడు కాఫీ తాగేస్తాను అంటూ వంటింట్లోకి వెళ్ళి కాఫీ కలుపుకుంటుంటే పెరట్లో వున్న నాయర్ పరుగెత్తుకుంటూ వచ్చాడు

నేను కలుపుతాను బాబు

లేదు ఈరోజు ప్రత్యేకతలలో ఇది ఒకటి కావాలి నేనే కలుపుకుంటాను అన్నాడు విజయ్ వంటింటి తలుపు దగ్గర నిల్చున్న అనితకేసి చూస నవ్వుతూ

అనిత గతం తలుచుకోగూడదనుకున్నా మనసు వూరుకోడంలేదు కాని ఆశ్చర్యం ఏమిటంటే అది అన్నీ మదుర సంఘటనలనే నెమరు వేస్తోంది

తలంటి స్నానం చేసి వచ్చి కొత్త చీర కట్టుకుంది అనిత

శ్రద్ధగా బొట్టు కాటుక తీర్చి దిద్దుకుంది

నుదుట గుండ్రంగా ఎఱ్ఱటి కుంకుమ బొట్టు కండ్లకు కాటుక అద్దంలో తృప్తిగా చూసుకొని కురులార బెట్టుకొనేందుకు గది వెలుపలికి వచ్చింది

తనను వెంటాడుతున్న ఈ జ్ఞాపకాలు విజయ్‌ను వెంటాడడం లేదా? అక్కడున్న మంచంమీద కూర్చుంది ఎంత సేపలా గడిచిందో

ముఖంమీద చురుక్కుమనేసరికి లేచింది బాగా ఎండెక్కింది ఆలో చన్లలో పడి తను గమనించనే లేదు జడల్లుకుంటూ క్రిందికి వస్తోండగా కారు ఆగిన శబ్దం వినిపించింది

విజయ్ వచ్చాడేమో గబగబ గుమ్మం దగ్గరికి వచ్చి చూసింది

గేటు ముందు ఆగిన కారు ఆకు పచ్చది నీరుగారి పోయింది అనిత

విజయ్‌ది బిస్కట్ కలర్ కారు

తన భ్రమ కాని విజయ్ ఎందుకు వస్తాడు?

నిస్పృహగా అనుకుంది

వచ్చింది ఎవరో తెలుసు

అది రమేష్ కారు

(ఇంకా ఉంది)

సంక్రాంతి - శుభకాంతి

పుష్య మాసంలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో ప్రకృతి శోభను నింపుకొని వచ్చే అందమైన పండుగ సంక్రాంతి గడప గడపకు వ్రేలాడే పచ్చని మామిడి తోరణాలతోను ప్రతి యింటి ముంగిట్లో విరగ పూసిన బంతి పూవుల పరిమళాలతోను ఆబాల గోపాలానికి ఆనందోత్సాహాలను పంచి యిచ్చే పండుగ మకర సంక్రాంతి

సంక్రాంతి అంటే సంక్రమణం సంక్రమణం అంటే కదలిక సూర్యబగవానుడు దనూరాశినుండి మకర రాశిలో ప్రవేశిస్తాడు ఈ సంక్రాంతి పర్వదినాలలో అందువల్లనే ఇది మకర సంక్రాంతి అయింది ఆరోగ్య ప్రదాత అయిన సూర్యుడు సంక్రాంతినుండి ఆరోగ్యపు వాతావరణం కల్పిస్తాడు సంక్రాంతినాడు ఆరునెలల దక్షిణాయనకాలం పూర్తయి ఆరునెలల ఉత్తరాయణకాలం మొదలవుతుంది మానవుని సమస్త పాపాలూ బస్మీ పటలమయి స్వర్గ ద్వారాలు తెరుచుకుంటాయి అని శాస్త్రాలు చెప్తున్నాయి మహా బారత యుద్ధంలో శరతల్పగతుడైన బీష్ముడు ఈ ఉత్తరాయణ కాలాన్నే మరణకాలంగా కోరుకున్నాడు

మరొక ముఖ్య విషయం బారత సనాతన దర్మాన్ని విశ్వవిఖ్యాతం చేసిన మహనీయుడు స్వామి వివేకానంద భారత మాత ముద్దు బిడ్డడై అవతరించిన పుణ్యదినము ఈ మకర సంక్రాంతి!

మాసానాం మార్గ శీర్షోస్మి అన్నాడు గీతాచార్యుడు శ్రీ కృష్ణుడు పుష్యమాసానికి ముందరిదే విష్ణుప్రీతికరమైన మార్గశిర మాసం ఈ మాసంలో సూర్యుడు ధనురాశిలో ఉండటంవలన దీనిని ధనుర్మాసం అంటారు ఈ మాసంలో భక్తులు వేకువ జామున లేచి నగర సంకీర్తనం చేస్తారు స్త్రీ పురుషులు చీకటితోనే లేచి స్నానాదులు ముగించుకొని దేవాలయాలకు వెళతారు హరిలో రంగ హరి అంటూ విష్ణు సంకీర్తనం చేసే హరిదాసులతోను "అమ్మగారికీ దణ్ణంపెట్టు అయ్యగారికీ దణ్ణంపెట్టు అంటూ బసవన్నలను ఆడించే గంగిరెద్దుల వాళ్లతోను అంబపలుకు జగదంబ పలుకు అంటుండే బుడ బుక్కల వాళ్లతోను – మార్గశిర పుష్యమాస ప్రాతఃకాలాలు ఎంతో ఆనందంగా ఉంటాయి రకరకాలుగా తీర్చబడిన ముగ్గులతో కళ కళలాడే వాకిళ్లతో పల్లెలూ పట్నాలూ కూడా వింత అందాలను సంతరించుకుంటాయి స్త్రీల కళాబిరుచి నైపుణ్యము వ్యక్తమవుతాయి ఆడపిల్లలు ఆవుపేడతో గొబ్బెమ్మలను గుండ్రంగాచేసి పసుపు కుంకుమలతోను బంతి పూవులు గుమ్మడి పూవులతోను వాటిని అలంకరించి ఆ ముగ్గులలో చక్కగా అమరుస్తారు సందెవేళల్లో పెద్ద గొబ్బెమ్మనుచేసి పూజించి ఇరుగు పొరుగులను పేరంటానికి పిలిచి పసుపు కుంకుమ పూవులతో సత్కరిస్తారు

చామంతి పూవంటీ చెల్లెల్నియ్యావే
తామర పూవంటీ తమ్ముణ్ణియ్యావే
మొగలి పూవంటీ మొగుణ్ణియ్యావే
పనస పండంటీ పాపణ్ణియ్యావే

అంటూ పాటలు పాడుతూ చప్పట్లు చరుస్తూ ఆ గొబ్బి దేవత చుట్టూ తిరుగుతారు రమ్యమైన ఆ సన్నివేశం మనసును రంజింప జేస్తుంది

సంక్రాంతి మూడు రోజుల ముచ్చటయిన పండుగ మొదటిరోజు బోగి పండుగనాడు వేకువ జామున బోగిమంటలు వేస్తారు సాయంత్రం రేగుపళ్ళతో పూరేకులు నాణాలు కలిపి బాలబాలకలకు బోగి పోస్తారు పిల్లలకు బోగిపీడ వదలినట్లుగా బావిస్తారు ఈ మూడు రోజులు రకరకాల బొమ్మలతో బొమ్మల కొలువులు అమరుస్తారు మహిళలు వివిద బంగిమలలో అత్యంత ఆకర్షణీయంగా అమర్చబడిన ఆ బొమ్మల కొలువులలో వారి నైపుణ్యము ప్రకటితమవుతుంది.

ఈ బొమ్మల పేరంటములు స్నేహభావాన్ని పెంచుకునేవిగాను, సమ సమాజ భావాన్ని పెంపొందించుకునేవిగాను తోస్తాయి.

రైతులు ధాన్యాన్ని కుప్పగాపోసి గుమ్మడి పండును దిగతుడిచి దాన్యపురాశిని గుమ్మడి పూలతో అలంకరిస్తారు ఇది మన పురాతన రైతు సాంప్రదాయం కనుమనాడు పశువుల కొట్టాలను శుబ్రపరచి ముగ్గులువేసి పొంగళ్ళు చేస్తారు పశువులను పసుపు కుంకుమలతో పూజించి ఆనందిస్తారు ఆ పొంగలి మెతుకులను పొలాలలో చల్లుతారు ఇదే పొలి చల్లటం

కొత్త ఉత్సాహానికి ఉజ్వల బవితకు స్వాగతం పలుకుతూ గతానికి వీడ్కోలుగా రదం ముగ్గువేస్తారు సంక్రాంతి పండుగకు తుది పలుకు చెప్తారు కొత్త అల్లుళ్లతో చుట్టపక్కాలతో బోసి పాపల నవ్వుల సంబరాలతో కళ కళలాడి పోతుంది ప్రతియిల్లూ! పేదవానినుండి కోటీశ్వరుని వరకూ సర్వసమానత్వ బావన ద్యోతకమౌతుంది పరస్పర అవగాహన స్నేహ సుహృద్భావాలను పెంపొందించుకోవటమే పండుగల యొక్క అంతరార్థం ఆడంబరాలకు ఆర్థిక స్తోమతులకు మాత్రమే విలువనీయక ప్రతివ్యక్తీ మమతా మాదుర్యాన్ని పండించుకోగల హృదయ సంస్కారాన్ని అలవరచుకోవాలంటూ ఆదేశిస్తోంది నేటి సంక్రాంతి!

పి. ఆదిలక్ష్మి

చైతన్యకాంతి – సంక్రాంతి !!

ఇది సంక్రాంతి
ఇది చైతన్య కాంతి
కళలకిది ఖ్యాతి
కలిమికిది సంకాంతి
చలిలో
చెలిమంచు కౌగిలిలో
విచ్చుకునే చేమంతి- పూబంతి
మెచ్చుకునే తెలుగింటి పడతి
వాకిలిలో
వనితా లోకంలో
కళను సంతరించుకున్న శ్రీవల్లి
తెలుగు తోటలో రంగుల జాబిల్లి

కళ్యాణంలో
ఇల్లాలు చేసే భిక్ష ప్రదానంలో
దాసకోటికి కనిపించే ఆదరణ
హైందవ సంప్రదాయానికో ఉదాహరణ
పందెంలో
చిందే అందంలో
తెలుగువారి పౌరుషానికి చిహ్నం
గెలుపు తెచ్చే బలిసిన కుక్కుటం
గీతంలో
సంగీత సుప్రభాతంలో
జానపదులు అర్పించే నివాళి
జనతను మేల్కొలిపే రవళి
ఇది సంక్రాంతి
ఇది చైతన్య కాంతి
కళలకిది ఖ్యాతి
కలిమికిది సంకాంతి

–తమ్మిశెట్టి రామారావు

వ్యక్తిగతం




ప్రఖ్యాత నర్తకి ఒకప్పటి ప్రముఖ నటి శ్రీమతి వైజయంతీ మాల దక్షిణ మదరాసు పార్లమెంట్ నియోజకవర్గం నించి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటి చేసి 47 987 ఓట్ల మెజారిటీతో జనతాపార్టీ అభ్యర్థి శ్రీ ఎరాచెళియన్‌పై విజయాన్ని సాధించారు ఈమె తమ విజయానికి తోడ్పడిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ తాము స్త్రీల సమస్యల పరిష్కారానికి మహిళాభ్యుదయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చెప్పారు



గ్వాలియర్ లోక్‌సభ నియోజక వర్గం నించి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థి శ్రీ మాధవ్‌రావ్ సిందియా తమ ప్రధాన ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ అటల్‌బిహారి వాజపేయిని లక్షా రెండు వేల పైగా మెజారిటీతో ఓడించి ఘనంగా గెలిచారు శ్రీ వాజపేయి ఢిల్లీనించి ఈ నియోజకవర్గానికి మారినా ఫలితం దక్కలేదు



ప్రఖ్యాత హిందీ నటుడు శ్రీమతి గాంధి కుటుంబానికి సన్నిహితుడు శ్రీ రాజీవ్‌గాంధి స్నేహితుడు అయిన సూపర్‌స్టార్ అమితాబ్ బచ్చన్ అలహాబాద్ లోక్‌సభ నియోజకవర్గం నించి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటి చేసి రాజకీయాలలో అపారమైన అనుభవం అక్కడి ప్రజలలో విశేషమైన పలుకుబడి కలిగి ఉన్న దళిత్ మజ్‌దూర్ కిసాన్ పార్టీ అభ్యర్థి శ్రీ హేమావతీ నందన్ బహుగుణని ఒక లక్షా ఎనభై ఏడు వేల పైచిలుకు మెజారిటీతో ఓడించి ఘన విజయాన్ని సాధించారు



ప్రముఖ హిందీ నటుడు ప్రఖ్యాత నటి గతంలో రాజ్యసభ సభ్యురాలైన కీ శే నర్గిస్‌దత్ భర్త అయిన శ్రీ సునీల్‌దత్ వాయువ్య బొంబాయి లోక్‌సభ నియోజకవర్గం నించి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా పోటి చేసి తమ ప్రత్యర్థి ప్రఖ్యాత న్యాయవాది జా ఎ పా అభ్యర్థి అయిన శ్రీ రామ్ జఠ్ మలానిని ఒక లక్షా యాభై నాలుగు వేల పైగా మెజారిటీతో ఓడించారు

వారఫలం

☆☆☆

11–1–1985 శుక్రవారం మొదలు 17–1–1985 గురువారం వరకు.

★ **మేషం** ఇతరుల మాట లటుంచి మీ సొంత ఊహలను అములునందుంచండి బారీ వ్యాపారమయిన బాగా అజమాయిషీ చేయాలి అవసరాలకు తగినంత ద్రవ్యం అందటానికి లోపంలేదు స్త్రీలకు శుభ కార్యతత్పరత ఆరోగ్యాభివృద్ధికి అవకాశం గలవారం

★ **వృషభం** మీ పనులు చకచకా సాగిపోతాయి కుటుంబానందం ఆరోగ్యమందు అభివృద్ధి కళారంగాన ప్రగతి రాజకీయంగా అనుకూలం విరోధివర్గం లొంగి రావటం వారం గమనింపదగిన అంశాలు స్త్రీలకు నూతనోత్సాహం కుటుంబానందం

★ **మిధునం** ప్రగతికై ఆహరహం తపిస్తారు ఏమయినా మీకు మేలే జరుగుతుందని కావలసినంత ఆదాయానికి లోటులేదనీ వ్యాపారానుకూల్యత చేకూరగలదనీ నూత్నోత్సాహం వెల్లివిరియగలదనీ నిరాక్షేపంగా చెప్పవచ్చు స్త్రీలకు బంధు వర్గీయులరాక ఉద్యోగమందు ప్రగతి కనిపిస్తుంది

★ **కర్కాటకం** నూతన మిత్రులు దాపునకు చేరుతారు నూతనాంశాలు గ్రహింపునకు రాగలవు చాల మందికి అప్రయత్నాదాయానికి లోటు కనిపించదు ఉద్యోగ రీత్యా మీకు మేలు చేకూరుట నిశ్చయం సాంప్రదాయ సంబంధాన్వేషణ జరుపుతారు వృత్తి రీత్యా మేలైనవారం స్త్రీలకు ఉత్సాహ జనకం, ఆదాయం

★ **సింహం** కొందరకు రాజకీయంగా మేలు కొందరకు కళా కాలక్షేపాదులందు పాల్గొనటం, కొందరకు నూతన వస్తు సేకరణకు, సభా సత్కారానికి అవకాశం గలవారం ఇటీవల యత్నించిన రాజకీయ వ్యవహారాలు అనుకూలంగా పరిణమించగలవు స్త్రీలకు పదిమందిలో ప్రతిష్ఠకు, ఉద్యోగ రీత్యా 'ప్రమోషన్' లభించే సమయం గ్రహించండి

★ **కన్య** నూతన వస్తువులు సేకరించుకొనగలుగుతారు కొందరకు దూర ప్రాంతాలకు ప్రయాణించే అవకాశాలుంటాయి కళా సాహితీ మార్గాన సదవకాశాలు లభించటం, ప్రజ్ఞ వికసించటం, రంగస్థల, చలన చిత్ర రంగస్థలంలో సముచితమైన అవకాశాలు లభించి తద్వారా ధనాదాయం చేకూరుతుంది స్త్రీలకు రాజకీయంగా, సాంఘికంగా మేలైన వారం

★ **తుల** ఇటీవల సంభవించిన యిబ్బందులు యింకా తొలగిపోలేదని గ్రహించగలుగుతారు కానివారి వర్గం మూలాన యింకా చెప్పవశంగాని యిబ్బందులు కలుగుతూనే ఉంటాయి మాటల్లో, చేతల్లో ఎంత జాగరూకత వహిస్తే అంతమేలు స్త్రీలకు కుటుంబానందం వృత్తి యందభివృద్ధి

★ **వృశ్చికం**, రాజకీయంగా మీరు గావించే ప్రయత్నాలు సఫలీకృతం కాగలవు చాలాకాలంగా కనిపించిన అనారోగ్యత క్రమంగా వెనకపడుతుంది ఏవో కొనుగోలు చేయాలనే యత్నాలు విఫలమవుతాయి స్త్రీలకు పెద్దల పరిచయం అధికారుల పరిచయం లభ్యమయి ఉపకృతినందుకోగల సమయం

★ **ధనుస్సు** ఏదో పోగొట్టుకొనినట్లు, ఏ వ్యవహారమో అస్తవ్యస్తంగా జరిగినట్లు రానున్న ప్రమాదం కొంచం తప్పిపోయినట్లు గ్రహింపగలుగుతారు ముఖ్య బంధువులతో ఘర్షణ కూడ సంభవం జాగ్రత్త పడతగిన సమయమని గ్రహించి నడచుకోవాలి స్త్రీలకు ఇరుగు పొరుగు వారితో యిబ్బందులు, వస్తు సేకరణలో మోసం అనుభవనీయం

★ **మకరం** పదిమందిలో పేరు తెచ్చుకొంటారు సభా సత్కారాలకు చాలమందికి అవకాశంగలదు దావా తగాదాలందు చాల మందికి విజయం కలదు నూతన వ్యక్తుల పరిచయం అనేక విధాల లాభదాయకమని గ్రహించగలరు స్త్రీలకు రాజకీయంగా వ్యావహారికంగా మేలైనవారం

★ **కుంభం** కుటుంబ కలహాలకు దారితీయగల గ్రహచారం గల సమయం వారాంతంలో ఎంతో జాగరూకతతో వర్తించాలి ఇతరులచేత చిక్కిన ధనం సమయానికి అందకపోవటం కూడ గమనించగలరు వృత్తియందు సముచితమైన పెంపు, ఉద్యోగరీత్యా అందవలసిన మొత్తం సమయానికి అందనున్నది

★ **మీనం** స్థిరాస్థులను గూర్చి బంధువులతో, పరిచితులతో వాదోపవాదాలు చెలరేగుతాయి ధన వత్తిడి అధికంగా ఉండగలదని చెప్పవచ్చు అనవసరంగా గొడవలు రేకెత్తే సన్నివేశాలు కూడా ఉంటాయి ఏదో వ్యవహారంలో యితరులకు లొంగి జవాబివ్వవలసిన అగత్యం ఏర్పడనున్నది స్త్రీలకు ఉద్యోగ రీత్యా రాక నిలచిన పైకం అందటం, అధిక వ్యయాన్ని ఎదుర్కొనగలగటం గ్రహించగలరు

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

నీరు వేడిచెయ్యవలసిన అవసరం లేదు, సీసాని మరగబెట్టవలసిన శ్రమ లేదు, వేడిగా చల్లగా ఉండేమోననే బాదరబందీ లేదు!



ప్రకృతి యుగయుగాల నుంచి
సహజమైన స్వాభావికమైన తీరులో
అప్పుడే పుట్టిన పాప యొక్క
పోషణ నెలా చేస్తూ పోతోందో మరి!

ప్రకృతి, వేలకి వేల లక్షల ఏళ్ళుబట్టి ప్రయోగాల వెంట ప్రయోగాలు చేస్తూ చేస్తూ చివరికి శరీర నిర్మాణంకోసం ప్రోటీన్లు, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లూ, కొవ్వు పదార్థాలూ, ఆరోగ్యాన్ని కాపాడే విటమిన్లూ వీటి యొక్క సరియైన సంతులితమైన దాన్ని తయారుచేసింది అందుకే తల్లిపాలు పాపకొక ఆదర్శ ఆహారం అయింది

కలుషితం అయ్యే ప్రమాదం లేదు

మీ పాప స్తన్యపానం చేసినప్పుడు, అవి ఏ రకంగానూ కలుషితం అయ్యే ప్రమాదమిక ఉండదు, ఎందుకంటే దాన్లో కలుషితమవడం గాని, సీసాని శుభ్రం చేయవలసి రావడంగాని, ఉష్ణోగ్రతని చూడవలసి రావడం గాని చేసే ప్రశ్నే లేదు గనక. తల్లి పాలంటారా అవి అమృత తుల్యమైనవి!

అంతేగాకుండా ప్రకృతి దాన్లో "రోగ నిరోధక ద్రవ్యాలను" గూడా ప్రసాదించింది, దాంతో మీ పాప ఆమ్లాశయం, పేగుల్లోని వ్యాధులు. యితర వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది మరి తల్లి పాలలో యింకా ఎన్నెన్నో ఉన్నాయి—స్కర్వీ వ్యాధిని నిరోధించే విటమిన్ సీ ఉంది

ప్రపంచమంతా ప్రచలితం

ఇప్పుడు రోజుకి రోజా, ప్రపంచమంతటా ఎక్కువ మంది తల్లులు, అంటే పశ్చిమ దేశాల్లో సహితం, తల్లులు తమ పాలే యివ్వడం మొదలెట్టారు ఎందుకంటే, తల్లి పాలలోని పోషణ తత్వాల మహత్తర లక్షణాల్ని మళ్ళా వాళ్ళు అవగాహన చేసుకోవడం మొదలెట్టారు

తప్పకపోతే

మరి మీరేగనక యిక ఏ కారణం వల్లనైనా తప్పకపోతే, మీ పాపకు మీ పాలు యివ్వలేకపోతే—అంటే మీ ఆరోగ్యం సరిగా లేకనో, లేదా మీలో, సరిపడినన్ని పాలు ఎడకో, అలా జరిగినప్పుడేం చెయ్యాలి మీరు? అటువంటి సందర్భంలో మీరు ఎంతో ఆలోచించిన మీదట ఎటువంటి ఎటువంటి ఆహారం యివ్వాలంటే. ఆ యిచ్చేది తల్లి పాల తర్వాత అన్నింటికన్న ఉత్తమమైనదిగా ఎంచుకునేదాన్ని

స్ప్రే డ్రయిడ్ అమూల్ స్ప్రే

అమూల్‌స్ప్రే, పుష్టినిచ్చే దృష్టితో చూస్తే మహత్తరంగా సంతులితమైన ఆహారం ఎందుకంటే దీన్లో చాలా ఎక్కువైన తీరులో ప్రోటీన్లు, దాంతోబాటే, తేలికగా అరగగలిగే కార్బోహైడ్రేట్లు, సరియైన సంతులిత రూపంలో అత్యావశ్యమైన విటమిన్లూ, ఖనిజ పదార్థాలు ఉన్నాయి ఇది అంతకు ముందే మరగబెట్టిన నీటిలో టక్కున కరిగిపోతుంది మొదటిగానే పేస్టులా తయారు చేయవలసిన అవసరం ఉండదు

పొదుపు

అమూల్‌స్ప్రే. డబ్బాలలో దొరికే శిశుఆహారాన్నిటికన్న పొదుపైనది ఎందుకంటే యిది ఆధునికమైన పాల సంఘం యొక్క ఉత్పాదన—"శ్వేత విప్లవం' తీసుకురావడంలో అందరికన్న ముందడుగు వేసారు

జాగ్రత్త పడటం

పాప ఆహారానికి ఉపయోగించే అన్ని వస్తువుల్నీ, సీసానీ, ఎప్పుడూ ఆరోగ్యరీత్యా బాగా శుభ్రంగా కడిగి నీటిలో మరగబెట్టాలి పాప ఆహారాన్ని తయారు చేయడానికి కూడా మరిగిన నీటినే వాడండి పాప సరియైన పోషణకోసం, డబ్బాపైన యివ్వబడిన అమూల్‌స్ప్రే మోతాదుల ప్రకారమే ఖచ్చితంగా పాప ఆహారాన్ని తయారు చెయ్యండి

ఉచితం! అమూల్ బేబీ పుస్తకంలో

ఉపయోగకరమైన విషయాలు యీ అధ్యాయాల్లో ఉన్నాయి అవి గర్భధారణ, ప్రసవానికి ముందర జాగ్రత్త, ప్రసవము, తల్లిపాలు, ఇతర ఆహారములు, మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట, పిల్లవాని దినచర్య, పిల్లవాని అభివృద్ధి జబ్బులను అరికట్టుట, ప్రథమ చికిత్స, సాధారణ రోగములు, జబ్బుతోనున్న పిల్లవాని సంరక్షణ, జ్ఞాపకముంచుకోవలసిన విషయములు ఈ పుస్తకం తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ భాషల్లో దొరుకుతుంది దానికోసం పోస్టు బాక్సు 10124, బొంబాయి 400 001 అడ్రసుకు మీపేరూ, పూర్తి అడ్రసు యిస్తూ రూ 1 25 స్టాంపుల్ని పంపండి



ప్రణయ కలహం

కుసుమ

సాయంత్రము ఆరు కావస్తోంది బీచ్ కోలాహలంగా ఉంది ఎక్కడ చూసినా జంటలే అక్కడక్కడ పిల్లలు పిచ్చిక గూళ్ళు కట్టి ఆడుకుంటున్నారు పళ్లీల కుర్రవాళ్ల కేకలతో ఆ ప్రాంతమంతా హోరెత్తిపోతోంది చల్లటిగాలి వీస్తోంది వాతావరణం ఆహ్లాదంగా ఉంది కొంచెం దూరంలో ప్రశాంతంగా ఉన్నచోట కూర్చున్నాము

శైలూ నేను చిన్నప్పటినుండి ప్రాణ స్నేహితులం శైలూ వాళ్ల నాన్నగారు పెద్ద లాయరు మా డాడీ బిజినెస్ మేగ్నెట్ మావి ప్రక్క ప్రక్క యిళ్లే వాళ్ల మమ్మీ మా మమ్మీ మంచి దోస్తులు ఈ యింట్లో ఏం పిండివంట చేసినా ఆ యింట్లో ఉంటుంది అలాగే శైలూ వారింట్లో ఏం చేసినా మా యింట్లో చేసినట్లే శైలూ పుట్టినప్పుడే నా భార్య అని పేరు పెట్టేసారు ఆ భావమే మా యిద్దరి మనసుల్లో నాటుకు పోయింది పెద్దవారికి కూడ అభ్యంతరం లేని కారణంగా మా స్నేహానికి సరదాలకు అడ్డు చెప్పలేదు మా యిద్దరి మధ్య స్నేహం ప్రేమగా మారి పుష్పిస్తోంది

శైలూ బి ఎస్ సి ఫైనలియర్ చేస్తోంది శైలూ వాళ్ల కాలేజీలోనే నేను లెక్చరర్ గా చేస్తున్నాను శైలూ ఎగ్జామ్స్ అవగానే మా పెళ్లి చేయాలని పెద్ద వాళ్ళు నిర్ణయించారు తను చిన్నప్పటినుంచీ పెంకెఘటం గిల్లి కజ్జాలు పెడుతుంటుంది

కాలేజినుండి యింటికి బయలుదేరుతుండగా శైలూ వచ్చి బాలూ నీతో మాట్లాడాలి – బీచ్‌కు పద అంది మేం వచ్చి అరగంటవుతోంది తలవంచుకుని యిసుకలో పిచ్చిగీతలు గీస్తుందే తప్ప యింతవరకు నోరు విప్పలేదు యిహ మౌనం భరించలేకపోయాను

ఏమిటీ బీచ్‌కి రమ్మని తీసుకువచ్చి కబుర్లు చెప్పవేం ? అన్నాను

హు యింకా నీతో కబుర్లు కూడానా? విసురుగా వచ్చింది సమాధానం

ఓహో దేవిగారు అలుక వహించినట్లున్నారు ఈ దాసుడు చేసిన తప్పేమిటో సెలవిస్తే!

నాటక పక్కీలో తమాషాగా అన్నాను

చేసేవన్నీ చేసేసి ఏమీ ఎరుగనట్లు నంగనాచి కబుర్లు కోపంగా అంది

నాకేమీ అర్థంకావటంలేదు యిది తప్పకుండ ఏదో గిల్లికజ్జమై ఉంటుంది

ప్లీజ్ శైలూ నేనేం చేసాను?

ఏం చేశావో నీ అంతరాత్మ నడుగు!

ఆలోచిస్తూ తల విదిలించాను శైలూ కేమన్నా సినిమాకు వెడతానని ప్రామిస్‌చేసి ఎగ్గొట్టానా! లేదే! ఎంత ఆలోచించినా నేను చేసిన తప్పేమిటో ఊహించలేకపోతున్నాను

ఊహు నా మొద్దు బుఱ్ఱకి ఏం తట్టటంలేదు! నువ్వే చెప్పు! అన్నాను అమాయకంగా చేసేవన్నీ చేసేసి యిప్పుడు ఏమీ తెలియనట్లుగా అమాయకత నటిస్తావా? ఛీ ఛీ

నీ మగబుద్ధి పోనిచ్చుకున్నావుగాదు! ఆవేశంతో తన ముక్కు పుటాలదురుతున్నాయి నాలోనూ కోపం కస్సుమంది అసలు విషయం చెప్పకుండ నేనేదో ఘోరం చేసినట్లు మాట్లాడుతుందేమిటి? అయినా కోపాన్ని బలవంతంగా దిగమింగి బలవంతంగా నవ్వుతెచ్చుకున్నాను

నా మగబుద్ధి అపుడే ఏం తెలుసుకున్నావు డియర్! మన పెళ్లయాక చూద్దువుగాని ఈ కోపమంతా మన పెళ్లికి తొందరగా ముహూర్తం పెట్టించటంలేదనా! నవ్వుతూ అంటూ ఆమె చేతిని నా చేతిలోకి తీసుకున్నాను

విసురుగా లాక్కుంది చేతిని

ఛీ యింకా నీతో నాకు పెళ్లా? అందుకే మగబుద్ధి అన్నాను నీతో సినిమాలకు షికార్లకు నేను పెళ్లి చేసుకోడాన్కి మరో అమ్మాయి కావల్సి వచ్చిందా? రోషం అభిమానం పోటీ పడుతున్నాయి ఆమెలో

నిర్విణ్ణున్నయ్యాను సమస్య అనుకున్నంత తేలికయినది కాదన్నమాట కోపాన్నదిమిపట్టి శైలూ నీకేమన్నా పిచ్చి పట్టిందా? నేను యింకో అమ్మాయిని పెళ్లి చేసుకోవడం ఏమిటి? నాకు పెళ్ళైనా కాపురమైనా **నీతోనే అని తెలియదూ!** అన్నాను బాధగా అనే నేనూ అనుకున్నాను బావా! యినాళ్ళూ! నువ్వనేది నిజమైతే పెళ్లి చూపుల కెలా వెళ్లావో!

వెటకారం ధ్వనించింది ఆమె గొంతులో,

మైగాడ్! ఏమిటీ అబాండము? నేను పెళ్లి చూపులకు వెళ్లడమా ఎలా వచ్చింది?

ఈ నింద? శైలూ శైలూ నన్ను ఎవరో చెప్పిన మాటలను బట్టి అపార్థం చేసుకుంటోంది ఎలా నమ్మింది నా శైలూ ఎక్కడ జరిగింది? ఈ పొరబాటు యిందాకటినుంచీ సిల్లీగా తీసుకున్నాను నా శైలూ! నన్నింత మాటలనడం భరించలేకపోతున్నాను ఆమె కూడ చాలా బాధ పడుతున్నట్లుంది మొహమంతా ఎర్రగా కందిపోయింది అసలే అందమయిన శైలూ ఈ కోపంలో ముద్దొస్తూంది కూడ!

నువ్వు నువ్వు అంటున్నదేమిటి శైలూ నేను పెళ్లి చూపులకు వెళ్లానా? ఎవరు చెప్పారు?! బాధగా అడిగాను

ఎవరో ఒకరు చెప్పడం కాదు కాలేజీ అంతా కోడై కూస్తోంది యింత జరిగాక నీతో నాకు మాటలనవసరం యిదంతా ఆంటీ అంకుల్ ఎలా ఒప్పుకున్నారో అడుగుతాను నీ ముఖం చూస్తుంటే వాళ్లకు కూడ తెలియకుండా వెళ్లావని తెలుస్తోంది రేపు పది గంటలకు మీ యింటికి వస్తాను వాళ్ల ఎదురుగానే తేల్చుకుంటాను! ఏం సమాధానం చెపుతావో చూస్తాను! యింకో అమ్మాయిని చేసుకోబోతున్నావని కాదు నా బాధ! యిన్నాళ్ళూ నాకు ఆశలు కల్పించినందుకు నీ మాటలకు నేనెలా మోసపోయానా అని బాధ పడుతున్నాను

నీకూ నీ ప్రేమకూ ఈ రోజుతో గుడ్‌బై! అంటూ చరాచరా వెళ్ళిపోయింది

నాపై ఎంత అబాండం వేసింది? ఎలా జరిగింది? నా శైలూ వుండగా నేను మరో అమ్మాయిని చూసుకోవడాన్కి వెళ్ళడ మేమిటి? మా యిద్దరి మనసులకి పెళ్ళి ఎప్పుడో జరిగి పోయింది పిచ్చి శైలూ! ఎలా నమింది కాలేజీలో కూడ చాలామందికి తెలుసు మేమిద్దరం భార్యాభర్తలమని ఆ కాలేజీలో అందరూ అనుకుంటున్నారు అందికదూ! అంటే అంటే ఆరోజు ఆరోజు బుధవారం జరిగిన సంఘటన గుర్తుకు వచ్చింది పెదవులపై చిరునవ్వు కదులాడింది ఓ గాడ్! దీనికన్నమాట శైలూ యింత రాద్ధాంతం చేసింది పిచ్చిపిల్ల ఎంత బాధ పడింది తను బాధ పడింది కాక నన్ను కూడా రారెత్తించింది నవ్వుకున్నాను దూరంగా కనుమరుగవుతున్న శైలూని పిలుద్దామా అనుకున్నాను పోనియ్, రేపెలాగూ వస్తుంది కదా అపుడే చెప్పవచ్చు అనుకుంటూ టైము చూసాను మైగాడ్! చాలా టయిమయిపోయింది కొద్దిగా చలి గాలి వీస్తోంది ఎక్కడా జన సంచారం లేదు శైలూ కోపానికి కారణం తెలిసి పోయింది మనస్సు దూది పింజిలా తేలికయింది చల్లగాలి అనుభవిస్తూ, యింటిదారి పట్టాను

* * *

డాడీ ! మమ్మీ, నేను బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటున్నాము ఆంటీ అంటూ సుడి గాలిలా వచ్చింది శైలజ తెల్లటి బట్టల్లో అపుడే విరిసిన శ్వేత గులాబిలా ఉంది మెచ్చుకోలుగా చూసి, కన్ను గీటాను కోపంగా నే వైపు చూసి వెంటనే ముఖం

తిప్పి వేసుకుంది నాకు బాదనిపించింది ఈ కోపం యింకెంతసేపుతే అని తమాయించుకున్నాను

రామ్మా! రా శైలూ! టిపిను తీసుకో! అంటూ ప్లేటు అందించింది

టిపిను కాఫీ మర్యాదలు తరువాత! ముందు నే నడిగిన దానికి సమాదానం చెప్పండి ఆంటీ? శైలూ ముఖం చూస్తుంటే మరి కాస్త ఏడిపిద్దామనిపించింది

శైలూ! అనదల్చుకున్నవేమ్మైనా ఉంటే నన్నను అంతేకానీ నీ కోపం యింకెవరిపైనైనా, చూపిస్తే సహించను! తేని కోపం తెచ్చిపెట్టుకుంటూ అన్నాను

నీతో నాకు మాటతేమిటి?

మమ్మీ తెల్లబోయింది మా మద్య ఏదో జరిగిందని ఊహించింది

ఏమిట్రా! ఏమ్మైందివాళ మీ యిద్దరికీ! ఏమ్మా! శైలూ ఏమైనా పోట్లాడుకున్నారా? డాడీ అడిగారు

శైలూ మాట్లాడతేదు

నువ్వయినా చెప్పరా బాబూ' అంది మమ్మీ వాళ్ళకి అంతా అయోమయంగా ఉంది

పోట్లాడిందీ తనే! అబాండాలు వేసేదీ తనే! తననే అడుగు! అన్నాను క్రీగంట శైలు వైపు చూస్తూ

ఏమిటీ! చేసిన తప్పు ఒప్పుకోక అబాండాలు వేసానంటావా? ఆంటీ! ఈ ప్రబుద్ధుడు ఏం చేసాడో తెలుసా? పెళ్ళి చూపులకు వెళ్ళాడు! అంది నా వైపు మింగేసేలా చూసింది

శైలూ కోపం హడావుడి చూస్తుంటే నవ్వు వచ్చింది

శైలూ ఏమిటి నువ్వంటున్నది వాడేమిటి? పెళ్ళి చూపు తేమిటి? తెల్లబోయి అన్నారు డాడీ

నీతో ఎవరో హాస్యానికని ఉంటారమ్మా, నువ్వు ఈ యింటి కోడలివి వాడు నిన్ను వదలి యింకో అమ్మాయిని చూడటానికి వెళ్లటమేమిటి? పిచ్చిపిల్లా! అంది మమ్మీ ప్రేమగా ఒకరిద్దరు చెపితే అలాగే అనుకునేదాన్ని ఆంటీ! కానీ కాతేజీ అంతా ఒకటే గోల నన్ను చూసి గుస గుసలు చాటున నవ్వుకుంటున్నారందరూ ఎంత అవమానం! ఈ మహానుబావుడు ఏ ఘనకార్యం చేయందే ఎలా జరుగుతుంది? అంది చిర చిరలాడుతూ

తేదమ్మా ఏదో పొరపాటు జరిగి ఉంటుంది బావ ముమ్మాటికీ నీవాడే!' అంది మమ్మీ లాలనగా అలా గడ్డి పెట్టమ్మా తనకి! ఏదో గాలి కబురు విని మంచి-చెడు తెలుసుకొకుండ నామూడ్ పా ́ శేసేసింది అన్నాను బింకంగా

నిప్పుతేందే పొగ రాజుతుందా? నకేమి తెలియకుండా గాలికబురు ఎలా వచ్చిందేం? అంది

యిహ చెప్పక తప్పదనిపించింది

శైలూ పెళ్ళి చూపులకు ఏ రోజు వెళ్ళానని అనుకుంటున్నావు? అడిగాను

ఆ ఏ రోజంటే ఆ బుదవారం బుదవారమని కమల చెప్పింది అంది గుర్తు చేసుకుంటున్నట్లు

బుదవారం నువ్వు నా దగ్గరకు వచ్చావు! ఏం జరిగిందో గుర్తు చేసుకో అన్నాను

గుర్తు చేసుకుంటూ కుర్చీలో వెనక్కు వాలింది మమ్మీ డాడీ తమాషాగా చూస్తున్నారు యిది వారికి అలవాటే మేం పోట్లాడుకోవటం తీర్చుకోసం వారి దగ్గరకు రావడం మామూతే ఆ రోజు బుదవారం

* * *

ఆ రోజు మద్యాహ్నం రెండు ప్రాక్టికల్స్‌కి అటెండ్ కావాలి శైలూ వాళ్ల తెక్చరర్సు వారం రోజులు సెలవులో ఉన్న కారణంగా ఆ బాద్యత నాపై పడింది మా కాతేజి ఈ మద్యనే వెలిసిన ప్రయివేటు కాతేజి తెక్చరర్సు తక్కువ కొత్తవారు యింకా అప్పాయింటు కాతేదు కాతేజీకి తయారవుతుండగా గాలి వానలా వచ్చింది శైలూ

ఏమిటీ ప్రొద్దున్నే దేవిగారి దర్శనం! అంటూ దగ్గరకు లాగాను

బావా! ఈ రోజు అనుకోకుండ, పిక్నిక్ ప్రోగ్రాం వేసారు ఆర్ట్స్ గ్రూపు అమ్మాయిలు నన్ను రమ్మని గొడవ చేస్తున్నారు అందుకని! ఆయాసం తీర్చుకుంటూ ఆగింది

అయితే వెళ్ళు నా అనుమతి దేనికి? సలహా పారేశాను

ఆగు నన్ను చెప్పనివ్వు మరి మద్యాహ్నం నీ ప్రాక్టికల్స్ అవర్స్ ఉన్నాయిగా! అవి మిస్సయితే ఎగ్జామ్సులో కష్టం కాదూ! అంది సందేహంగా


కష్టమే, పోనీ పిక్నిక్ కాన్సిలుచేయి అన్నాను

ఎలా బావా వాళ్లకి ఎన్నాళ్లనుంచో అనుకుంటున్న అవకాశం యిపుడు వచ్చింది కాన్సిలు చేసుకోమంటే అంత మంది నిరుత్సాహ పడరూ, అది ఏం బావుంటుంది బావా? అంది గోముగా

అదీ, నిజమే అయితే నువ్వు పిక్నిక్కు కు వెళ్లటం మానెయ్ అన్నాను

అబ్బ గొప్ప సలహా చెప్పాడండీ! ఏదైనా అయిడియా చెప్పు బావా? అడిగింది గోముగా ప్రాక్టికల్స్ మిస్ కాకూడదు నీ పిక్నిక్ ప్రయాణం ఆగకూడదు ఎలా? ఊహు నాకేం తోచటం తేదు అన్నాను నిస్సహాయంగా

ఆ అయిడియా! ఓ మొద్దబ్బాయ్, ఈ రోజు నువ్వు సెలవు పెట్టేయ్ అంది శైలూ ఊ సెలవు పెట్టేసి మీతో కూడ పిక్నిక్కుకు రానా! అన్నాను వెక్కిరిస్తూ



చీ పో! నువ్వు సెలవు పెట్టేశావంటే ఈ గండం గడిచిపోతుంది మిగతా సైన్సు గ్రూపు లెక్చరర్సు సెలవులో వున్నారు కదా! శుక్రవారం కూడ ప్రాక్టికల్స్ అవర్స్ ఉన్నాయి అపుడు చెబుదువుగాని ఏం? ఎలావుంది మన అయిడియా? అంది విజయ-గర్వంగా ముఖం పెట్టి నీ ముఖంలా వుంది! ముగ్గురు లెక్చరర్సు సెలవులో వుండగా నాకు లీవు ఎలా యిస్తారు?

ప్రయత్నం చేయాలేగానీ, తప్పకుండా యిస్తారు ఒక్కపూటేకదా! తేలికగా అంది

ఊహు నేను పెట్టను కారణంలేనిదే ఎలా పెట్టను " అన్నాను బింకంగా, "ప్లీజ్ ఫణీ. ప్లీజ్, ఈ ఒక్కసారీ నామాట వినవూ గెడ్డం పట్టుకుని బ్రతిమలాడింది మెత్తబడ్డాను ఏం కారణం చూపించమంటావోనువ్వే చెప్పు అన్నాను

"ఏమని వ్రాస్తావో నువ్వే ఆలోచించుకో, నాకు టయిమయిపోయింది! ఏదో ఘాటైన కారణమే చూపించాలి లేకపోతే ప్రిన్సిపాల్, ఒక పట్టాన సెలవు యివ్వడు వస్తాను" అంటూ ఛెంగున వెళ్లి-పోయింది


అంతా గుర్తుకు వచ్చింది కాబోలు నావైపు చూస్తూ

అవును లీవు పెట్టమన్నాను దానికీ దీనికీ ఏమిటి సంబంధం? అంది శైలూ

యింకా తెలియలేదా అయితే వివరంగా విను అంటూ ప్రారంభించాను

ఆరోజు లంచ్ అవర్ అంతా ఆలోచించాను ఒంట్లో బాగా లేదంటే నమ్మరు బాగానే కన్పిస్తు-న్నాను కదా, లెక్చరర్సు చాలా మంది 'లీవ్'లో వున్న కారణంగా ఏదో ఘాటైన కారణం చూపిచండే, ఒక్క పూటయినా సెలవు యివ్వడు మా ప్రిన్సిపాల్, ఆలోచించి – ఆలోచించి బుఱ్ఱ బద్దలు కొట్టు-కున్నాక పెళ్లి చూపులుకు వెడుతున్నట్లుగా లీవ్ లెటరు వ్రాసాను అంతకన్న ఆలోచన తట్టలేదు యిప్పుడదే ప్రాణాంతకం అయింది

లీవ్ లెటరు విప్పకుండానే "ఫణీ, ఏమైనా అనా-రోగ్యమా, అన్నారు ప్రిన్సిపాల్ ఎక్కువగా సెలవులు



గువ్వలముగ్గు

పుష్పాల కృష్ణకుమారి

ప్రణయకలహం

తీసుకోని నేనంటే ఆయనకు యిష్టం

"లేదండీ! మధ్యాహ్నం కొంచెం పెళ్లి చూపులకు వెళ్లాలి అన్నాను తడబడుతూ

అలాగే, గుడ్ లక్, వెళ్లిరా, నీలా నిజాయితీగా నిజం చెప్పేవారిని లైక్ చేస్తాను అన్నారు ఎన్నడూ అబద్ధ మాడటం ఎరుగని వాడిని నీ మూలంగా అబద్ధమాడవలసి వచ్చింది అందుకే సిగ్గేసి తలవంచుకున్నాను అక్కడే వున్న తెలుగు లెక్చరరు శర్మగారు

అమ్మాయిది ఈ ఊరేనటోయ్ ఫణీ, అన్నారు

అవునండీ, అంటూ తడబడుతూ యివతల పడి గుండెల నిండా గాలి పీల్చుకున్నాను

చూశావా, ఒక అబద్ధం మూలంగా ఎంత రాద్ధాంతం జరిగిపోయిందో!"

నేనలా తడబడటం, తలవంచుకోవడం, అన్నీ చూసిన శర్మగారు కాలేజీలో బాంబు పేల్చి వుంటారు. దాని పరిణామమే నువ్వు తయారు చేసిన ఈ రణరంగం, అన్నాను వూపిరి పీల్చుకుంటూ

సారీ, బావా వెరీ వెరీ, సారీ, యిదంతా తెలియక నిన్ను అపార్థం చేసుకున్నాను

నన్ను క్షమించవూ! ప్లీజ్!" అంటూ నా చేతులు పట్టుకుని వూపేసింది

ఈ ఘట్టమంతా విన్న మమ్మీ డాడీలు ముసి-ముసిగా నవ్వుకుంటూ మమ్మల్ని "డిస్టర్బ్ చేయడం దేనికని సన్నగా జారుకున్నారు

యిపుడు తెలిసిందా? ఎలాంటి అబాండం వేసావో! యింకెపుడూ పిచ్చి పిచ్చిగా వూహించకు అన్నాను బింకంగా

పెద్ద బడాయి! అసలు విషయం ఇది అని, నిన్న బీచ్‌లో చెప్పేయ వచ్చుకదా! యిపుడు చూడు! ఆంటీ, వాళ్ల ముందు నన్ను ఫూల్ ని చేసావు! అంది మూతి ముడిచి

అసలు నువ్వు నన్ను చెప్పనిస్తేగా! ఆడ బుద్ధి చూపించుకొన్నావు! అన్నాను


ఊ గొప్పేలే రాత్రంతా ఎంతలా ఏడ్చానో తెలుసా! అందుకే పది గంటలకు వస్తానన్న దాన్ని ఆరు గంటలకే వచ్చేసాను అంది తేలికగా వూపిరి పీల్చుకుంటూ

చూడు శైలూ నువ్వు యింకా చిన్న పిల్లవుకాదు కొద్దినెలల్లో మనం భార్యా భర్తలం కాబో-తున్నాము యిష్టంలేని వారు యిలాంటి వెన్నో కల్పిస్తుంటారు రేపు మన పెళ్లయ్యాక యిలాంటివి నమ్మి నన్ను యిరకాటంలో పెట్టవు కదా!" అన్నాను కావాలనే బింకం చూపించాను లేదు బావా! నీపై నాకు ఎనలేని నమ్మకం ఉంది ఏదో బలహీనమై క్షణంలో చెప్పుడు మాటలు నమ్మి నీ మనస్సు పాడుచేసి, నా మనస్సూ పాడుచేసుకున్నాను ప్రేమ ఉన్నచోట – ద్వేషమూ వుంటుందంటారు అయినా భవిష్యత్తులో రాబోయే సమస్యలకు యిది నాకు చక్కటి గుణపాటం బావా! యిహ మధ్య ఎలాంటి మనస్పర్ధలకూ తావివ్వనని

నీకు మాట యిస్తున్నాను! ప్లీజ్ నవ్వు బావా! నవ్వవూ! అంటూ కితకితలు పెట్టింది యిహ నా బింకం సడలిపోయింది

మా యిద్దరి నవ్వులతో మా యిల్లు మార్మోగి పోయింది. చేయీ – చేయీ పట్టుకుని, నవ్వుతూ, కాలేజికి బయలుదేరిన మమ్మల్ని చూసి మమ్మీ – డాడీ మురిసిపోయారు





సీరియల్

మౌన విపంచి

ఆర్ పద్మాజు చౌదరి

(గత సంచిక తరువాయి)

ఒకరి కష్ట నిష్ఠూరాలలో పాలు పంచుకోవడంతో ప్రారంభమ్మైన వారి చెలిమి ఒకరి కొకరు ఆత్మార్పణ గావించుకోవడానికి తోడ్పడింది నిస్సార-మ్మైన, ప్రేమ రహితమ్మైన జీవితంలో తనకు లభించిన తోడును, మమతలను పంచియిచ్చే మనసునూ వదులుకోవడానికి ఆమె సిద్ధంగా లేదు ఆమెకు కావల్సిన ధైర్యాన్ని వెంకటేశ్వర్లు యెప్పటి కప్పుడు కలిగిస్తున్నాడు

అతనికి ఆమె కావాలి మనసా, వాచా ఆమెను కోరుకున్నాడు ఆమె మనసులో ఆశల్ని రేకెత్తించాడు ఆ విరిసీ విరియని మొగ్గలాంటి చిన్నారి బాలను తన స్వంతం చేసికోవాలన్న కాంక్ష రోజు రోజుకూ అతనిలో బలపడ సాగింది ఆమెను చూస్తూ మనసును నిలుపుకోవడమూ, శరీరాన్ని నిగ్ర-హించుకోవడమూ కష్టం వారిద్దరి మధ్యా శాస్త్రోక్తమ్మైన వివాహం జరగలేదు. అది నిశ్చయం, మార్గం ఒక్కటే వెళ్ళిపోవడం అందు కామెను సంసిద్ధం చేస్తున్నాడు

ఇంట్లో మూల నున్న గదిలో సాగుతున్న యీ ప్రణయం యెవ్వరికీ తెలియదు ఎవరూ అనుమానించలేదు

వెంకాయమ్మగారు తన ప్రయత్నంలో తానున్నారు "రేపు నీకు పెండ్లి చూపులు మీ అందరి ప్రైవేటుకు శెలవ్" అన్నారు

అంతవరకూ అలాంటి విషయాలేమీ వినకపోవడం వలన రాజ్యం నిరుత్తరయ్యింది ఆమెకు యేమీ చేయాలో పాలు పోలేదు ఆరోజు మాష్టారితో మంతనాలు జరపడానికి అవకాశం లభించలేదు ఆ మర్నరోజే పెండ్లి చూపులు .

పెళ్ళి చూపులు నిరాటంకంగా జరిగాయి

పెండ్లి వారు ఒకరి నొకరు చూచుకున్నారు అంచనాలు వేసికున్నారు సంతుష్టులైనారు పిల్ల నచ్చిందన్నారు కట్నా లెంతన్నారు. ముహూర్తాలు యెప్పుడని తర్జన భర్జన లాడారు

ఈ చివరి మాట ఆమె గుండెలో రైళ్ళను పరుగెత్తించింది

మరునాడు యధా విధిగా తక్కిన వారితో పాటు చదువుల గదిలోకి వెళ్ళింది

ఆమె ముఖం చూస్తూనే యేదో జరిగిందని గ్రహించాడు వెంక-టేశ్వర్లు అతన్ని యెక్కువ సేపు వుత్కంఠతో వుంచే అలవాటు పిల్లల కెప్పుడూ లేదు

"మా రాజ్యం పెళ్ళండి" అన్నారు అందరూ యేక కంఠంతో రాజ్యాన్ని దొంగ చూపులు చూస్తూ

వాళ్ళు వూహించినట్టు ఆమె వార్ని గదమలేదు మాష్టారు చిరునవ్వుతో 'అలాగా' అని కూడా అనలేదు. అతని చేతిలోని పుస్తకం జారిపోయింది ఆమె నీళ్ళు నిండిన తన కళ్ళను క్రిందికి వాల్చుకుంది

ఆరోజు మాష్టారు ఆమెను తప్పించి మిగిలిన పిల్లలందర్నీ త్వరగా పంపించారు

"రాజ్యం యేదిరా?" అన్నారు వెంకాయమ్మగారు శ్యామ్‌తో

"తను యింకా పాఠాలు వప్పజెప్పలేదుగా మేమంటే యెప్పుడో చెప్పే-శాం" అన్నాడు వాడు గర్వంగా

అప్పుడప్పుడు మిగిలిన పిల్లలందరు వచ్చాక కూడా ఆమె చదువు-కుంటూ కూర్చోవడం పరిపాటి అందువలన ఆ విషయం యెవరూ పట్టించు-కోలేదు ఆరోజు ఆ సమయంలో రాజ్యం మాష్టారితో ప్రేమ మంతనాలు ఆడుతోందనీ, ఆనాటి వారి యేకాంతం వారి జీవితాల్ని గొప్ప మలుపు త్రిప్పబోతోందనీ, ఆ మలుపును తా మెవ్వరూ ఆమోదించమని, ఆ యింట్లో యే ఒక్కరైనా వూహించ గలిగివుంటే రాజ్యం బ్రతుకు బాట వేరయ్యేది

"నేనేం చెయ్యను మాష్టారూ?" యేడుపులో ఆమె కంఠం పూడుకు పోయింది

"మన పెళ్ళి వాళ్ళు చెయ్యరు. మనమే చేసికోవాలి"

అతడు ఆ పరిస్థితికి ఆమెను యెప్పటినుంచో ఆయత్తపరుస్తున్నాడు పురాణాలనుండీ, ఇతిహాసాలనుండీ, చరిత్ర నుండీ అనేక ఉదాహరణలను యిస్తూ ఆమెకు ధైర్యాన్ని నూరిపోస్తున్నాడు

ఆమెకు రుక్మిణిలా, దమయంతిలా, సంయుక్తలా ప్రవర్తించగల చొరవ లేదు అతడెన్ని చెప్పినా బెదురుతూనే వుంది. తప్పు చేస్తున్నానేమో అన్న భావం, పెద్దల పట్ల భయం- అతనిపట్ల ఆమెకు గల అనురాగం ముందు, అతనితో తన జీవితాన్ని పెనవేసికోవాలన్న బలీయమ్మైన కాంక్ష ముందు వోడిపోక తప్పలేదు.

"ఎలాగ మాష్టారు? మూడు రోజులైతే ముహూర్తాలు గూడా పెట్టు-కుంటారు"

"నీకేమీ భయంలేదు. రేపే నేను నా స్నేహితుని వద్దకు వెళ్ళి మాట్లాడి వస్తాను బహుశా యెల్లుండి సాయంత్రం కూడా యిక్కడకు రాకపోవచ్చు రాత్రి పన్నెండు గంటలకు మీ దొడ్డి గుమ్మంవద్ద వుంటాను. అతి తక్కువ సామానుతో సిద్ధంగా వుండు"

"ఒకవేళ మీరు రాకపోతే!"

జరిగిన కథ - 3 : రామస్వామి, ప్రభావతమ్మ దంపతుల పెద్ద కొడుకు కృష్ణ చైతన్య. ప్రభావతమ్మ అక్క కూతురు రాజ్యలక్ష్మికి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే చూసి రాను బయలుదేరిన ప్రభావతమ్మకు గతం గుర్తుకు రాసాగింది. ప్రభావతి అక్క కామేశ్వరికి నాలుగో బిడ్డ రాజ్యలక్ష్మి. రాజ్యలక్ష్మి అమ్మమ్మగారి దగ్గరే పెరుగు-తున్నందువల్ల ప్రభావతి దగ్గర చనువెక్కువ. ప్రభావతికి రామస్వామితో పెండ్లి జరిగింది. రాజ్యలక్ష్మి ఎడబాటు ప్రభావతిని బాధిస్తూండేది. 'రామస్వామి, ప్రభావతికి కృష్ణ చైతన్య పుట్టాడు. తనకంటూ పిల్లలు పుట్టాక ప్రభావతికి రాజ్యం యెడబాటు ఎక్కువగా బాధించలేదు. రాజ్యం పదవతరగతి చదువుతుండగానే కామేశ్వరి కేన్సర్ వ్యాధితో మరణించింది. రాజ్యంను తనతో తీసుకెళతానని అడిగిన ప్రభావతితో ఆ పిల్లను మేనమామలు పంప-లేదు. ఎంతో ఆశతో అన్న రామారావుతో వెళ్ళిన రాజ్యం నిరాశతో అమ్మమ్మ దగ్గరకు తిరిగి వచ్చేసింది, రాజ్యం ప్రైవేట్‌గా స్కూలు ఫైనల్ పరీక్షకు వెళ్ళడానికి వెంక-టేశ్వర్లు దగ్గర ట్యూషన్ చెప్పించుకోసాగింది. రాజ్యానికి వెంకటేశ్వర్లుకు సాన్నిహిత్యం బలపడ సాగింది.

అసంభవం?"

"ఆ అర్ధ రాత్రి యెలా వెళ్తాం?"

నేను సైకిల్ తీసుకు వస్తాను అడ్డదారి వెంట వెళ్ళిపోదాం మీ వాళ్ళు ముహూర్తాలు పెట్టుకుందామనుకున్న ముహూర్తానికి మనం భార్యా భర్తల మవుతాము

వారిద్దరూ అంతకుమించి మాట్లాడుకోలేదు ఎంత యెక్కువ మాట్లాడితే అంత యెక్కువ ప్రమాదం

రెండు రోజులు గడిచాయి ఆరోజు

భళ్ళున తెల్లవారింది

అందరూ రాజ్యం కోసం వెతికారు జరిగింది అర్థం కావడానికి యెంతో సమయం పట్టలేదు ఎవరితో వెళ్ళిపోయిందో అర్థం కాలేదు అది కూడా అర్థం అయ్యేసరికి చాలాకాలం గడచి పోయింది ఆమె యెక్కడకు వెళ్ళిందో, యెలా వుందో తెలుసుకోవడానికి యెవరూ ప్రయత్నించలేదు

"పెళ్ళి చేద్దాం అనుకున్నాం వీలు కాలేదు దానికి శ్రార్ధం పెడ్దాం' అనుకున్నారు

ఈ విషయాలన్నీ ప్రభావతికి వెంటవే తెలియజెయ్యలేదు.

"ఎక్కడ వున్నదో!? యెలా వున్నదో?! గాలించకపోయారా? పాపం, యేమవస్థ పడ్తూందో! దాని మంచి చెడులు మనం కాక యెవర కనుక్కుంటారు?" అంటూన్న ప్రభావతిని పిచ్చిదానిలా చూశారు

ప్రభావతికి తెలుసు ఈ విషయంలో భర సహకారం లభించదు పుట్టింటి వారు పూర్తిగా నిరాసక్తిగా వున్నారు తల్లి వెంకాయమ్మ తనలాగే నిస్సహాయురాలు చాలా కాలం ప్రభావతిని రాజ్యం గూర్చిన ప్రశ్న వేధించింది ఒంటరిగా, రహస్యంగా తాను చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు నెమ్మదిగా రాజ్యం జ్ఞాపకాల అడుగు పొరల్లోకి జేరుకుంది

తిరిగి యింత కాలానికి రాజ్యం గూర్చిన వార్త ఆమె ఆరోగ్య విషయం తప్పించి మరేమీ తెలియజెయ్యలేదా టెలిగ్రాం. పట్టపురాణిలా సర్వభోగాలూ అనుభవిస్తూ, భర్తా పిల్లలతో సుఖంగా కాపురం చేసుకుంటోందా? లేక ఆర్థిక దౌర్బల్యంలో చితికి పోతూ, పిలలలకు సరైన సౌకర్యాలు కలిగించలేక కలతలతో కలవరిస్తోందా? ఎలా వుంది రాజ్యం? ఏ పరిస్థితుల్లో తాను తన చిన్నారి రాజ్యాన్ని చూడబోతోంది?

ప్రభావతి ఆలోచనలకు ఆది, అంతం లేవు, స్మృతులూ, వూహలూ వొక్కసారిగా ఆమెను చుట్టిముట్టి వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి అయినా కంటి మీదకు కునుకు రాలేదు

*　　　*　　　*

తెల తెలవారుతుండగా బస్సు ఆమెను గమ్యం చేర్చింది తన బ్యాగ్ పండ్ల బుట్ట తీసుకుని దిగింది

రిక్షావాళ్ళు ఒక్కసారిగా దాడి చేశారు. ఒకడు ఆమెకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా బుట్ట తన చేతిలోకి తీసుకుని "పదండమ్మా" అన్నాడు

ప్రభావతి అతన్ని అనుసరించింది

బుట్ట రిక్షాలో పెట్టి "ఎక్కండమ్మా యాడికి పోవాలా?" అన్నాడు

ఎక్కడికి వెళ్లాలని చెప్పాలో ఆమె అయిదు నిముషాలనుండి ఆలోచిస్తూంది "రాజ్యలక్ష్మిగారిల్లు తెలుసా?" అంది సంకోచంగా

"ఏ రాజ్యలక్ష్మి అయనగారి పేరేమిటి?"

"వెంకటేశ్వర్లు అని " నీళ్ళు నమిలింది

"పంతులుగారి భార్య రాజ్యలక్ష్మమ్మా! ఎక్కండెక్కండి" అన్నాడు చేతో సీటు దులుపుతూ.

ప్రభావతమ్మ సమస్య తేలిగ్గా పరిష్కారం కావడంతో హాయిగా నిట్టూర్చింది. "ఐతే టీచర్ వుద్యోగం చేస్తున్నాడన్నమాట" అప్రయత్నంగానే లోని మాట బయటకు వచ్చింది.

"ఇంకేం చేయడం తల్లీ? ఆరు బోయి అప్పుడే ఐదారేళ్ళయింది "

"చనిపోయాడా? తాను రాజ్యాన్ని విధవగా చూడబోతోందా? హే భగవాన్! ఎంత క్లిష్ట పరిస్థితి సంభవించిందామెకు!" ప్రభావతమ్మ కంఠం నుండి మాట పెగిలి రాక మూగదైంది కళ్ళల్లో నీళ్ళు సుడులుగా తిరిగాయి

"మీరు ఆరికేమవౌతారు? అన్న రిక్షావాని మాటలు ఆమె చెవికి సోకలేదు అతను ఒక చోట రిక్షా ఆపి దిగండి అనేవరకూ యీ లోకంలోకి రాలేదు రిక్షా ఒక పెంకుటింటి ముందు ఆగి వుంది దిగి అతడికి పైసలిచ్చి, బ్యాగ్ పుచ్చుకుని "ఆ బుట్ట తీసుకురా" అంటూ ఆ యింట్లోకి వెళ్ళబోయింది.

"ఆడకెక్కడికమ్మా? అది యిల్లుగలోరిల్లు- ఇటు రాండి" అంటూ పెంకుటింటి పక్కనే పూరింటి ముందు బుట్ట పెట్టి వెళ్ళిపో 'డు

రాజ్యాన్ని గూర్చి తాను ఏర్పర్చుకున్న కనీస ఆశలన్నీ మొదట్లోనే తెగిపోతుంటే, మనసు మొద్దుబారి పోతూ వుంటే ఆ ఇంటికేసి నడిచింది రిక్షా ఆగి వెళ్ళిన ధ్వనికి కాబోలు తలుపు తట్టకుండానే ఆ యింటి తలుపులు తెరచుకున్నాయి. పదహారు సంవత్సరాల పల్లెపడుచు గుమ్మందాటి బయటకు వచ్చింది, ప్రభావతమ్మను చూడగానే

ప్రభావతమ్మ కాళ్ళు ఆమె యెదురుగా వచ్చి ఆగిపోయాయి

చామనఛాయ, వత్తుగా వున్న నల్లటి జుట్టు వుంగరాలు తిరిగి వుంది కొనదేరిన నాసిక, అప్పుడే యవ్వనంలోకి అడుగు పెడుతున్న శరీరం సరియైన పోషణ లేక వాడిపోయి వుంది

"ఊహూ! ఎక్కడా రాజ్యం పోలికలేదు ఎవరో యీ పిల్ల " ఆ వయసులో రాజ్యం యెలా వుండేదో ఆమె కళ్ళకు కట్టినట్టుగా వుంది సరిగ్గా ఆ వయస్సులోనే చివరిసారిగా తాను రాజ్యాన్ని చూచింది పొట్టిగా, కొంచెం బొద్దుగా పసిమి ఛాయతో ముద్దబంతి పువ్వులా వుండేది. ఆరోగ్యంతో కళకళ



సంక్రాంతి రాత్రి

కిటికీలు తలుపులు కీలించినంగాని
యెట్టులో జొరబడె నింటిలోన-
దుప్పటీ మేనెల్ల కప్పుకొన్నంగాని
కాలివ్రేళుల బట్టి కరచి ప్రాకె-
కుంపటి నమరించుకొని యూరటంగూర
దాని జల్లార్చి పంతమును నెరపె
కలికి కౌగిలి యొుండె కడకు దిక్కని చేర
తరుణంబు కనిపట్టి దాడి చేసె-
నిందు కలదందు లేదను సందియమును
బాపి సర్వోపగతమౌచు బలిసి జనుల
నిదుర పోనీక చలి బళీ! నిర్దయముగ
పట్టి బాధించె సంక్రాంతి పర్వ రాత్రి

శనగన నరసింహస్వామి

మౌనవిపంచి

లాడుతూ నవ్వులతో కేరింతలు కొడూ్త వుండేది కళ్ళలో యీ దిగులు, చింత రాజ్యంలో తానెన్నడూ చూడలేదు.

"పిచ్చి ప్రభావతమ్మ! ఎంత పొరబడింది! తల్లి పోయాక కేవలం దిగుళ్ళతో, వ్యధతోనే కాలం గడిపిందని ఆమెకెవరు చెప్పారు? అసలు యెవరాలోచించారు?

"రాజ్యలక్ష్మి "

"అ ..మ్మ . మ్మా !"

ఇద్దరి నోటి వెంట మాటలు ఒకేసారి వెలువడ్డాయి

ఆ పిలుపు వింటూనే" అయితే నువ్వు"

"లోపలకు రా అమ్మమ్మ"

ప్రభావతమ్మ **ఆ అమ్మాయి** వెనుకే నడిచింది

ఒకే ఒక్క గది అది. అందులోనే ఒక మూల మోరి అదే బాత్‌రూమ్ ఒక ప్రక్క కట్టెల పొయ్యి గదికి రెండో వైపు మూలగా చిరిగిపోయి శిధిలావస్థలో వున్న పాత పరుపు మీద ఓ మానవాకారము.

ఒక్క చూపుతోనే ప్రభావతమ్మ అంతా అంచనా వేసింది బాధ్యలో కూడిన నిట్టూర్పును అణచుకోలేక పోయింది

"అమ్మా లేస్తావా? లే అమ్మా! అమ్మమ్మ వచ్చింది "

ఆ మానవాకారాన్ని ఆ అమ్మాయి లేపుతుంటే కళ్ళప్పగించి చూస్తూ నిలబడింది ఆ అమ్మాయి చివరి మాట గాఢనిద్రలో వున్న రాజ్యలక్ష్మిని తట్టి లేపాయి మత్తుగా కళ్ళు తెరచింది

ఎదురుగా వయసు తెచ్చిన మార్పును చిన్నబరుస్తూ ఆమెను గుర్తించింది నిద్రమత్తు వదిలిపోయింది మెలకువ పూర్తిగా మెలకువ వచ్చింది ఎదురుగా వున్న రూపం నిద్రమత్తునే కాదు మనసును ఆవరించిన మథననూ, శరీరాన్ని యెంతో కాలం నుండీ అంటి పెట్టుకున్న నిస్సత్తువనూ కూడా పారద్రోలింది

'పిన్నీ' అంటూ ఒక్క వుదుటున లేచి కూర్చుంది "నెమ్మది నెమ్మది" రెండు చేతులూ ఆమె భుజం మీద వేసి ఆమె ప్రక్కనే కూర్చుంటూ అంది ప్రభావతమ్మ

తల్లిలో కలిగిన మార్పును ఆశ్చర్యంగా తిలకిస్తోంది ఆమె కూతురు

కొన్ని క్షణాలు నిమిషాలుగా మారి మౌనంగా దొర్లి పోయాయి ఆ మౌనంలో ఒకరి నొకరు యెన్నో ప్రశ్నించుకున్నారు జవాబులు చెప్పు-కున్నారు క్షమార్పణలు వేడుకున్నారు, మన్నించుకున్నారు జరిగి పోయిన బాధల్ని ప్రకటించుకున్నారు ఓదార్చుకున్నారు

వారిద్దరిని మూడో మనిషి విచిత్రంగా పరిశీలిస్తుండగా ప్రభావతమ్మ హఠాత్తుగా చేతులు చాపి రాజ్యలక్ష్మిని గుండెలకు హత్తుకుంది ఆ రాజలక్ష్మి యే రాజ్యలక్ష్మి? పిన్నీ" అంటూ పిన్నిని ఒక్క క్షణం కూడా వదలకుండా, అనుక్షణం పిన్ని సాన్నిధ్యాన్ని కాంక్షించే పసిపిల్ల నాటి రాజ్యం గువ్వలా పిన్ని గుండెలో తలదాచుకుంది

ఆ కౌగిలి నుండి తనను దూరం చేయకుండా వుండి వుంటే! ఆమె సన్నిధిలోనే తన వయసునూ, మనసునూ యెదగనిస్తే- రాజ్యలక్ష్మి పసి పాపలా యేడ్చింది ప్రభావతమ్మ కంటి నుండీ నీరు ధారావాహికంగా స్రవిస్తోంది

మౌనమే శరణ్యం

మాటలకన్నా, మూగ చూపులకూ, చల్లని స్పర్శకూ యెంత బలం వుంది

సంతోషాన్ని, దుఃఖాన్ని కలిగించిన కలయిక యొక్క అనుభూతి నుండీ ముందుగా ప్రభావతమ్మ తేరుకుంది ఆమెపైన ఒక బాధ్యత వుంది ఎదుటి వ్యక్తి ఆరోగ్యాన్ని గూర్చి తెలుసుకుని పరిస్థితులను మెరుగుబర్చడానికి వచ్చిందామె

అంతవరకూ మనోబలంతో లేచి కూర్చో గలిగిన రాజ్యలక్ష్మి-

"అసలు జబ్బేమిటి రాజ్యం? ఎందుకిలా అయిపోయావు?" అన్న ప్రభావతమ్మ ప్రశ్నతో తన యదార్ధ స్థితికి చేరుకుంది నీరసంగా పక్క మీదకు వాలిపోయింది

ఈ ప్రశ్నకు జవాబు రాజ్యం కూతురు చెప్పింది

వచ్చిన జబ్బు మలేరియా గత నాలుగైదు మాసాలుగా వస్తూ పోతూ వేధిస్తోంది వైద్యం ఆ వూర్లోనే ప్రక్కనున్న టౌన్‌కు వెళ్లి మంచి డాక్టర్‌కు చూపిద్దాం అంటే కదలదు గట్టిగా అడిగితే మాట్లాడదు గత నాలుగైదు రోజుల నుండీ పరిస్థితి విషమించింది డాక్టరు అనుమానం వెలిబుచ్చాడు

చివరి విషయం చెపూ్త ఆ పిల్ల ఓణీ అంచులతో కళ్ళు తుడుచు-కుంటూ అవతలకు వెళ్ళిపోయింది

"మలేరియా తగ్గని జబ్బేమీ కాదు ఇక్కడ డాక్టర్‌తో మాట్లాడి నిన్ను నేను తీసుకు వెళ్తాను "

"పిన్నీ" చాలా నీరసంగా వచ్చాయా మాటలు

"నాకు సమయం సమీపిస్తోంది ఎన్నో సంవత్సరాల నా అనుభవాలనూ, **అనుభూతులనూ** నీతో చెప్పుకోవాలి నీదగ్గర సేదతీరాలి **అప్పుడు** నాకు **శాశ్వత** విశ్రాంతి '

ప్రభావతమ్మ రాజ్యలక్ష్మి పరిస్థితిని వెంటనే గ్రహించింది డాక్టర్‌కు రమ్మనమని కబురు చేయమంది మనమరాలితో ఈ మాట వింటూనే శిలలా నిల్చుండి పోయింది ఆ పిల్ల

ఆ అమ్మాయి ప్రవర్తన ప్రభావతమ్మకు కోపం తెప్పించింది ఇక రాజ్యలక్ష్మికి జోక్యం చేసికోక తప్పలేదు

"ఆయన రారు పిన్నీ" అంది ఆయాసంగా

"ఎందుకు రారు? ఫీజు యెక్కువ యివ్వాల్సి వస్తుందని " అర్థోక్తిలో ఆపేసి తల్లిని చుర చురా చూచింది

'అయితే డబ్బుకోసం ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తావా?" ప్రభావతమ్మ ప్రశ్న

మౌనవిపంచి

అయితే తీక్షణంగా వుందిగాని ఆమె రాజ్యలక్ష్మి స్థితి గతుల్ని క్షుణ్ణంగా అంచనా వేయ గలుగుతోంది

"బ్యాంకులో పదివేల రూపాయలు అట్టి పెట్టుకుని కూడా తిండి సరిగా తినదు " ఫిర్యాదు చేసింది అమ్మాయి

'ఆ డబ్బు ఆయన పోయాక వచ్చింది ఆ మాత్రం బ్యాంకులో వేయగలిగాను అదికూడా లేకుంటే దాని పెళ్ళిలా చేయగలను ?"

ప్రభావతమ్మ కంట్లో నీరు తిరిగింది పది వేల రూపాయలు వాళ్ళ కుటుంబాలలో ఒక లెక్కలోనిది కాదు ఏ పరిస్థితిలో వుండాల్సిన రాజ్యం యిలా వుంది

లేచి చెప్పులు వేసుకుని "పద మనం వెళ్ళి డాక్టర్‌ని పిలుచుకువద్దాం" అంది రాజ్యం కూతురుతో

ప్రభావతమ్మ చెప్పింది విన్నాక డాక్టర్ పెదవి విరిచాడు "నేను రావటంవలన ప్రయోజనం లేదండీ మీ తృప్తికోసం వస్తాను ఆమెను చాలా రోజుల నుండే గుంటూరు వెళ్ళమని హెచ్చరించాను అయినా ఆమె అశ్రద్ధ చేశారు " అంటూ ఆమె ననుసరించాడు

"మహా అయితే కొన్ని గంటలు లేదా యీ రోజు గడపవచ్చు" అన్నాడు బయటకు వచ్చి ఆమెతో

"పోనీ . యేదైనా పెద్ద హాస్పిటల్‌కు"

"మీ అదృష్టం" వెళ్ళిపోయాడు

ప్రభావతమ్మ అచేతనురాలై నిల్చుండి పోయింది ఏమి చేయాలో పాలు పోలేదు. సలహా పుచ్చుకోడానికీ, సంప్రతించడానికీ యెవరూలేరు కొన్ని నిమిషాల యోచనానంతరం రాజ్యాన్ని గుంటూర్ హాస్పిటల్‌కు తీసుకు వెళ్ళాలని నిర్ణయించింది

"అమ్మ పిలుస్తోంది "

ఆ మాటకు వులిక్కిపడి చూచింది. ఆ అమ్మాయి ముఖం నల్లగా మాడిపోయింది. కన్నీరు చెంపల మీదుగా కారుతున్నాయి కంఠం వణుకు-తోంది

ప్రభావతమ్మ గబగబా లోపలకు వెళ్ళింది రాజ్యం వర్ణించ వీలుగాని బాధతో గిలగిలాడుతోంది శరీరం మెలికలు తిరుగుతూంది చెమట్లు పట్టాయి కళ్ళు తేలి పోతున్నాయి

"పిన్నీ" నూతిలో నుండి మాట్లాడినట్లుగా వచ్చాయి. మాటలు

"అమ్మ రాజ్యం నా చిట్టి తల్లీ" ఎన్నో సంవత్సరాలానంతరం నోటి నిండుగా మదిలోని మమతల్ని చాటుకుంటూ పిలిచింది

"పిన్నీ నిన్ను చూడాలనే మనోబలంతో యీ రోజు వరకూ మరణించకుండా బ్రతికున్నాను నీతో యెన్నో చెప్పాలనీ యెన్నో సంవత్స-రాల నుంచీ గుండెల్లో గూడు కట్టుకున్న ఆవేదన నీకు మనసు విప్పి చెప్పుకోకుండా నేనెలా "

"అమ్మా రాజ్యం రెస్ట్ తీసికో తల్లీ, తరువాత మాట్లాడుకుందాం "

"తరువాత అంటూలేదు. నన్ను చెప్పనీ నా కూతురు నాలానే అనాధ అవ్వబోతోంది పిన్నీ! అప్పుడు నేను నీ నీడను చేరివుంటే నా బ్రతుకుబాటలో యీ మలుపు వుండేది కాదు ఏది యేమైనా యీ జీవిత మార్గాన్ని యేరి కోరుకున్నాను. అందరిలా సుఖాలతో బాటు కష్టాలూ భరించాను ఆయన పోయాక ఒంటరి నైనాను ఆ రోజుల్లో పిన్నీ నాతో డబుట్టిన వారి నుండీ నేను కనీసం సానుభూతిని మాత్రమే ఆశించాను, ధన, ధాన్యాలను కోరుకుని వుంటే ఆ విధంగా ఆయన్ను వరించి వచ్చేదాన్ని కాను నేను మన కుటుంబంలోని అందరు స్త్రీలవలనే శాస్త్రోక్తంగా వివాహం చేసుకున్నాను. అందరిలాగే భర్తను మనసారా ప్రేమించి ఆయన అడుగు జాడలను అనుసరించాను ' ఆయాసంతో ఒక్క క్షణం ఆగింది

"అయితే పిన్నీ ఆయన పోయినప్పుడు అన్నలందరికీ, తమ్మునికీ కబురు చేశాను. ఆ కబురు చేయడంలో స్వార్థంలేదు వాళ్ళ అండను గానీ, నీడనుగానీ, ఆస్తి పాస్తులనుగానీ నేను ఆశించలేదు నేను కోరుకున్నది కేవలం వారి స్నేహ సానుభూతి అంతే అప్పుడు నువ్వు యెక్కడ వున్నావో తెలియలేదు.

"నాకీ విషయం యిప్పుడు నువ్వు చెప్పే వరకూ తెలియలేదమ్మా "

'నేను అలాగే ననుకున్నాను పిన్నీ, అదృష్టవశాత్తు యిప్పటికి తెలిసికో గలిగాను నీ జాడ నా కూతురు నాలాగా అభాగ్యురాలైన వ్యక్తిగా బ్రతకదని నాకు నిన్ను చూశాక నమ్మకం కుదురుతోంది దాన్ని నీ చేతుల్లో పెట్టి నిశ్చింతగా వెళ్ళిపోనీ , అమ్మా ప్రభా "

ఆమె కూతురు ప్రక్కనే కూర్చుని తల్లి తల నిమురసాగింది

"దీనికి నీ పేరే పెట్టుకున్నాను ప్రభాతను నీకో భారం చేయాలని నా అభిమతం కాదు దీన్ని తీసుకవెళ్ళి నువ్వేమైనా చెయ్యి హైదరాబాదులో చాలా అనాధశరణాలయాలున్నాయని విన్నాను "

"నేను బ్రతికుండగా నీ కూతురు అనాధ యెలా అవుతుంది ?" కించిత్ కోపాన్ని బాధతో మేళనం చేస్తూ అంది

"దీన్ని తీసుకువెళ్తే నువ్వెన్ని యిబ్బందులు యెదుర్కోవాలో నాకు తెలుసు నేనేమీ యెక్కువ కోరడంలేదు చిన్న మాత్రం సంపాదన వున్న హరిజనుడికిచ్చి చెయ్యి దాని పేరున పది వేలు రూపాయలు బ్యాంకులో వున్నాయి పాస్‌బుక్ తన వద్దనే వుంది నేను పోయాక యెవ్వరికీ తెలియ జెయ్యకు నా భర్త పోయి ఒంటరినై నిస్సహాయురాలనై రోధిస్తున్నప్పుడు, అలసిన నా హృదయాన్ని సేదతీర్చి ఒక్క మాట పలుకలేక పోయారు నాన్న పోయాక.. నాన్న పోయారని నాకు చాలా ఆలస్యంగా తెలిసింది అందరు నన్ను మర్చిపోయినా నేను యెలాగైనా అందరి క్షేమ సమాచారాలూ తెలుసుకుంటూనే వున్నాను నాన్న పోయారని తెలిసి, పది సంవత్సరాల తరువాత నుదుట కుంకుమను పోగొట్టుకుని కన్న తండ్రిని కూడా కోల్పోయిన బాధను సహోదరులతో పంచుకుందామని వెళితే పిన్నీ. వాడు . ఆ గోపిగాడు కనీసం లోపలక్కూడా రానివ్వలేదు.

పసి పాపలా శోకిస్తున్నా ఆమెను ఓదార్చడం ప్రభావతమ్మకు సాధ్యం కాలేదు

"నన్ను యేడవనియ్యి నా మనసులోని బాధనంతా వెళ్ళ గ్రక్కనీయి గుండెలు తేలిక బడతాయి తేలికైన హృదయంతో నిశ్చింతగా కన్ను మూస్తాను ఎక్కువ వ్యవధిలేదు నీతో అన్నీ చెప్పుకోనివ్వు."

ఆరిపోయే ముందు జ్యోతి దేదీప్యంగా ప్రకాశిస్తుందని తెలిసికోడానికి ప్రభావతమ్మకు యెక్కువ సమయం పట్టలేదు కొన్ని నిముషాలకు రాజ్యలక్ష్మి దు ఖం నుండి తేరుకుంది

"అంతా నా గొడవేను కృష్ణ, నందూ, జయశ్రీ, రాధ యెలా వున్నారు? వాళ్ళకు నేను గుర్తున్నానా? నన్ను గురించి యెప్పుడైనా మాట్లాడు-కుంటారా? ఏమిటి? వాళ్ళ దృష్టిలో కూడా నేను హీనమైన స్త్రీనేనా? చెప్పు పిన్నీ"

ఆమె కంఠం వణుకుతోంది మాటలు ముద్దగా వస్తున్నాయి

ఆమె పరిస్థితి కంగారుగా వుంది

"నువ్వలా ఆవేశ పడకు తల్లీ మా కందరికీ నువ్వంటే చాలా అభిమానం, కృష్ణ, నిన్ను తరచు తలచుకుంటూ వుంటాడు వాడు కూడా నాతో రావాలనుకున్నాడు గానీ వీలు కాలేదు నువ్వు విశ్రాంతి తీసుకో అమ్మ నీకు కొంచెం తగ్గితే నిన్ను హైదరాబాదుకు తీసుకు వెళ్తాను."

ఆమె మాటలకు జీవంలేని నవ్వు రాజ్యలక్ష్మి పెదవుల మీద ప్రత్యక్షమైంది ఆమెనేదో మత్తు క్రమ్మింది. క్రమంగా చీకటి పొరలు ప్రపంచ మంతటా వ్యాపిస్తున్న భ్రమ. కళ్ళు మెల్లగా వాల్చేసింది. ఆమె చెయ్యి కూతురు వైపు చాచుతూ వుండగా మధ్యలోనే వాలిపోయింది

"అమ్మా" బావురుమంది ప్రభావతి

దీపావళి కథలపై వ్యాస రచన పోటీలో రెండవ బహుమతి రు. 150/- పొందిన వ్యాసం

వైవిధ్యంతో కూడిన ఇతివృత్తాలు

నిర్లక్ష్యం, అజ్ఞానానికి ఫలితం ఎంత తీవ్రంగా వుంటుందో, అర్హతలు లేని వారికి అవకాశాలు రావడం ఎటువంటి అనర్థాలు తెచ్చిపెడుతుందో ఓ డాక్టరు వైఖరి కారణంగా కన్న బిడ్డను దూరం చేసుకున్న శేషగిరి ఆవేదన చెబుతుంది. శేషగిరి వ్యాసపీఠాన్ని కళ్ళకద్దుకుని గురువుగారి చేతిలో వుంచి కాళ్ళకి నమస్కరించినపుడు ఆయనకు పేదరికంగాని, పేదరికాన్ని చూసి వెక్కిరించిన సంఘం కాని, తన స్వార్థం తాను చూసుకొన్న కొడుకుగాని గుర్తు రాకపోవడం సహజాతి సహజం. గురువులకు పంగనామాలు పెట్టే శిష్యులున్న ఈ కాలంలో 'గురుస్సాక్షాత్...' లాంటి కథ చదివినపుడు ఆశ్చర్యంతో పాటు ఆనందమూ కలుగుతుంది.

విశ్రాంతి దొరకని సూరరాజు జీవితం గురించి చాలా చక్కగా వర్ణించారు. డ్రైవరుకు విశ్రాంతి లేకపోవడం కారణంగా పనిలో ఏకాగ్రత లోపించి ప్రమాదాలకు దారి తీస్తుంది... కథలో సూరరాజు ఓ చిన్న తప్పుతో పెద్ద ప్రమాదం నుంచి బయటపడ్డారు. అందుకతని తెలివితేటలను అభినందించాలి. సమస్య సమాధానం చెందూ వున్న కథగా 'ఒంటిద్దు'ని చెప్పుకోవచ్చు. కథకు పెట్టిన టైటిల్ మంచి సజెస్టివ్‌గా వుంది.

ఒకప్పటి మహా నటుడి జీవితం నేడు ఎలా వెలవెలబోయిందో చాలా దయనీయంగా చిత్రించారు. రచయిత 'మోగని మువ్వ'లో కళాకారుడిగా ఎదిగి ఎందరి చేతో చప్పట్లు కొట్టించుకున్న రాఘవయ్య ఆఖరి దశలో స్కూళ్ళకి వెళ్ళి డబ్బులడుక్కొని గంజి నీళ్ళు కాచుకుని త్రాగే పరిస్థితి నిజంగా హృదయం కదిలిస్తుంది. వృద్ధ కళాకారులకి ప్రభుత్వం యిచ్చే పెంచన్ కోసం అప్లికేషన్ పెట్టుకుని, నానా అవస్థలూ పడుతూ ఎదురు చూడటం- ఆకలితో ముసలితనంలో పోయిన రాఘవయ్య కన్ను మూశాకగాని రాని పెన్షన్ ఆర్డర్ కవరును తలుచుకుంటే బాధే కాదు కోపమూ కలుగుతుంది.

ప్రభుత్వ మార్పిడులు, వాటి నిర్ణయాలపైన ఆధారపడ్డ మధ్యతరగతి కుటుంబంపై చిత్రించిన కథ 'కథ' చెప్పిన తీరుకన్నా విషయం బావుంది. పరిస్థితులు మనిషిని ఆర్థికంగా కృంగదీయవచ్చు అవసరాలు ఆ మనిషిని తప్పుదారి పట్టించవచ్చు అయితే నీతి నిజాయితీలను దూరం చేసుకోవద్దనే సందేశం కనబరచారు. 'తెల్లకాకి'లో నల్లగా కనిపించే కామమ్మ తెల్లగా కనిపించిందనడానికి, అన్నం ముట్టుకోకపోవడానికి మనిషిలోని మార్పుని కారణంగా చూపడం బావుంది. విషయం చెప్పడానికి కథను రచయిత చాలా పరిధుల్లోకి తీసికెళ్ళిపోయారనిపిస్తుంది.

పెళ్ళిలాంటి పెద్ద సమస్యను చిన్నకథలో తెలియజేయడం జరిగింది. అంగ వికలుడైన పెళ్ళి కొడుకునైనా సరిపెట్టుకుని సిద్ధపడి, అంతే తన అదృష్టం అనుకుని ఆఖరికి కట్నం యివ్వడానికి సిద్ధపడిన కామాక్షికి చివరన అతను కామాక్షి నచ్చలేదనడం చెప్పుకున్నంటుంది... నలుగురు పిల్లల తండ్రయినా, రెండవ సంబంధమైనా దౌర్భాగ్యురాలిగా పుట్టినందుకు తనని తను, పుట్టించిన దేవుడిని తిట్టుకుని పసుపుతాడు కోసం తల్లిదండ్రుల్ని నీడలేని వాళ్ళుగా చేయకూడదని 'నాకూ మహూర్తం పెట్టండి నాన్నా' అనడం ఓ పురుషుడి చేత తాళి కట్టించుకుని తనువు చాలించాలి అనుకోవడం సమస్యకు దర్పణం పడుతుంది.

పనివాడి మనస్తత్వం ఆధారం చేసుకుని వ్రాయబడ్డ కథ. పిల్లవాడి అల్లరికి తల్లి ఎంత చెడాకు పెట్టా ప్రేమ ఎక్కడికి పోతుంది? కొన్ని కొన్ని సన్నివేశాలు ఓర్పుకి పరీక్ష పెట్టేవిగానూ వుంటాయి. అటువంటప్పుడు పని మనిషి గాయపడవచ్చు కూడా. అమాయకమైన వారి ప్రశ్నలకు ఓర్పుతో సమాధానాలు చెప్పి వారిని భావి పౌరులుగా తీర్చి దిద్దాలి.

—మంత్రవాది మహేశ్వర్

ప్రభావతమ్మ నాడి పరీక్షించింది

"చూడమ్మాయ్ ఇక్కడ యెవరైనా డాక్టర్ కోసం కబురంపుతావా?

ప్రభాత కళ్ళు తుడుచుకుని బయటకు పరుగెత్తింది

డాక్టరు కబురందిన వెంటనే వచ్చాడు ఆయన ప్రయత్నాలు ఆయన చేశాడు ఆయన కూడా కదలకుండా రోగి వద్దనే కూర్చున్నాడు

కొన్ని గంటలు ఆశా నిరాశల మధ్య పోరాటం జరిగాక–

రాజ్యలక్ష్మి యీ లోకంలోని బాధల నుండి కష్టాల నుండి, నిష్ఠూరాల నుండి, అవహేళనల నుండి యింకా యెన్నెటినుండో విముక్తురాలయింది

డాక్టర్ తన కిట్ పుచ్చుకుని తలవంచుకుని వెళ్ళిపోయాడు ప్రభాత గొల్లున ఏడుస్తూ శవం మీద పడింది ప్రభావతమ్మకు కూడా యేడ్వాలని వుంది కానీ ముందు చేయవలసిన కార్యక్రమాలు యెన్నో అప్పటికేజనం చేరుతున్నారు

"జరగాల్సిన కార్యక్రమం చూడండి" అన్నారెవరో.

"నాకేమీ తెలియదు డబ్బిస్తాను మీరే యెవరైనా ఏర్పాట్లు చూడండి" అందామె

"అయిన వాళ్ళకు కబుర్లు వెళ్ళాయా?" ఒకరు

"ఎవరున్నారని?" మరొకరు

అందరి సంభాషణా వింటూనే వుంది " వచ్చే వాళ్ళు ఎవరూలేరు"

ఎన్నో తర్జన భర్జనల అనంతరం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి ప్రభాత తల్లి శవం మీద నుండి లేవడం కష్టమైంది చివరిసారిగా తల్లి ముఖం చూచుకుని దుఃఖాతిశయంతో ప్రభావతమ్మను లతలా చుట్టుకు పోయింది

"అమ్మమ్మ" అంటూ బావురుమంది

ఆమెకు యీ ప్రపంచంలో యిప్పటి వరకు తల్లి వుండేది ఆ తల్లి చాటున నిశ్చింతగా కాలం గడుపుతూ వచ్చింది ఇప్పుడా తల్లిలేదు తల్లిగాక మరో బాంధవ్యం ఆమెకు లేదు

ప్రభావతమ్మకు మనుమరాలిని ఓదార్చడం, ఆమె బాధను వుపశమింపజేయడం ఎంత కష్టమైన విషయమో తెలుసు అయినా ఆ భారం ఆమె మీద పడింది

ఒకప్పుడు అక్క కామేశ్వరి పోయినప్పుడు రాజ్యం యిదే వయసులో వుంది ఇలాగే తన గుండెల్లో తల దాచుకుంది తన తీయని మమతలను సాన్నిహిత్యాన్ని కాంక్షించి పొందలేక పోయింది అప్పుడు తానేమీ యివ్వలేక పోయింది ఇప్పుడు అదే పరిస్థితిలో రాజ్యం కూతురు

ప్రభావతమ్మ మూడు రోజులుండి చిన్న దినం కానిచ్చింది రాజ్యం చికిత్స కోసం తెచ్చిన డబ్బు యిందుకు ఖర్చు అవుతుంటే విరాగినిగా నవ్వుకుంది

(ఇంకా వుంది)

కొయ్య బొమ్మలు

కంచుమర్తి వెంకటేశ్వర రావు

"పరిమళకు ఈ సంవత్సరంలో ఎలాగైనా పెళ్ళి చేయాలని నిర్ణయించుకున్నాను. తండ్రిగా మీకు ఈ విషయం చెప్పి మీ నుండి తగిన సహాయం అడగడం నా కర్తవ్యంగా భావిస్తున్నాను. చెల్లెలు పెళ్ళి మీ బాధ్యతకూడా. అయితే ఎవరి సంసారాలు వాళ్ళు చూసుకోవడంలో మీ అవసరాలు మీ కుంటాయి. పీకల మీదకు వచ్చేంతర్వాత మిమ్మల్ని అడిగి ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక ముందుగా చేబుతున్నాను. ఆలోచించండి నాలుగైదు రోజుల్లో విజయవాడ వెళ్ళి సంబంధం చూసి వస్తాను. వివరాలు వచ్చి చేబుతాను. కోడలుకు దీవెనలు మనవరాలుకు ముద్దులు."

ఉత్తరం చదివి ఆలోచనలో పడ్డాడు సుందరం

రెండు సంవత్సరాల క్రితం రిటైరయిన తండ్రి కళ్ళ ముందు నిలిచాడు.

రాఘవయ్య కలెక్టరాఫీసులో పని చేసే నలుగురు కొడుకులను రత్నాల్లా పెంచి చదివించాడు కొడుకులు తర్వాత ఒక అమ్మాయి పరిమళ పరిమళ పుట్టిన రెండు సంవత్సరాలకు భార్య పోయింది తల్లిలేని లోటును కలుగకుండా తనే తల్లీ, తండ్రియై పిల్లలను అపురూపంగా చూసుకునేవాడు

పరిమళంటే అన్నదమ్ములందరికీ ముద్దు

రాఘవయ్య రిటైరయ్యేసరికి కొడుకులు పిల్లా పాపలతో సంసారాల్లో స్థిరపడ్డారు పరిమళ డిగ్రీ సెకండియర్ చదువుతోంది. పరిమళను ఇంకా చదివించాలని అందరికీ ఉంది.

మరో సంవత్సరం గడిచింది

పరిమళ డిగ్రీ పూర్తయింది

మరో సంవత్సరం

కాలం తెచ్చిన మార్పులు మనిషిపై ఎంత ప్రభావితం చూపిస్తాయో రాఘవయ్య తెలుసుకునే సరికి కొడుకులు ఎవరూ అందనంత దూరంలో ఉన్నారు.

పరిమళ పెళ్ళి గురించి ఆరునెలల నుండి అప్పుడప్పుడు గుర్తు చేయడం జ్ఞాపకం రాగానే సుందరం, తండ్రి ఆలో . . నుండి మరి కొంచెం ముందుకు వెళ్ళాడు

నెలనెలా ఎంతో కొంత డబ్బు పంపిస్తుంటే వాటిని తండ్రి దాస్తున్నాడని ఊహించుకున్న కొడుకులు అసలు విషయం తెలుసుకుని కొయ్యబారిపోయారు ఇంతకాలం గ్రహించలేనందుకు తలలు వంచారు

తమ చదువులకు తండ్రి చేసిన అప్పులు... వాటికింకా నెలనెలా వడ్డీలు కడుతున్నాడన్న నిజం తెలిసిం తర్వాత ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు

సుందరం ఆలోచనలు పరిపరి విధాలుగా సాగుతున్నాయి

పరిమళ పెళ్ళి తండ్రి అనుకున్న రీతిలో జరగాలంటే కొడుకులుగా తామంతా ముందు ఉండాలి

అయితే తమంతా ఏ స్థితిలో ఉన్నాం?

*　　*　　*

"నెల నెలా నలుగురు కొడుకులూ పంపిస్తున్నారు కదా వాటిని బ్యాంకులో వేసినా పెళ్ళి ఖర్చులకు సరిపోయేవి మీ వంతు మీరు ఎలాగూ పంపిస్తున్నారు .. ఇంకా ఏం ఇస్తారు?"


లావణ్య మాటలకు మండిపడ్డాడు విశ్వం.

"మేము పంపిన డబ్బు నాన్న ఏం దూబరా చెయ్యడంలేదు వడ్డీలు కడుతున్నారు. అది తెలుసుకోకుండా, వెనుకా ముందు ఆలోచించకుండా ఖర్చులు పెట్టి ఈ రోజు చెల్లెలు పెళ్ళికి వెయ్యి రూపాయలయినా పొదుపు చేయలేక పోయాను."

"అంటే మీ జీతమంతా ఈ సంసారంలో నేను ఒక్కదాన్నే తినేస్తున్నానంటారా" కయ్యిమంటూ లేచింది లావణ్య

మద్రాసు నగరంలో ఖరీదైన అద్దె ఇంటిలో, టి. వి. ఫ్రిజ్‌ల మధ్య తనెంత దూబరా ఖర్చులకు





లో నయ్యాడు అప్పుడు తెలుసుకున్నాడు విశ్వం

*   *   *

"ఏమిటి ఆలోచిస్తున్నారు? మీ అన్నయ్యలతో మాట్లాడండి నలుగురన్న దమ్ములుండీ ఒక్కగా నొక్క చెల్లెలు పెళ్లి చేయ్యక పోతే మీ రెంత సంపాదించినా ఏం లాభం మీ స్తోమతకు తగ్గట్టుగా ఎంతో కొంత సహాయం చేయండి"

సుమిత్ర మాటలకు ఆలోచనలో పడ్డాడు రామం

హైదరాబాదు సిటీ బస్సుల ఛార్జీలకు మాత్రమే నెలకు డబ్బులు దాచుకుంటున్న రామం, చెల్లెలు పెళ్లికి ఏమైనా దాచాడా అని వేరే చెప్పనక్కరలేదు.

*   *   *

ముగ్గురన్న దమ్ములూ రాసిన లెటర్లు భద్రం చేతిలో ఉన్నాయి. ఉద్యోగం వచ్చి మూడేళ్లయింది పెళ్ళయి రెండేళ్ళయింది కాస్ట్ ఆఫ్ లివింగ్ రోజు రోజుకూ అధికమవుతున్న విశాఖపట్నంలో గుమాస్తాగా జీతం వెలగ బెడుతున్న భద్రం నాన్నకు నెల నెలా పంపించే డబ్బు తప్ప ఒక్క రూపాయి-కూడా వెనకేయలేకపోయాడు

"లలితా నీ నగలు కొన్ని తాకట్టు పెడతాను" నెమ్మదిగా అన్నాడు భద్రం

"సరి సరి . మీరు తాకట్టు పెడితే విడిపించినట్టే. మీకు వచ్చే జీతంతో నగలు ఎలాగూ కొనలేరు ఇవన్నీ నా పిల్లలకు ఉండనివ్వండి మీ చెల్లెలు పెళ్లికి అప్పు చేస్తారో, మిమ్మల్ని మీరే తాకట్టు పెట్టుకుంటారో నాకు తెలియదు కానీ నా నగలు మాత్రం ససేమిరా ఇవ్వను ")

ఖచ్చితంగా చెప్పేసింది లలిత

భద్రం మాట్లాడలేదు

*   *   *

పరిమళను చూడ్డానికి వస్తున్నారని, ఆ సమయంలో రండని నలుగురుకూ లెటర్లు రాసాడు రాఘవయ్య. కోడళ్ళు వచ్చి పరిమళను అందంగా ముస్తాబుచేసి, ఈ కార్యక్రమం అంతా వాళ్ల చేతుల మీదుగా జరిపిస్తారని లీలగా ఊహించాడు.

ఈ రోజు వరకూ ఎవరి దగ్గర నుండీ జవాబు కూడా రాలేదు.

పరిమళ బాధపడుతుందేమోనని తన బాధను పైకి కనిపించనీయకుండా గుండెల్లో అణచుకున్నాడు

ఉదయం నుండీ తండ్రి హడావిడిగా బజారునుండి ఇంటికి, ఇంటి నుండి బజారుకు ఒక్కడే అలా తిరుగుతుంటే చూస్తున్న పరిమళకు దుఃఖం ఆగిందికాదు అన్నయ్యల మీద కోపం, అసహ్యం ఒక్కసారిగా కలిగాయి

"ఏంటమ్మా. అలా దిగులుగా ఉన్నావు ఎవరూ రాలేదనా నేనింకా బ్రతికే ఉన్నానమ్మా "

తల్లిలా లాలించి గుండెల కత్తుకున్నాడు.

పరిమళ స్నానంచేసి కొత్త చీర కట్టుకుంది

ప్రక్కింటివాళ్లను పిలుస్తానని పరిమళ అన్నప్పుడు రాఘవయ్య వారించాడు.

"వద్దమ్మా .. కొడుకులూ, కోడళ్లూ రాలేదని వాళ్ళు సూటి పోటి మాటలు విసురుతారు వాళ్ల దృష్టిలో మనం చెడ్డగా పడడం నా కిష్టంలేదు "

అనుకున్న టైముకు వాళ్ళు వచ్చారు

పరిమళను చూసిన అబ్బాయి కళ్లలో వెలుగు-రేఖలు విచ్చుకున్నాయి అక్కడికక్కడే తన అభి-ప్రాయం చెప్పేసాడు.

అబ్బాయి ఎం కాం పాసయ్యాడు బ్యాంకులో ఉద్యోగం .

వాళ్ళు వెళ్లే ముందు ఫిగర్ చెప్పారు ఇష్టపడితే ఈ రోజే తాంబూలాలు తీసుకుని ఖాయం చేద్దామన్నారు.

ఇరవై వేలు.

ఆలోచించాడు రాఘవయ్య.

నలుగురు కొడుకులు ఏ మాత్రం సర్దినా ఇరవై వేలు అంత పెద్ద మొత్తమేమీకాదు.

ఇలా అనుకున్న రాఘవయ్య వాళ్లకు తన అంగీ-కారం చెప్పి అప్పటి కప్పుడే తాంబూలాలు కార్య-క్రమం పూర్తి చేసి సంబంధం ఖాయం చేసాడు

*   *   *

సంబంధం ఖాయం చేసినట్టు కొడుకులకు లెటర్స్ రాసాడు రాఘవయ్య. ఉత్తరాలు అందిన వారం రోజుల్లకు నలుగురూ వచ్చారు.

కొడుకులు వచ్చారు వాళ్ల డబ్బు తీసుకొచ్చారు కూతురు పెళ్లి వైభవంగా జరుగుతుంది ఇలా ఎన్నెన్నో ఆలోచనలు రాఘవయ్యకు.

సంబంధం గురించి వివరంగా చెప్పాడు

అంతా విన్న తర్వాత ముందుగా విశ్వం అడిగాడు పెళ్లికి మొత్తం ఎంతవుతుందని తండ్రి చెప్పింది విని నలుగురూ ముఖాలు చూసుకున్నారు

" ఈ పెళ్లి జరిగిపోతే నేను నిశ్చింతగా ఎక్కడైనా కాలం గడిపేస్తాను నలుగు రన్నదమ్ములూ చెల్లెలు పెళ్లి అందంగా జరిపించారన్న తృప్తి మీకు మిగులుతుంది "

అంతా సవ్యంగా జరిగింపోతుందన్న ఆనందం రాఘవయ్యది

కొడుకులెవరూ మాట్లాడక పోవడం గమనించి తన ధోరణిని ఆపి వాళ్ల వైపు చూసాడు

సుందరం నెమ్మదిగా అసలు విషయంలోకి వచ్చాడు

"నాన్నగారూ మా ఖర్చులకు పోనూ నెలనెలా ఎంతో కొంత పంపిస్తున్నాం ఆ డబ్బు మీరు దాస్తున్నారని, చెల్లెలు పెళ్లికి సరిపోతుందని లీలగా ఊహించాం అయితే అసలు విషయం తెలుసుకోలేక పోయాము ఇప్పుడు మీరు చెల్లెలు పెళ్లి గురించి డబ్బు కోసం రాయగానే ఒక్కసారిగా మేము ఆలోచనలో పడ్డాం కానీ ఇంతవరకూ ఒక్కరూ ఒక్క పైసా కూడా వెనకేయలేక పోయాం ఈ సమయంలో అందరం అప్పు చేయడం తప్ప మరో గత్యంతరం లేని నిస్సహాయ స్థితిలో ఉన్నాం ఇప్పుడిప్పుడే సంసారాల్లో నిలదొక్కుకుంటున్న మేము అప్పు చేయడానికి భయపడుతున్నాం అప్పులు చేసి ఇంతవరకూ వాటి నుంచి విముక్తి పొందని మీలాంటి అనుభవజ్ఞులను చూస్తుంటే, అవంటేనే మాకు భయం వేస్తుంది."

సుందరయ్య మాటల్లోని ఉద్దేశ్యం నెమ్మదిగా అర్థమవుతుంటే రాఘవయ్య కొడుకులను చిత్రంగా చూసాడు.

మీరు మరోసారి ఆలోచించండి ఇంకో రెండు సంవత్సరాలు ఆగితే

సంక్రాంతీ !

సంతోషంతో వచ్చిన
ఓ సంక్రాంతీ!
నువ్వు దిగ్భ్రాంతితో
నిలబడి పోయావా?
పువ్వులతో
చిరునవ్వులతో
ఎవ్వరూ నీకు స్వాగతం
పలకడం లేదనీ
ఎర్ర తివాసీని
పరవడం లేదనీ
బిక్క మొహంతో
దిక్కులు చూస్తున్నావా?
నీ పండుక్కు ఖర్చు పెట్టేదంతా
ఒట్టి దండుగ అనే నిర్ణయానికొచ్చాడు ఇంటి ఆసామీ!
అపరాల ధరవరలు
గూబ గుయ్యిమనిపిస్తుంటే
అప్పచ్చులు మరిచి చాలా కాలమయింది!
బియ్యంకోసం, నూనెకోసం,
కిరోసిన్ కోసం
క్యూలలో నిలబడి
ప్రాణాలు విసుగెత్తిన జనాలు
నిన్నేమని ఆహ్వానిస్తారు?
దిగ్భ్రాంతితో నిలబడ్డ
ఓ సంక్రాంతీ!

—కొడిమెల శ్రీరామమూర్తి

సంబరాల సంక్రాంతి!

తూరుపు తెల్లవారక మునుపె
లోకాల వెల్గులు వెద జల్లగ
మంచు గుండెల చీల్చుచు
భోగి మంటలు పైకెగయుంగ

'హరిలో రంగ హరి' – యనుచు
నిదురించు జగమ్మును మేల్కొలుపగ
అక్షయ పాత్రను చేతబూని
రమణి ముద్దుల గుమ్మలు
గొబ్బెమ్మ పాటలందుకొనంగ

పాడి పంటలు నిండిన పల్లె
సీమలయిండ్ల బావ మరదళ్ళు
సరసాల సరదాలందేలుచుండ
రైతు తండ్రుల డెంద మానంద మువ్పొంగ

పిన్న పెద్దల తారతమ్యమ్ము లేక
యెల్లర నొకటిగా చేయు
సంకురాతిరి సంబరాలు
ఎన్నగా శక్యంబె ఎవరికైన?
సాతాను జియ్యరు బయల్వెరలంగ

'అయ్యవారికి దండాలు' – సలుపుచు
పట్టు శాలువ మూపున మెఱయుచుండ
వీధి వీధుల బస వన్నలు
విరివిగా నూరేగ నరయుంగ

ఇండ్ల వాకిండ్ల రతనాల
రంగ వల్లికలు తీరిచి దిద్ది

—జయంతి

విశ్వం మాటలు పూర్తవకుండానే రాఘవయ్య అడ్డుపడ్డాడు

"నోర్ముయ్యరా డిగ్రీ పూర్తయి సంవత్సరం నుండి ఇంట్లో కూర్చుంది పెళ్ళి చేసి అత్తవారింటికి వెళ్ళే వయసు కాదంటారా... మీకు డబ్బు సర్దుబాటు చేయడం కుదరదని ఇంకా రెండేళ్ళు ఆగమంటారా. ఆ మాట అనడానికి మీకు బుద్ధుందా.. ఏది ఏమైనా సరే ఖాయం చేసిన సంబంధం .. వచ్చే నెల్లో ముహూర్తాలున్నాయి జరిగి తీరాల్సిందే."

రాఘవయ్య తన నిర్ణయం తిరుగు లేదని అంత ఖచ్చితంగా చెప్పగానే నలుగురు కొడుకులూ ఆలోచించారు రామం ఏదో చెప్పబోయి మిగిలిన ముగ్గురునీ చూసాడు. వాళ్ళు తలలూపారు. ఇదంతా చూస్తున్న రాఘవయ్యకు వీళ్ళంతా ముందుగా మాట్లాడుకుని ఒక పథకం ప్రకారం వచ్చారా.. అనిపించింది అది నిజమేనని అంత వరకూ రాఘవయ్యకు తెలియదు.

"నాన్నగారూ .. మీరు తీర్చవలసిన అప్పు ఇంకా ఎంత ఉంది?" నెమ్మదిగా అడిగాడు రామం

"ఇంకా ఎనిమిది వేలున్నాయి."

చాలాసేపటి వరకూ ఎవరూ మాట్లాడలేదు.

రామం అసలు విషయాన్ని కదపడం మొదలుపెట్టాడు

నాన్నగారూ.. పరిమళ పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళి పోతే మీరొక్కరే ఎలాగూ ఇక్కడ ఉండలేరు మా నలుగురిలో ఎవరి దగ్గరికయినా రావాల్సిందే కదా అదీగాక తండ్రిగా మీరు కొడుకులకు ఇవ్వవలసినా ఆస్తి వాటాల గురించి ఆలోచించండి అవి మీరిస్తే చెల్లెలు పెళ్ళికి వాటిని మేమిస్తాం. మీరు మాకు ఆస్తి ఇచ్చినట్లుంటుంది. చెల్లెలు పెళ్ళీ జరిగిపోతుంది

రాఘవయ్యకు అర్థం కాలేదు

ఆస్తి.. ఆస్తిలో వాటాలు ...

కొయ్య బొమ్మలు

అసలు ఆస్తంటూ ఏముంది కొడుకులకివ్వడానికి?

అదే అడిగాడు రాఘవయ్య.

భద్రం తల వంచుకునే ఆ ఆస్తి ఏమిటో చెప్పాడు.


కొయ్యబారిపోయాడు రాఘవయ్య.

ఆ సమయంలో తండ్రి గుండెలు ఎంతగా రోదించాయో ఆ కొడుకులకేం తెలుసు. కళ్ళలోంచి రాలిన కన్నీటి చుక్కలు గుండె కార్చిన రక్తపు చుక్కల వాళ్ళకు తెలుసా...

స్నేహితురాలింటికని బయటకు వెళ్ళి అప్పుడే లోపలకు వచ్చిన పరిమళకు తెలియదు జరిగిన భాగోతమంతా.

పుష్పాల ముగ్గు

కుమారి పి. విజయభారతి



పరిమళ రావడంతో అందరూ మామూలు స్థితికి వచ్చారు

ఏ విషయమూ పెళ్ళయ్యే వరకు పరిమళకు తెలియకూడదని అందరూ అనుకున్నారు

* * *

పరిమళ పెళ్ళి వైభవంగా జరిగిపోయింది.

అన్నయ్యలు .. వదినలు చేస్తున్న హడావిడికి పరిమళ వీళ్ళు ఎంత మంచి వాళ్ళు .. అనుకుంది

రాఘవయ్య మాత్రం నిర్లిప్తంగా ఉన్నాడు.

పరిమళ అత్తవారింటికి వెళుతున్నప్పుడు మాత్రం రాఘవయ్య దుఃఖాన్ని ఆపుకోలేకపోయాడు కూతురును గుండెలకత్తుకుని "తల్లీ . నిన్ను మళ్ళీ చూస్తానా " అని పసి పిల్ల వాడిలా ఏడ్చేసాడు

పరిమళ కూడా దుఃఖాన్ని ఆపుకోలేకపోయింది

* * *

పరిమళ అత్తవారింటికి వెళ్ళిపోయింది

కొడుకులు ప్రయాణానికి సిద్ధమవుతున్నారు

రాఘవయ్య శూన్యంలోకి చూస్తూ కూర్చున్నాడు

ఇంతలో ఇద్దరు వ్యక్తులు రాఘవయ్య దగ్గరకు వచ్చారు. వారు వచ్చిన పని చెప్పారు

నలుగురు కొడుకులు తలల వంచారు

తండ్రి ముఖంలోకి చూడ్డానికి వాళ్ళకు ధైర్యం చాలడం లేదు

రాఘవయ్య ఆ వచ్చిన వ్యక్తుల చేతుల్లోని కాగితాలను తీసుకుని సంతకం పెట్టి ఇల్లంతా ఒకసారి కలయచూసి కొడుకులను చూసి, భుజాన కండువాను సరి చేసుకుని రెండడుగులు వేసాడు

"నాన్నగారూ.... మీరు మాతో పాటు రావాలి .. మా దగ్గరే ఉండాలి" సుందరం మాటలకు వెనక్కు తిరిగాడు రాఘవయ్య

'సుందరం నేను ఎవరిని? మీతో ఎందుకు ఉండాలి? చిన్నప్పుడే తల్లి దండ్రులను పోగొట్టు-కుని ఓ మంచి మనిషి ఆదరణ, ఆప్యాయతల వలన పెరిగాను ఆ మంచి మనిషికున్న బంగారం లాంటి అమ్మాయి అన్నపూర్ణ నన్ను ఓ మనిషిగా తీర్చి దిద్దేందుకు తన మనసునిచ్చి నా మనసులోని మమతగా వెలుగొందాలని కలలు కని ప్రేమించింది ఆ మంచి మనిషి ఎవరో తెలుసా అన్నపూర్ణ తండ్రి అన్నపూర్ణ మీ అమ్మ నన్ను చదివించి, ఉద్యోగస్తుణ్ణి చేసి ఇంటల్లుడిగా స్వీకరించాడు. ఎక్కడో పుట్టి ఏ దిక్కుమాలిన చావో చావల్సిన-వాడిని ఉన్నత శిఖరం పైకి ఎక్కాను. నాది అనుకునేవి నాకు దక్కాయి ఆ ఇంటిలో మా సంసారం మొద-లయింది నాలుగు గదులు, వంటిల్లూ వరండా ఇంతెందుకు మనకు అంటే మనకు నలుగు-రబ్బాయిలు పుడితే ఆ నలుగురూ ఆ గదుల్లో పిల్లా పాపలతో తిరగుతూంటే అప్పుడు మనకిది స్వర్గంలా ఉంటుంది" అనేది మీ అమ్మ ఆ స్వర్గం చూడ-కుండానే పై స్వర్గంకు వెళ్ళిపోయింది

మీ అమ్మ కలలు కన్న స్వర్గాన్ని కళ్లారా చూడ్డానికి నేను బ్రతికున్నాను అందుకే స్వర్గంలాంటి ఈ ఇంటిని భద్రంగా చూసుకుంటూ వస్తున్నాను.

మీ చదువులకు ఎంతో అప్పు చేసాను ఈ విషయాలేవీ మీకు తెలియకూడదనుకున్నాను మిమ్మల్ని చదివించడం నా బాధ్యత. కానీ మీరీ రోజు ఒక్కగానొక్క చెల్లెలు పెళ్ళికి అప్పు చేయడానికి మీరు భయపడి తప్పించుకున్నారు

ఆస్తి పంచమన్నారు .

ఈ ఇల్లే ఆస్తి దాన్ని అమ్మి మీ వాటాల డబ్బు తమ వంతు పెళ్ళి ఖర్చులకు సరిపెట్టుకోమన్నారు మిగిలిన డబ్బుతో అప్పులు తీర్చెయ్యమన్నారు.

ఇలా జరుగుతుందని, ఈ స్వర్గంలో మీరంతా పిల్లా పాపలతో తిరుగుతారని భ్రమ పడి ఆశలు పెంచుకుని బ్రతుకుతున్నందుకు మీరిలా శిక్షిస్తారని ముందుగా ఊహించలేకపోయాను అందుకే ఈ ఇంటి మీద ఒక్క అప్పు కూడా చేయలేదు.

ఒక్కగానొక్క కూతురు పెళ్ళికి, ఎంతో ఉన్నతంగా ఊహించుకున్న కొడుకులు ఆలోచనలకు తల వంచి, తండ్రిగా మీకివ్వవలసిన ఈ చివరి ఆస్తిని ఇలా అమ్మి రోడ్డు మీద నిలబడ్డాను

రోడ్డు మీద నిలబడి అమ్మా ఆకలి అని అరిచే నా పుట్టుక జ్ఞాపకం వస్తుంది. ఆ రోజులు నా జీవితంలో మరి రావని, నాకు నలుగురు కొడుకు-లున్నారని గర్వించాను కానీ ఎవరికి ఎవరు? చివరికి ఎవరు? ఈ ప్రపంచంలోకి ఎలా ఒంటరిగా అడుగు-పెట్టానో, అలాగే ఏకాకిగా శూన్యంలోకి వెళ్ళిపోతాను . తర తరాల్నుగా వస్తున్న పెద్దలు నానుడి ఇది మధ్య మీరు వచ్చారు వచ్చినందుకు నా బాధ్యత సక్ర-



మంగా నిర్వర్తించాను. నా పని అయిపోయింది.

కొడుకులుగా మీ బాధ్యత ఏమిటో మీకు తెలుసా. ఇంత జరిగినతర్వాత అది మికెందుకు గుర్తుకు వస్తుంది ఎందుకు గుర్తుండాలి?

ఒంటరిగా ఈ స్వర్గంలోకి అడుగుపెట్టాను ఒంటరిగా బయటకు వెళ్ళిపోతున్నాను ఎక్కడ, నుండి వచ్చానో అక్కడకు.

రాఘవయ్య మీ తండ్రి కాడని బ్రతకండి .

మీ విధి నిర్వహణకై మీరు పుట్టారని భావించి మీ బ్రతుకు గడపండి


ఈ ఇల్లు, ఈ తండ్రి మీకు అవసరం లేకపోయినా ఓ చెల్లెలు మీకుందని గుర్తుంచుకోండి"

అని రాఘవయ్య కొడుకులు చూస్తుండగానే గబ గబ బయటకు వెళ్ళిపోయాడు . కనమరుగయ్యాడు

కొడుకులు ..

కొయ్య బొమ్మలు. .

గుండె లేని రాతి బండలు . అలా చూస్తుండి-పోయారు



మనూచిత టెర్రర్ లో

శ్రీ సత్యా వారి చిత్రంలో పౌరుషవంతుడు

డి ఎస్ పి (రంగనాద్)కు సెల్యూట్‌చేసి సెలవు తీసుకుని వస్తున్న రాజేంద్ర (బాలకృష్ణ)ను మెట్ల దగ్గర రక్కున డీకొంది లత (ఊర్వశి) పొరబాటు ఎవరిదని ఉడిగింది

నన్ను నువ్వు అని -పిలవడం బాగోలేదు అన్నాడు రాజేంద్ర

సర్లేవయ్యా' నేనెవరో తెలుసా? మీ డీ ఎస్పీగారి చెల్లెల్ని అంటూ హేండ్‌బాగ్ లోంచి నోటు తీసి చూడు ఈ పిప్టీ రుపీస్ తీసుకెళ్ళి హెగ్గిన్‌బాదమ్స్‌లో లవ్ బర్డ్స్ అనే పుస్తకం ఉంటుంది తీసుకురా' అంది లత

సారీ

ఎం? నీ డబ్బులోనే తీసుకొస్తావా?

నేను ప్రభుత్వ సేవకుడ్ని మీ అంతరంగిక సేవకుడ్ని కాదు

నాతో పెట్టుకుంటే ఎమవుతుందో తెలుసా?

కొమ్ములు తిరిగిన రౌడీలతోనే పెట్టుకునే వాడ్ని వాలుజడ వేసుకున్న మీతో పెట్టుకుంటే నాకేం అవుతుంది? చూడండి నాకే కాదు ఇంకెవ్వరికీ ఎప్పుడూ ఇలా పనులు చెప్పకండి పరువు పోతుంది – మీది కాదు మీ అన్నయ్యది అంటూ రాజేంద్ర వడివడిగా వెళ్ళిపోయాడు

లత ముందు నివ్వెరపోయినా ఆ తర్వాత లోలోన ఎంతో సంతసించింది

పరుచూరి సోదరులు రచించి దర్శకత్వం నెరపే శ్రీ సత్యచిత్ర వారి తాజా చిత్రానికి సత్యనారాయణ సూర్యనారాయణ నిర్మాతలు

తాతినేని ప్రసాద్ దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన శ్రీవల్లి ప్రొడక్షన్స్ "ఆత్మబలం" జనవరి విడుదల

హిందీ హిట్ చిత్రం కర్జ్ ఆదారంగా ఆబాలగోపాలాన్ని పదేపదే ఆకర్షించే రీతిలో రూపొందించాం అన్నారు తాతినేని ప్రసాద్ ఈయన



సినిమా

దర్శకత్వం నెఱపిన పై చిత్రంలో జానుప్రియ సత్యనారాయణ శరత్‌బాబు దీప హరిప్రసాద్ మిక్కిలినేని అంజలీ దేవి ముఖ్య తారాగణం గణేశ్‌పాత్రో వేటూరి కావ్యశ్రీ కె ఎల్ దర్ చక్రవర్తి నవకాంత్ కె సత్యం శివశంకర్ తాండవ కృష్ణ గూనా నాగేంద్రప్రసాద్ బి నాగేశ్వరరావు, ఎ నాగేశ్వరరావు తెర వెనుక కృషి చేశారు జనవరి మొదటి వారంలో విడుదల చేయదలచినట్లు నిర్మాతలు కె ముత్యాలరావు జె ఎం నాయుడు తెలిపారు

"లింగడు- రామలింగడు" చిత్రం "డేంజర్ లైట్"గా జనవరిలో విడుదల

చిత్రం చూసి చాలా మంది డేంజర్ లైట్ అనే పేరు అనువుగా ఉందని సూచించారు మేమూ ఏకీబవించాం క్రయిమ్ సస్పెన్స్ హాస్యం సెంటిమెంట్ కదా గమనంగల వెరైటీ చిత్రమిది అన్నారు పింజల బాస్కరరావు ఈయన కద మాటలు

కొత్త కథానాయి



సంక్రాంతి పండుగకూ నాకూ ఏదో అనిర్వచనీయమైన అవినాభావ సంబంధం ఉన్నట్టుగా భావిస్తాను. ప్రతీ సంవత్సరం నాకు సంక్రాంతి పండుగనాడు ఏదో ఒక మంచి జరుగుతూనే ఉన్నది.

బాల నటిగా ఉన్నప్పుడు నాకు వచ్చిన అవార్డులన్నీ సంక్రాంతి పండుగలనాడే. తొలిసారిగా మలయాళం చిత్రంలో బుక్ అయింది కూడా సంక్రాంతినాడే. అలానే నేను తొలిసారిగా నాయికగా విఠలాచార్యగారి 'నవమోహిని'లో బుక్ అయింది కూడా సంక్రాంతినాడే.


అలాగే ఈ సంక్రాంతి సమయంలో మలయాళంలో విడుదలైన "ఒరు పైంగిళి కథ" (ఒక చిలుక కథ) సూపర్ హిట్ అయింది. ఆ చిత్ర దర్శక నిర్మాత, హీరో శ్రీ బాలచంద్రమేనన్ మలయాళంలో సూపర్‌స్టార్.

ఈ సంక్రాంతినాడు కొత్తగా ఒక తెలుగు చిత్రంలో నాయికగా బుక్ అయ్యాను. ఈ ఏడంతా తెలుగు సినిమా రంగంలో కూడ బిజీగా ఉండేలా అందరూ ఆశీర్వదిస్తారని ఆశిస్తూ, అందరికీ ఈ సంక్రాంతి శుభ సమయాన హృదయపూర్వకాభి వందనాలు అందజేస్తున్నాను.

(జి.వి.జి.)

విశేషాలు

-జి. వి. జి.



చెత కలువబాల వెంత కలువదామ వేతి సుమ పరిమళమాఘ్రాణించువేళ సర్వసంగ పరిత్యాగికైనా తప్పదు తర యిత్సం అం డి వ్వకనె చెప్తుతున్న రాజీవ్‌కపూర్ (ఫోటో రవి చందర్)

దర్శకత్వంలో విజయలక్ష్మీ క్రియేషన్స్ సమర్పణలో శ్రీ బాలక్ష్మీ కంబైన్స్ నిర్మించిన డేంజర్ లైట్ చిత్రం జనవరి విడుదల పి సముద్రాల సంగీతం కోటి లింగం, ఛాయ రంగారావు శిల్పం ఎస్ ఆర్ ఖాజా కూర్పు హనుంత్ నృత్యాలు కమలాకర్ ప్రొడక్షన్స్ వీరారెడ్డి నిర్మాణతతో డి ఆర్ రాజగోపాల్ అశ్వత్థ నారాయణ లక్ష్మీ నారాయణ ఎ ఎన్ సత్య-నారాయణ నిర్మాతలు తారాగణం వెంకటేశ్ గణేశ్ దొరై జగన్ నరసింహరాజు సిలోన్ మనోహర్ జయమాలిని రమణమూర్తి వేజెళ్ళ రాజేశ్వరి కల్పనారాయ్ కె పి లక్ష్మి ఎన్ ఎన్ రెడ్డి రాజు రామమోహన్

"టెర్రర్"లో పిరికిపంద

చాకిరేవు మాట సర్దుకుని పారిపోసాగిన తిప్పయ్య (రాళ్ళపల్లి) వెంటబడింది తిమ్మమ్మ అనూరాద) ఓ తిప్పయ్య మావో! యేంటట్టా పారిపో తున్నావ్? అంటూ పట్టుకుంది

పోట్లగిత్తను చూసినా పడుచు పిల్లను చూసినా నాకు గుండె దడే! అన్నాడు తిప్పయ్య రొప్పుతూ రోజుతూ

నిన్ను చూస్తావుంటే నాకూ గుండె దడగానే ఉంటాది నీ కొప్పుముడి దిప్పముఖం చుప్పనాతి ముఖాలకు దక్కుతుందేమోనని ఒకటే బెంగగా వుంది

నన్నొదిలిపెట్టవే నేను పెళ్ళి చేసుకోను

నేను మంగమ్మ మనమరాలిని ఈ సాకిరేవు మీద పెమాణకం చేసి చెబుతున్నాను నీచేత తాలి కట్టించుకుంటాను నీతోనే కాపరం చేస్తాను

అళ్ళుందరూ నన్నే చూత్తున్నారో అంటూ చివా లున పట్టు విడిపించుకుని పరుగు లంకించు కున్నాడు తిప్పయ్య

యీడేం మొగాడే! యేలుకోరా మొగడా అంటే పారిపోతాడు తూ! అంటూ కుప్పలా కూలబడి పోయింది తిప్పమ్మ

మోహన్‌గాంధి దర్శకత్వంలో సిహెచ్ నరసింహా రావు నిర్మించే పద్మజ పిక్చర్స్ టెర్రర్ చిత్రం తుది మెరుగులు దిద్దుకుంటోంది

క కుమారి రోహిణి

క కుమారి రోహిణి



"ఆడపిల్లలే నయం' త్వరలో విడుదల

వేజెళ్ల సత్యనారాయణ దర్శకత్వంలో జయసుద నటించిన మొదటి చిత్రం డబ్బింగ్ రీరికార్డింగ్ మిక్సింగ్ అంతా కూడా పూర్తయిపోయింది త్వర-లోనే రిలీజ్ అన్నారు డి మరిడేశ్వరరావు ఈయన వేజెళ్ల కద స్క్రీన్‌ప్లే దర్శకత్వంలో నిర్మించిన పై చిత్రంలో చంద్రమోహన్ రాజేంద్రప్రసాద్ వేలు సాక్షి రంగారావు పి ఎల్ నారాయణ రావూకొండల రావు చిట్టిబాబు రాజ్యలక్ష్మి శ్రీలక్ష్మి రాజేశ్వరి డబ్బింగ్ జానకి బిందు మాదవి సి హెచ్ కృష్ణ మూర్తి బీమరాజుతో పాటు వేజెళ్ల తనయుడు మురళీకృష్ణ మరో ప్రదానపాత్రదారి మాటలు పాటలను డాక్టర్ నెల్లుట్ల రాశారు చక్రవర్తి సంగీతం ఆర్ కె రాజు చాయ ప్రకాశరావు శిల్పం రాజు నృత్యాలు నాయని మహేశ్వరరావు కూర్పుతో ఎన్ ఎన్ అశోక్‌కుమార్ నిర్వహణ బాధ్యతలు వహించారు

(61 వపేజీ చూడండి)



కారుమబ్బుల్లో కాంతిరేఖ కాశీనాథుని విశ్వనాథ్

"ంఖారావం ఆ తర్వాత కర్పూరహారతి మంటానాదం

బ్రహ్మజ్ఞానానికి సంకేతమైన విశాలమైన నుదుటి మీద విభూతిరేఖలు హృదయ నైర్మల్యాన్ని ప్రతిబింబించే స్వచ్ఛమైన మందహాసంతో పూజ గదిలోంచి వచ్చారు డైరెక్టరు కె విశ్వనాద్

చాలా సేపైందా వచ్చి? ఊరకరారు పాత్రికేయులు అన్నారు తన సహజ హాస్యధోరణిలో

ఆయనకు ఇంటర్వ్యూలన్నా పబ్లిసిటీ అన్నా ఆమడ దూరం అన్న విషయం చాలా మందికి తెలుసు అసలు ఆయన రూపొందించే చిత్రాలే దర్శకునిగా ఆయన ఔన్నత్యాన్ని గురించి చాటుతున్నాయి కదా? అయినా ఆయన అసంఖ్యాక అభిమానులకు ఆయన గురించి ఎంతో తెలుసుకోవాలనుంటుంది అంచేత లోకాభి రామాయణంతో ప్రారంభించక తప్పింది కాదు మా ఇష్టాగోష్ఠిని

విశ్వం మితభాషి కాదు అమితభాషి అంతకన్నా కాదు కాని హితభాషి అసలాయనతో ఓ పది నిమిషాలు మాట్లాడితే చాలు– ఆయన ఎంత మేధావో నిర్ణయించుకోడానికి

కొన్ని పువ్వులు పుట్టగానే పరిమళిస్తాయి మరికొన్ని కొంత సేపటికిగాని పరిమళించవు విశ్వం రెండో రకం పువ్వు చిన్నప్పుడు అందరు విద్యార్థుల్లాగే సినిమాలు నాటకాలు చూసేవారే గాని వాటిపట్ల ఏ మాత్రం ఉత్సాహం ఉండేది కాదు అయితే శాంతారాం సినిమాలు మాత్రం ఆయన్ని ఆలోచింప జేసేవి శాంతారాం సినిమాల్లో ఏదో ఉంటుందని ఆ ఇది చాలా గొప్పదనీ విశ్వం విశ్వసించేవారు ఇకపోతే– తన చెల్లెళ్ళూ మేనమామలూ సంగీత సాధన చేశారు గనుక తను వీణో సితారో నేర్చుకోవాలనుకున్నారు గాని ఆ కోరిక కోరికగానే మిగిలిపోయింది

విశ్వం తండ్రి సుబ్రహ్మణ్యంగారు విజయవాడలో వాహినీ పంపిణీ శాఖలో చాలా కాలం పని చేశారు విశ్వానికి విజయవాడలో హైస్కూలు గుంటూరులో కాలేజి విద్యాభ్యాసం సాగింది 1948లో బి ఎస్ సి పట్టా పుచ్చుకున్నారు కాగితాల మీద దర్జాగా సంతకాలు పెట్టే ఏ పెద్ద ఉద్యోగంలోనైనా చేరాలనుకున్నారు అందుకు ప్రయత్నించసాగారు కూడా ఇంతలో నిర్మాణం పూర్తయిన వాహినీ స్టూడియోలోకి విద్యాధికులైన యువకులను స్వర్గీయ బి ఎన్ రెడ్డిగారు తీసుకుంటున్నారనీ అక్కడ చేరితే మంచిదనీ విశ్వం మేనమామగారు సూచించారు

1949లో వాహినీ స్టూడియో శబ్దగ్రాహక శాఖలో సహాయకుడుగా చేరారు విశ్వం సాధారణంగా సౌండ్ రికార్డిస్టులు చెవులకు హెడ్ ఫోన్‌లు తొక్కేసుకుని తమపాటికి తాము మౌనంగా రికార్డింగ్‌లు జరుపుతూంటారు కాని విశ్వం మాత్రం సెట్‌లో టేక్ ముందు కెమెరామన్ లైటింగ్ చేసుకోవడం నటీనటులు రిహార్సల్స్ చేసుకోవడం– అన్నీ శ్రద్ధగా గమనించేవారు అలా సినిమా టెక్నిక్ తత్సంబంధమైన విషయాలు క్రమ క్రమంగా తెలుసుకోసాగారు మూడేళ్ల తర్వాత రికార్డిస్ట్ అయి తొలుత తాయ్ ఉళ్ళం అనే తమిళ చిత్రానికి మాటలు రికార్డ్ చేశారు దరిమిలా బంగారుపాప తోడికోడళ్ళు మాంగల్యబలం ఇద్దరు మిత్రులు వగైరా అరడజను చిత్రాలకు పైగా ధ్వని ముద్రణ చేశారు అప్పుడు చాలామంది పెద్దలు పరిచయమవుతూ వచ్చారు

ఆ రోజుల్లో ఎవరు ఎలాంటి సలహా ఇచ్చినా– నిర్మాతలుగాని దర్శకులుగాని స్పోర్టివ్‌గా తీసుకునేవారు రికార్డింగ్ సమయాలలో విశ్వం కాస్త నోరు మెదిపి అప్పుడప్పుడు తనకు తోచిన సలహాలేవో ఇస్తూండేవారు వాటిల్లో కొన్ని అవును సుమా అనిపించేట్టుగా ఉండేవి అలా విశ్వంలో నిబిడీకృతమైన కళాభిజ్ఞతను గుర్తించిన వారిలో శ్రీ చుక్కపాటి మధుసూదనరావు డైరెక్టరు స్వర్గీయ ఆదుర్తి సుబ్బారావు ముఖ్యులు తత్ఫలితంగా అన్నపూర్ణ పిక్చర్స్ సంస్థలో దర్శకత్వ శాఖలో విశ్వంకు సహకార దర్శకుడిగా అవకాశం లభించింది శబ్ద గ్రాహకునిగా సాధించేది ఏముంటుంది? సృజనాత్మక శాఖలో పని చేస్తే ఏదో చేశామనే తృప్తి అయినా మిగుల్తుంది కదా? అనే అభిప్రాయంతో ఆ ప్రముఖ సంస్థలో చేరిన విశ్వం వెలుగు నీడలు ఇద్దరు మిత్రులు చదువుకున్న

కళాకారుల హావభావాల పరిపక్వత కోసం కృషి చేసే కళాతపస్వి



అందమైన కథలకు మానవత్వ విలువలను జోడించే మేధావి డైరెక్టర్ కె విశ్వనాథ్




అమ్మాయిలు డాక్టర్ చక్రవర్తి చిత్రాలకు పని చేశారు ఆ తర్వాత ఆదుర్తి వద్ద మూగ మనసులు దాగుడు మూతలు తేనె మనసులు చిత్రాలకు కూడా సరదాగా పని చేశారు విశ్వం అయితే మూగ మనసులు చిత్రానికి సెకెండ్ యూనిట్ డైరెక్టర్‌గా ఆదుర్తి ఒక హోదాను విశ్వంకు కల్పించారు తేనె మనసులు చిత్రానికి సంభాషణా రచయితగా సహదర్శకుడుగా మరో మెట్టు ఎక్కారు

ఆత్మగౌరవం చిత్రానికి అన్నపూర్ణవారు విశ్వంను తొలి సారిగా డైరెక్టరుగా చేశారు కలిసొచ్చిన అదృష్టం చిత్రానికి కూడా విశ్వం దర్శకత్వంతో పాటు కథ సంభాషణలు సమకూర్చారు ఇంకా ప్రైవేట్ మాస్టారు ఉండమ్మా బొట్టు పెడతా నిండు హృదయాలు నిండు దంపతులు చిన్న నాటి స్నేహితులు చెల్లెలి కాపురం కాలం మారింది శారద అమ్మమాట నేరమూ-శిక్షా మాంగల్యానికి మరో ముడి నిండు హృదయాలు నిండు దంపతులు ఓ సీత కద శుభోదయం శంకరాభరణం సిరిసిరిమువ్వ సప్తపది శుభలేఖ సాగర సంగమం జననీ జన్మ భూమి మొదలైన తెలుగు కొన్ని హిందీ చిత్రాలూ విశ్వం శ్రద్ధా భక్తులకూ శక్తి సామర్థ్యాలకూ నిదర్శనంగా నిలబడ్డాయి వీటిలో కొన్ని చిత్రాలకు ఆశించినంత ఆదాయం లభించక పోయినా-మహోత్కృష్టమైన చిత్రాలను నిర్మించామన్న సంతృప్తి నిర్మాతలకు దక్కింది

తను దర్శకత్వం వహించే ఏ చిత్రమైనా తనదేనని ఆ చిత్రానికి సంబంధించిన ప్రతి విభాగంలో జరిగే తప్పొప్పులకు ఒకరు అన్నా-అనకపోయినా తానే బాధ్యుడన్న భావంతో అహరహమూ శ్రమిస్తారు విశ్వం ప్రతి ఫ్రేమ్‌లోనూ కనిపిస్తారాయన అలాగే ప్రతి పాటలోనూ ప్రతి మాటలోనూ కూడా వినిపిస్తారాయన అందమైన కథలకు మానవత్వ విలువలను జోడించే మేధావి అని విదేశాలలో కూడా కీర్తింపబడ్డారు విశ్వం

దర్శకునిగా ఒక గొప్ప హోదా ఉన్నప్పటికీ ఆయన అతి సామాన్యంగా ఉంటూ తన బాధ్యతల గురించే ఎక్కువగా పట్టించుకుంటారు గాని తన అధికారాలను అవకాశం ఉన్న చోట కూడా ఏమాత్రం చలాయించరు సాహిత్య సంగీత రచన- తదితర సాంకేతిక విభాగాలకు ఎంత సన్నిహితులో తనకు అనవసరమనుకున్న చిత్ర నిర్మాణ కార్యక్రమానికి అంత దూరంగా ఉంటారు తనకు సంబంధించని విషయాలలో ఏమాత్రం జోక్యం కల్పించుకోరు అలాగే నటీ నటుల ఎంపికలలోను ఇతర ముఖ్యమైన నిర్ణయాలలోను ఆయన్ని అడిగితే ఏవైనా సలహాలు ఇస్తారేమో గాని డిక్టేటర్‌షిప్‌ను అవలంబించరు ఇది బహుశా కొద్దిమంది దర్శకులకే సాధ్య



ప్రతీ ఫ్రేమ్‌లో కనిపిస్తారు విశ్వం- అలాగే ప్రతీ పాటలో, ప్రతీ మాటలో వినిపిస్తారు


మేమో! తను పని చేసే ప్రతి యూనిట్‌లోని చిన్నా పెద్దా అందరితోనూ ఏమాత్రం పాల్స్ ప్రెస్టేజ్ లేకుండా ఎంతో ఆత్మీయంగా కలసి పోతారు సాంకేతిక నిపుణులు కళాకారులతో అనన్య సామాన్యమైన సాన్నిహిత్యం ఎర్పరచుకుంటారు

హిందీ చిత్ర నిర్మాతలు కళాకారులు సైతం ఈయనపట్ల ఎంతో గౌరవాభిమానాలు చూపుతారు ప్రస్తుతం హిందీలో శంకరా భరణం ఓ సీత కద వగైరా చిత్రాలు డైరెక్ట్ చేస్తున్నారు తెలుగులో పూర్ణోదయా మూవీస్ ఏడిద నాగేశ్వరరావు త్వరలో ప్రారంభించే చిత్రానికి సిరి సిరి మువ్వ నిర్మాతల తాజా చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు

మంచి మనుషు లుంటారు మంచి దర్శకు లుంటారు ఆ ఇద్దరి మేలు కలయిక కె విశ్వనాధ్

(జి వి. జి)


ప్రముఖ విద్వాంసురాలు శ్రీమతి ఎం ఎస్ సుబ్బలక్ష్మి అభినందనలు అందుకుంటున్న శంకరాభరణం స్రష్ట




మీనలోచనల
అలోచనలకు ఉత్తేజాలు
ఆప్కో కాటన్ చీరలు
ఆప్కో
చేనేతలు
అందుకోండి 20% పండుగ రిబేట్
ఆప్కోలో ఏ చీర కట్టినా
అందమే ఉట్టిపడుతుంది.
ఎగసిపడే ఆశల గుట్టంతా
కంటి చూపు బయట పెడుతుంది.
అలవికాని ఆశలకు
మల్లెపూల బాసలకు
సంకేతాలు ఆప్కో కాటన్ చీరలు
APSHWCSL
దీ ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్
హైదరాబాద్-500 029
kiron/apco/84 g10

3-డి వర్ణచిత్రం చిన్నారి చేతన

అస్థిపంజరం గాలిలో నృత్యం చేయడం నలుగురు బాలలు గోడ మీదుగా పై కప్పు వరకు ఇటు అటు నడుస్తూ పాడడం ఆ బాలలే కూర్చున్న రిక్షా తొక్కే మనిషి లేని సైకిల్ రిక్షా పబ్లిక్ రోడ్ల మీద ఓ కారుతో పోటీ పడి అతి వేగంగా వెళ్ళడం లాంటి సన్నివేశాలు ఓ అందాల నర్తకి విసిరే రిబ్బన్ ఓ అబ్బాయి తింటున్న ఐస్‌క్రీమ్ ఒక బార్‌లోని మద్యం సీసాలు స్టంట్ సీన్‌లలో విసిరే ఆయుధాలులాంటివి సరాసరి ప్రేక్షకుల మీదికి దూసుకు వచ్చేలా భ్రమింపజేసే దృశ్యాలు అపూర్వమైన అనుభూతులను కలిగించే మన దేశంలో తయారైన తొలి 3-డి చిత్రం చిన్నారి చేతన ను స్క్రీన్ ఫైనాన్స్ ప్రయివేట్ లిమిటెడ్‌వారు అతి త్వరలో మన రాష్ట్రంలో విడుదల చేస్తున్నారు మలయాళంలో తొలి సినిమా స్కోప్ తాచోళి అంబు చిత్రాన్ని తొలి 70 ఎం ఎం పడైయోట్టమ్ చిత్రాన్ని నిర్మించిన అప్పచ్చన్ కుమారుడు జీజో అద్భుతంగా దర్శకత్వం నెఱపిన ఫై చిత్రం కేరళ తమిళనాడులో విడుదలై థియేటర్లలో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో ప్రదర్శింపబడుతోంది ఈ చిత్రాన్ని రూపొందించడానికి ముందు జిజో హాలివుడ్ వెళ్ళి మూడేళ్ళపాటు ఈ నూతన ప్రక్రియలో విశేషమైన అనుభవం గడించారు సిల్వర్ మెటాలిక్ పెయింట్ పూసిన వెండి తెర మీద ప్రత్యేకమైన లెన్స్ ద్వారా ప్రొజెక్టర్ల నుంచి ప్రదర్శింపబడే ఈ చిత్రాన్ని చూడడానికి ప్రేక్షకులకు పోలరైజ్డ్ జెలటిన్ కళ్ళజోళ్ళు ఇస్తారు మాంత్రికుడుగా కొట్టార్కర చిన్నారి చేతన అతని నేస్తాలుగా నలుగురు బాలలు మహాద్భుతంగా నటించిన నవోదయా సమర్పించే ఈ విశిష్టమైన చిత్రానికి రాజశ్రీ రచన ఇళయరాజా సంగీతం అశోక్ కుమార్ చాయ టి ఆర్ శేఖర్ కూర్పు విశేషాకర్షణలు పిన్నలను పెద్దలను ఒక కాల్పనిక జగత్తులో విహరింపజేసే మహత్తరమైన 3-డి చిత్రం చిన్నారి చేతన ఈ చిత్రం హిందీ వెర్షన్ హైదరాబాద్‌లో సంచలనం సృష్టించింది



1984 లో విడుదలైన తెలుగు చిత్రాలు

చిత్రం	దర్శకుడు	సంగీత దర్శకుడు
కోటీశ్వరుడు	కొమ్మినేని	చక్రవర్తి
సర్దార్	నందం హరిశ్చంద్రరావు	చక్రవర్తి
యుద్ధం	దాసరి నారాయణరావు	చక్రవర్తి
ఇద్దరు దొంగలు	కె రాఘవేంద్రరావు	చక్రవర్తి
పద్మవ్యూహం	జి సి శేఖర్	సత్యం
రంగుల కల	నరసింగరావు	జనార్ధన్-నరసింగరావు
నటన	గురుదేవ్	పురుషోత్తం
తాండవ కృష్ణుడు	పి చంద్రశేఖరరెడ్డి	చక్రవర్తి
రచయిత్రి	భానుమతి	[illegible]
ఊహాసుందరి	అనిల్‌కుమార్	చక్రవర్తి
బావామరదళ్ళు	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
దోపిడి దొంగలు	ఎస్ ఎ చంద్రశేఖర్	సత్యం
పుణ్యంకొద్దీ పురుషుడు	కట్టా సుబ్బారావు	సత్యం
సంతానం	త్రిపురనేని వరప్రసాద్	జె వి రాఘవులు
ఈ కాలం కథ	రాజాశ్రీధర్	సత్యం
అల్లుళ్ళొస్తున్నారు	కె వాసు	కె వి మహదేవన్
రక్తసంబంధం	విజయనిర్మల	చక్రవర్తి
బాబులుగాడి దెబ్బ	కె వాసు	జె వి రాఘవులు
గూండా	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
శ్రీవారికి ప్రేమలేఖ	జంధ్యాల	రమేష్‌నాయుడు
అపరాధి	పి సాంబశివరావు	జె వి రాఘవులు
వీరభద్రుడు	పిని సెట్టి రవిరాజ్	ఇళయరాజా
జగన్	దాసరి నారాయణరావు	చక్రవర్తి
ఈ చదువులు మాకొద్దు	వేజెళ్ళ సత్యనారాయణ	చక్రవర్తి
ప్రళయసింహం	పి చంద్రశేఖరరెడ్డి	రాజ్‌కోటి
హీరో	విజయబాపినీడు	కృష్ణ-చక్ర
నాగభైరవ	కె ఎస్ రెడ్డి	చక్రవర్తి
అనుబంధం	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
పులిజూదం	పి చంద్రశేఖరరెడ్డి	కె వి మహదేవన్
జడగంటలు	కె ఎస్ రామిరెడ్డి	పుహళేంది
దేవాంతకుడు	ఎస్ ఎ చంద్రశేఖర్	జె వి రాఘవులు
నిర్దోషి	రాజాచంద్ర	చక్రవర్తి
ఆనందభైరవి	జంధ్యాల	రమేష్‌నాయుడు
కొండవీటినాగులు	రాజశేఖర్	చక్రవర్తి
ముఖ్యమంత్రి	విజయనిర్మల	చక్రవర్తి
సితార	వంశీ	ఇళయరాజా
సుందరి-సుబ్బారావు	రేలంగి నరసింహారావు	సత్యం
జేమ్స్‌బాండ్-999	పి చంద్రశేఖరరెడ్డి	రాజ్‌కోటి
కోడెత్రాచు	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
రైలు దోపిడి	కె ఎస్ రెడ్డి	రాజ్-కోటి
ఎస్ పి భయంకర్	వి బి రాజేంద్రప్రసాద్	కె వి మహదేవన్
రోజులు మారాయి	వేజెళ్ళ సత్యనారాయణ	శివాజీరాజా
సీతాలు	దుర్గా నాగేశ్వరరావు	ఎం ఎస్ విశ్వనాదన్
బొబ్బిలి బ్రహ్మన్న	కె రాఘవేంద్రరావు	చక్రవర్తి
కాయ్ రాజా కాయ్	పరుచూరి సోదరులు	చక్రవర్తి
సాహసమే జీవితం	భారతీవాసు	ఇళయరాజా
[illegible]కులకు సవాల్	కె ఎస్ ఆర్ దాస్	సత్యం
[illegible]	తాతిన[illegible] పసాద్	చక్రవర్తి
మెరుపుదాడి	ఎన్ రామచంద్రరావు	ఇళయరాజా
మానసవీణ	రేలంగి నరసింహారావు	ఎం ఎస్ విశ్వనాధం
దేవుని రూపాలు	జి రామమోహనరావు	సత్యం
భాగ్యలక్ష్మి	కొమ్మినేని	ఎం ఎస్ విశ్వనాధన్
కిరాయి అల్లుడు	ఎం బాలయ్య	చక్రవర్తి
కురుక్షేత్రంలో సీత	బి వి ప్రసాద్	రమేష్‌నాయుడు
మహానగరంలో		
మాయగాడు	విజయబాపినీడు	సత్యం
సీతమ్మ పెళ్ళి	బాపు	ఎస్ పి బాల-సుబ్రహ్మణ్యం
ఈ తీర్పు ఇల్లాలిది	తాతినేని ప్రసాద్	రాజ్‌కోటి
అదిగో అల్లుదిగో	కోడి రామకృష్ణ	చంద్రశేఖర్
శ్రీమతి కావాలి	జనార్దన్	కృష్ణ-చక్ర
దండయాత్ర	కె బాపయ్య	చక్రవర్తి
తెల్ల గులాబీలు	రేలంగి నరసింహారావు	శంకర్ గణేశ్
డాకూ	వి విద్యాసాగర్‌రెడ్డి	కె వి మహదేవన్
గుడి గంటలు		
మ్రోగాయి	దవళ సత్యం	చక్రవర్తి
బోళాశంకరుడు	దాసరి నారాయణరావు	చంద్రశేఖర్
కుర్ర చేష్టలు	రాజాచంద్ర	సత్యం
జననీ జన్మభూమి	కె విశ్వనాద్	కె వి మహదేవన్

ఇల్లాలు-ప్రియురాలు	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
రారాజు	జి రామమోహనరావు	జె వి రాఘవులు
బంగారు కాపురం	పి చంద్రశేఖరరెడ్డి	జె వి రాఘవులు
చాలెంజ్	ఎ కోదండరామిరెడ్డి	ఇళయరాజా
నవమోహిని	బి విఠలాచార్య	పార్ధ సారది
జనం మనం	మోహన్‌దాస్	టి చలపతిరావు
మేమూ మీలాంటి మనుషులమే	ఫణీంద్ర	కృష్ణప్రసాద్
మిస్టర్ విజయ్	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
ఆడ పులి	కోడి రామకృష్ణ	చక్రవర్తి
మార్చండి మన చట్టాలు	వేజెళ్ళ సత్యనారాయణ	చక్రవర్తి
కొత్త దంపతులు	కె వాసు	చక్రవర్తి
వసంత గీతం	సింగీతం శ్రీనివాసరావు	చక్రవర్తి
సంతోషిమాత వ్రత మహాత్మ్యం	కమలాకర కామేశ్వరరావు	కె వి మహదేవన్
ఉద్దండుడు	పి సాంబశివరావు	కె వి మహదేవన్
ఉగ్రరూపం	ఎం రోసిరాజు	సత్యం
ఆడదాని సవాల్	కె ఎస్ ఆర్ దాస్	చక్రవర్తి
భారతంలో శంఖారావం	బి భాస్కరరావు	జె వి రాఘవులు
బలే రాముడు	కె ఎస్ ఆర్ దాస్	శంకర్ గణేష్
అభిమన్యుడు	దాసరి నారాయణరావు	కె వి మహదేవన్
మంగమ్మగారి మనవడు	కోడిరామకృష్ణ	కె వి మహదేవన్
ఇంటి గుట్టు	కె బాపయ్య	చక్రవర్తి
ఎదురు లేని మొనగాళ్ళు	కె వాసు	సత్యం
రామాయణంలో భాగవతం	తాతినేని ప్రసాద్	చక్రవర్తి
జస్టిస్ చక్రవర్తి	దాసరి నారాయణరావు	రమేష్‌నాయుడు
కంచు కాగడా	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
స్వాతి	క్రాంతి కుమార్	చక్రవర్తి
చదరంగం	బి భాస్కరరావు	జె వి రాఘవులు
నాగు	తాతినేని ప్రసాద్	చక్రవర్తి
రావూ గోపాలరావూ	జంధ్యాల	రమేష్‌నాయుడు
ఘరానా రౌడి	రాజశేఖరరెడ్డి	చంద్రశేఖర్
భార్యామణి	విజయబాపినీడు	ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం
అమ్మాయిలూ ప్రేమించండి	భాగ్యరాజా	ఇళయరాజా
ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు	రాజాచంద్ర	కృష్ణ-చక్ర
పల్నాటి పులి	తాతినేని ప్రసాద్	చక్రవర్తి
కుటుంబ గౌరవం	రాజాచంద్ర	చక్రవర్తి
ముక్కోపి	విజయనిర్మల	చక్రవర్తి
కాంచనగంగ	వి మధుసూదనరావు	చక్రవర్తి
దానవుడు	కోడి రామకృష్ణ	చక్రవర్తి
కలలు కనే కళ్ళు	బాలు	శ్యామ్
అగ్నిగుండం	క్రాంతి కుమార్	చక్రవర్తి
గృహలక్ష్మి	బి భాస్కరరావు	సత్యం
సంగీత సామ్రాట్	సింగీతం శ్రీనివాసరావు	రమేష్‌నాయుడు
రాజమండ్రి రోమియో	కె ప్రసాద్‌రెడ్డి	సత్యం
బ్రహ్మంగారి చరిత్ర	ఎన్ టి రామారావు	సుసర్ల దక్షిణామూర్తి
దొంగలు బాబోయ్ దొంగలు	కె ఎస్ ఆర్ దాస్	సత్యం
యమదూతలు	పి చంద్రశేఖరరెడ్డి	రాజ్ కోటి
రౌడి	ఎ మోహన్‌గాంధి	చక్రవర్తి
కథానాయకుడు	కె మురళీమోహనరావు	చక్రవర్తి
సంపూర్ణ ప్రేమాయణం	ఎన్ బి చక్రవర్తి	చక్రవర్తి
రుస్తుం	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి
మహాసంగ్రామం	ఎ కోదండరామిరెడ్డి	చక్రవర్తి

ఆంధ్రసచిత్రవారపత్రిక

1984 సినిమా బాలట్ పత్రం

1. ఉత్తమ చిత్రం ....

ముగింపు తేదీ : 4-2-'85

2. ఉత్తమ నటుడు ....

3. ఉత్తమ నటి ....

4. ఉత్తమ దర్శకుడు ....

5. ఉత్తమ సంగీత దర్శకుడు ....

6. ఉత్తమ సహాయ నటుడు ....

7. ఉత్తమ సహాయ నటి ....

8. ఉత్తమ హాస్య నటుడు ....

9. ఉత్తమ హాస్య నటి ....

పేరు ....

చిరునామా ....

(సేకరణ : జి.వి.జి.)

సరాగమాల

వి.ఎ.కె.రంగారావు

ఆదికవి వాల్మీకి నుంచీ నేటివరకూ యెందరో రామనామ కీర్తనం గావించారు కదనం చేశారు బొప్పల్లి సూర్యనారాయణ బాగవతార్ కపిలవాయి రామనాదశాస్త్రి నుంచి యిప్పటి వర కెందరో రామదాసు కీర్తనలను ముక్తికి బద్రాద్రీ సంగీతానికి బక్తి బాండాగారమూ కావించారు

ఇందులో అతి నూతనమ్మైనది పి అరుణ పాడిన పదకొండు పాటల గ్రామకోకేసెట్టు (4 టి సి ఎస్ 03 బి 3147) వీటికి వాయులీన విద్వాంసుడు సినిమా సంగీత దర్శకుడూ అయిన వి ఎస్ నరసింహన్ యేర్పరచిన వరసలు అతి నవీనముగా వాద్యగోష్ఠి అదునాతనముగా స్టీరియో అతి పటిష్టముగా వుండటం యివన్నీ బక్తి బయాన్ని సాహిత్య గర్భిత రసాన్ని సమపాళ్లలలో పోషించడం శ్రోతలను ఆకర్షించి అలరిస్తుంది దినదిన గండాల వేసట నున్న వారి అలసట దీరుస్తుంది

అరుణ పాడిన తీరులో వినదగినదీ హృదంతరాళంలో దాచుకొనదగినదీ ఒక అందం వున్నది ఆమె కంఠం జివ్వున పైకి లేవగలదు రామదాసు బావాన్ని మదించి కరుణామృదాన్ని బక్తి మృతాన్ని వెలికి తేగలదు పంచిపెట్టగలదు

ఇవేవీ పాత వరసలలో బజన కూటాల కసరత్తుల కత్తుల ఒరలలో లేవు అదేదీ యీపాటల సుగందాన్ని ఆస్వాదించటాని కవరోదం కాదు ఇన్లేకార్డులో యిచ్చిన వివరాలు చూడగానే తెలుస్తుంది వీటి కర్ణాట రాగతాళాలు వినగానే అందుతుంది కర్ణపేయమూ కమనీయమూ అయిన వాటి సంగీత శోబ

దినమే సుదినమూ (అపురూపమ్మైన కోడై బూపాల రాగంలో) రామా రామా (కల్యాణి)లో ప్రతిద్వని యెపెట్టూ జోజో రవికుల శుబాంగా (నీలాంబరి)-లోని జోకొట్టూ దశరద రామా గోవిందా (శుద్ధ సావేరి)లోని బక్తిబావం బృందగానంతో విజృంబించి అయ్యో పదింతలపెట్టూ వాటిని అద్వితీయమూ అతితీయమూ చేస్తున్నవి

హెచ్ ఎం వి అలవాటు ప్రకారం బృందగానాలు బృందగానాలని విశదపరచబడలేదు వారి రివాజుకి విరుద్ధంగా యిన్లేకార్డు కంటికింపుగా వుంది ఈ కీర్తనలకివే వరసలు ప్రజల నోళ్లలో నాని నాని స్థిరపడి పోవటానికి ఆటంకం యేమీ లేదన్నమాటే సంగీత కర్త నరసింహన్ రామదాసు స్వరకాయ ప్రవేశ ప్రయత్నం సఫలీకృతమ్మైనదన్న మాటకు నిదర్శనం

*　　　*　　　*

జగపతివారి చిటపట చినుకులు అఖండమ్మైన విజయాన్ని సాదించిన కొత్త ప్రయోగం ఇంతవరకూ బారత దేశంలో కదా కమామీషూ లేకుండా కేవలం మాటలతోనే పేనబడిన చిత్రమేకాదు ఒకే సంస్థ చిత్రాలలో పాటలే దీనిలో స్వరాల చినుకులు కావడం గమనార్హం నిర్మాతా తదుపరి దర్శకుడు వి బి రాజేంద్ర ప్రసాదుకిది నిజంగా గర్వకారణం ప్రపంచ చిత్ర చరిత్రలో ప్రఖ్యాత హాలీవుడ్ సంస్థ ఎం జి ఎం వారి దట్స్ ఎంటర్టేన్‌మెంట్ అన్న చిత్ర మొకటున్నది ఇలాంటిదే కాని యాభైయేళ్లలో కొన్ని వందల (మ్యూజికల్) సినిమాలలో వివిద దర్శక – నిర్మాతల చేతుల వెలిగిన సంగీత ఖండికలవి

ఈ చిటపట చినుకు లను నేను సుప్రీం విడియో కేసెట్టుపై చూడటం తటస్థించింది రంగులూ మిగతా హంగులూ ఫస్టుక్లాసుగా వున్నవి జగపతి చిత్రాలలో సంగీతం గురించి వేరే చెప్పనవసరం లేదు పాతికేళ్ళుగా ఆంధ్ర శ్రోతలను పరవశింపజేస్తున్నదే చివరన సగం బాంగ్డా సగం సంకరంగా అందరూ గంతులేసిన ఒక్క అంశం మాత్రం నాకు నచ్చలేదు అలాగే టైటిల్స్‌లో ఎస్ రాజేశ్వరరావు పేరు వేసినా అతని పాటొక్కటీ లేక పోవడమూ వారు వాడిన పాటలు వున్నా జానకీ రామకృష్ణల పేర్లు వేయక పోవడమూ మొక్కజొన్న తోట రచయితగా కొనకళ్ల వేంకటరత్నం పేర్కొనబడక పోవడమూ

మరొక విషయం గమనించదగ్గది అంతటా యెంతో మనోహరంగా తనెదురుగా తంటాలు బడుతున్న తరుణీలలామలకన్నా యెంతో మిన్నగా సాగిన నాగేశ్వరరావు నాట్యం! అతని నాట్యంలో అతి ప్రారంబమ్మైనది దసరా బుల్లోడు చిందులతోనేకాబోలు!

ఇంకొక్క విషయం సుప్రీం వారీ చిత్రాన్నిప్పుడే

'నాగిరెడ్డిగారూ రికార్డందుకోండి!' గ్రామకో తానాషా మంగాపతి ప్రదానం అద్వితీయ సంగీత సాహిత్యాల షావుకారికి 35 యేళ్ల తరువాత కారాగృహ విమోచనం




నందమూరి.జయకృష్ణ
సమర్పించు
శ్రీమద్విరాట్
వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: యన్.టి.రామారావు బి.ఎ.,
నిర్మాత: నందమూరి హరికృష్ణ
కెమెరా: నందమూరి మోహనకృష్ణ
Ketha Arts
ఆంధ్ర: విజయా, నైజాం: రామకృష్ణ; సీడెడ్: శ్రీనాగార్జున

విడియోకి (చట్టబద్ధంగా) దించేశారే మరి గ్రామకో వారేం చేస్తున్నట్లు? యదాతదంగా పాటలున్న వున్నట్లు చేసిన రెండు గంట ఎల్ పి లు అవలీలగా సిద్ధిస్తాయే? ఆ పాటలకింకా యెంత ప్రజాదరణ వున్నదో ఆ చిత్ర విజయమే చాటుతున్నది కదా? ఈ విషయంలో శ్వేనం శయనం నిర్మాత నిర్లక్ష్యం కొనసాగితే కేసెట్లు నింపే వాళ్లు ఎగ్జిబిటర్లు నాశ్రయించి థియేటర్లలోనే రికార్డింగ్ లాగించి పైరేటో కేసెట్లు నించి, ప్రజలకు సరపరా చేయగల్గరు వారికీ లాభిస్తుంది శ్రోతల చెవులూ పండుతాయి ఎటొచ్చీ నష్టపోయేది నిర్మాతా, వారి సంగీతాన్ని కబంద కాంట్రాక్టుతో బందించిన గ్రామకో కంపెనీ

* * *


విజయవంతమైన విజయా చిత్రా లెన్నో వుండగా యేల షావుకారూ అన్నది యెందరో శ్రోతలు పాఠకులు వేసిన ప్రశ్న

ఎన్నో కారణాలు అది విజయా వారి మొదటి చిత్రం అందులో వున్న ఘంటసాల సీనియర్ సముద్రాల సంగీత సాహిత్యాలే కాక చక్రపాణి సంభాషణలూ యెంతో గొప్పవి సినిమా యొక్క దృశ్యత్వాన్ని పరిపూర్ణంగా ఉపయోగించుకొనడంలో చక్రపాణి చిత్ర కథా చాకచక్యాన్ని చాటి చెప్పే చిత్ర మిది ఇక అంధులో పాల్గొన్న ప్రతినటీ నటుడూ తమ కంఠంతో యెంత ఉన్నతంగా ఉత్తమంగా నటించారో యిప్పుడు విన్నా తెలుస్తుంది (గంట సేపు సాగే గ్రామకో రికార్డు కేసెట్లు జి ఇసి ఎల్ పి 31527 టి డబ్ల్యు 38918) ఇందులో మొదటి హరి కథా చివరి యుగళ గీతమూ, సంభాషణలూ యిదే ప్రథమం శ్రోతల అందుబాటులో నికి రావడం

అంతేకాదు కీర్తిశేషులైన నటులు గోవిందరాజుల సుబ్బారావు, ఎస్ వి రంగారావు, శ్రీ వాత్సవ, వంగర మోపర్రు దాసు కరాలు వినాలన్నా నాడే విచ్చిన విరి షావుకారు జానకి ముగ్ధ సౌరభం ఆఘ్రాణించాలన్నా కనకం కంఠం కంచు తెలియాలన్నా యిదే శరణ్యం

ముఖ్య కారణం ఇది నేను చేస్తేనే సరయిన రూపంలో వస్తుంది అన్న (మల్లాదివారి ఆశీర్దత్తమైన) ఆత్మ విశ్వాసం

ఈ షావుకారు ఎల్ పి ని అంత రహస్యంగా ఉదయం యెనిమిదిన్నర గంటలకు వారి అభ్యంతర కార్యాలయంలో విజయా కేసరి నాగిరెడ్డిగారికి గ్రామకోసింహం మంగాపతి గారివ్వడంలో అంతరార్ధమేమై వుండునోవు? భరత దేశపు రికార్డుల చరిత్రలో మొదటి మారుగా 35 యేళ్లనాటి చిత్రం సంగీతాన్ని సన్నివేశాలను సమకూర్చి వెలువరించిన సంగతి ఒక బహిరంగ సభలో అంగరంగ వైభవంతో బయటపెడితే యెంత బాగుండేది! ఈ ఎల్ పి లను కీర్తిశేషులైన చక్రపాణి ఘంటసాల సముద్రాల ఎస్ వి రంగారావు, సుబ్బారావు గారల కుటుంబీకులకూ యీ నాటికీ కీర్తిని గడిస్తున్న ఎల్ వి ప్రసాద్ షావుకారు జానకి శాంతకుమారి ఎన్ టి రామారావు వి శివరాం మొదలైన వారికీ యిస్తే గ్రామకో కెంత పలుకుబడి పెరిగేది! ఆ సభతాలూకు వార్తలూ, చిత్రాలూ ఆ రికార్డు అమ్మకాని కెంత దోహదం చేసేవి?



పూసల రథం ముగ్గు

అలపర్తి రత్నకుమారి

మరో రెండు వింతలు ఈ రికార్డుకి కారకుడైన బి విశ్వనాదరెడ్డి (ప్రసాద్ బ్రదర్స్ అన్న పేరిట వరలుతున్న నాగిరెడ్డి పుత్రులలో ఒకరు) ఆ రహస్య ప్రదాన సమయంలో లేకపోవడం కేసెట్టు యిన్లే కార్డుపై సంగీత, సాహిత్య సంభాషణల కర్తలుగా ఘంటసాల, సీనియర్ సముద్రాల చక్రపాణుల పేర్లు లేకపోవడం (ఇది నా తప్పు తలంపలు)

* * *

వాణీ జయరాం స్థాపించిన బాణీ కేసెట్లు మొదటి విడుదల ఈశోపనిషత్తు (బి ఎం సి 3331 స్టీరియో తెలుగు వాఖ్యానంతో తమిళ వ్యాఖ్యానంతో బి ఎం సి 3330)

వేదాలకూ ఉపనిషత్తులకూ వేల సంవత్సరాల వయసుందని బారీతీయుల విశ్వాసం వాటిలో గూఢమూ గహనమూ అయిన అర్థాలూ పరమార్థాలూ వున్నవని నూతనుల నమ్మిక వాటిలో ఒకటి పద్దెనిమిది శ్లోకాల ఈశోపనిషత్తు ఆ కాలంలో విద్యాభ్యాసం పూర్తయిన తరువాత బగవత్తత్త్వము బోధించటానికీ ఉపనిషత్తు నుపయోగించేవారని కొందరి పండితుల అభిప్రాయము

ఈ శ్లోకాలకు స్ఫటిక స్వచ్ఛమైన రాగాలనుతానే అమర్చి వాటిని స్పష్టంగా స్వరలాలిత్యంగా గానం చేసింది వాణీ జయరాం తోడు తంబూరా నాదం అక్కడక్కడా కె. సంజీవి వేణువూ ప్రతి శ్లోకం ముందూ చిరంజీవి వ్రాసి చెప్పిన సులభమైన తెలుగు వ్యాఖానం ప్రతి కేసెట్టుతోనూ జత పరచబడిన చిన్న కరపత్రంలో తెలుగులో వివరంగా మూల శ్లోకాలు, కేసెట్టులో వున్నట్టుగానే అయితే అడుగున యింగ్లీషులో వేసినట్లు యిది ఈశోపనిషత్తు మొదటి రికార్డింగ్ కాదు ఆరేళ్ల పూర్వం బెంగుళూరు వర్ధమాన బారతి మ్యూసిక్ ఇండియా-వారి పిలిప్స్ లేబిలుపై విడుదల చేసిన ప్రొ ప్రతాప్ కుమార్ టోలియా వారి రికార్డుదే ఆ ఘనత (6405 628) ఇందులోనూ పై విదంగానే హిందీ వ్యాఖ్యానమూ సంస్కృత శ్లోకాలూ వున్నవి

* * *

హిందీ చిత్ర సంగీత సీమలో గీతారాయ్ – దత్ కన్న గొప్ప గాయకురాళ్లుంటే వుండవచ్చు కాని నాకు మాత్రం గీతా వ్యక్తి కంఠమూ వెన్నపూసా, గరుడ పచ్చా నా చిన్నప్పటినుంచి అంటే 'దో భాయి' (47)లో మేరా సుందర్ సప్నా బీత్‌గయా విన్ననాటినుంచి ఆమె కంఠమంటే నాకొక వింత అనురాగం ఆమె పాటలంటే తెగని అనురక్తి ఆమె హిందీ సినిమా పాటలీ వరకే గ్రామకోవారు రెండు ఎల్ పి లు వెలువరించారు (3 ఎ ఇ ఎక్స్ 5247, ఎం ఓ సి ఇ 4157) సరికొత్తది ఎన్‌బాంటింగ్ ఆవర్ విత్ గీతాదత్ (జి/ఇసి ఎల్ పి 5953)

ఈ పాటల యెన్నికలో రెండు సుగుణాలు చర్విత చర్వణమైన పాట ఒకటీ లేక పోవడం ఎన్నినవాడు (అనామకుడు) సంగీతాభిమాని కావడం ఎల్ పి ముఖ చిత్రంలో గీతా ముఖ సౌందర్యం కొంత కొఱవడినా ఆమె సౌమ్య స్వభావం తెలుస్తున్నది ఉన్న పదహేను పాటలలో పది పాటల స్వర సాహిత్యాలు లేవటాకుల తాంబూలం ఘన సార పరిమళం ఆమె పాడటం తెల్లని పట్టుపై చల్లని వెన్నెల

మేరీ జాన్ (అనుభవ్/గుల్జార్/ కనూరాయ్) ఆజ్‌కీ రాత్ పియా (బాజీ/సాహిర్/ ఎస్ డి బర్మన్), దేఖో జాదు బరే (ఆస్మాన్/ ప్రేమ్ దవన్/ ఓ పి నయ్యర్), 'దో చమకీ ఆంఖోంమే (డిటెక్టివ్/ శైలేంద్ర ముకుల్‌రాయ్), ఆయీ బిరహాకీ రాత్ (నవధర్మ/ అంజుం జైపూరి/ ఎస్ ఎన్ త్రిపాఠి) కాలక్రమంలో కూర్చబడక పోయినా హృదయాన్ని కదిలించి మనస్సు నుత్తేజ పరచి ఆత్మకు ఆహ్లాద కారకమయ్యే అనుపమ చైత్ర సంగీతం

వీటికి ప్రఖ్యాత కవులు వ్రాసిన పాటలూ ప్రసిద్ధ సంగీత దర్శకులు చేసిన వరసలూ తొలికారు మబ్బులకు నీరెండల నగిషీలు కన్నె మదువుకు విరి కన్నెలలదిన నెత్తావులు బాష ,యెరగని వారినీ గారడీ చేసే విమల గాంధర్వ మిది వినండి


BRIEFS
VESTS
CASUALS
KIDSWEAR
new YOU PANTIES
అమరిక, సుఖం, ఆకర్షణలలో సాటిలేనిది...
టాన్టెక్స్®
Ingroads M-1944 Tel

సీరియల్

కాగితప్పు పడవలు

మద్దిగుంట్ల వరలక్ష్మీదేవి

జీవితం చాల విచిత్రమైంది ముఖ్యంగ గౌరవనీయమైన మధ్య తరగతి కుటుంబాలు గాలివాటు జీవితాలు పరిస్థితుల ప్రభావం వారి జీవితాలను ములుస్తుంది ఆ కుటుంబ గౌరవం నిలబెట్టుకుందికి కొందరు బలి అయిపోతుంటారు వారు కాలాన్ని అనుసరించి అప్పుడప్పుడు నవ్వు తున్నప్పటికి మధ్య తరగతియుడు మనస్సును ఎప్పుడు ఆహ్లాదకరంగ ఉంచుకోలేడు అతడి బీదరికం అతడి మధ్య తరగతి అహం అతడ్ని కృంగ దీస్తూంటుంది అట్లాంటి జీవితాలలో ఒకటైనది జనార్ధనయ్య కుటుంబం

అతడు బీదవాడు ఎలాగో గౌరవంగ విడినిపడిపోకుండ జీవితాన్ని నెట్టుకొని వస్తున్నాడు అతడికి కూతుర్ల పెండ్లి ఓ సమస్య అయి పోయింది అతడు జీవితంలో ఎన్నడు మేడల్నిగాని భూముల్నిగాని కార్లను ఎల్కు బట్టల్ని ఇంకే ఐశ్వర్యాన్నిగాని కోరుకోలేదు అతడు జీవితాంతం కోరుకున్నది కలలు కన్నది పోరాడింది తన కుటుంబం వీదిన పడిపోకుండ ఉండాలనే–తన ఇద్దరు కొడుకులు గ్రాడ్యుయేటుల్లై ఏదో ఓ గుమస్తా ఉద్యోగం సంపాదిస్తే చాలు తన కూతుర్లు ముగ్గురు కుంటి వాడు గుడ్డివాడు కానటువంటి ఏదో గుమస్తా ఉద్యోగమైన చేస్తుండే యువకులను పెండ్లాడి అత్త వారింటికి నవ్వుతూ వెళ్ళిపోవడమే అంతే అదే జనార్ధనయ్య జీవితానికి ముక్తి మోక్షము అతడు తన కోసము తన అనుకూలవతి భార్య కోసము ఆ భగవంతుడ్ని ప్రత్యేకంగ మరేమి కోరుకోలేదు ఇది మన పవిత్ర భారత దేశంలో సగటు దిగువమధ్య తరగతి కుటుంబ జీవితం

ఆనాడు కామేశ్వరమ్మ పెద్ద తండ్రి కొడుకు నర్సీపట్నం నుండి కంటకాపల్లి చెల్లెలింటికి వచ్చేడు అతడికి కామేశ్వరమ్మ తన కూతురు సుభద్ర గురించి ఉత్తరం వ్రాసింది అతడి యెరికిన ఎదైన సంబంధం చూడమని పెద్ద కూతురుకు వివాహం చేయకుండ చిన్న దాన్కి చేసినందుకు తన మనస్సేమి బాగు లేదని ఎలాగైన తన కా వ్యధ తొలగించమని అతడు కలుగుర్ని బంధువుల్ని పరిచయస్తుల్ని సంబం దాల విషయమై వాకబుచేసి ఆఖరికి ఓ సంబంధము గురించి తెల్సు కున్నాడు

చెల్లెమ్మా! చెప్పిన సంబంధం ఒకటి మాట్లాడేను ఆ అబ్బాయికి ముప్పై రెండు సంవత్సరాల వయస్సుంది ఇర్రిగేషను డిపార్టుమెంటులో వర్క్సు ఇన్స్పెక్టరుగ పని చేస్తున్నాడు నెలకు ఏడు వందల వరకు జీతం వత్యం వస్తుంది కుర్రాడు పొడుగ్గా ఎర్రగా ఉంటాడు కట్న కానుకల ప్రసక్తి ఉండదు ఈ సంబంధం కుదిరితే మన సుభద్ర చాల అదృష్ట వంతురాలవు-తుంది

కామేశ్వరమ్మకు ఏదో అనుమానం కల్గింది జనార్ధనయ్య ఆశ్చర్య పోయాడు ఈ విశాల విశ్వంలో కట్నం వద్దు కానుకలు వద్దు అని బీద అమ్మాయిని చేసుకునే నాడుడెవడైన ఉంటాడా అని

అన్నయ్యా! అబ్బాయి బాగుంటా డంటున్నావు మంచి ఉద్యోగ మంటున్నావు గాని కట్న కానుకలు వద్దంటున్నావు మన ఎల్లకు ఆస్తి లేదు అంతస్తు లేదు రూపురేఖలు సంసార పక్షమేకదా ఈ సంబంధం ఎలా కుదురుతుంది లేక ఇందులో తిరకాసేమైనా ఉందా?

ఆ పెద్ద తండ్రి కొడుకు వెంకటేశం చిన్న చిరునవ్వు చిందించేడు

ఉంది చెల్లీ! గాని అంత ప్రమాదమైనదికాదు ఆ అబ్బాయికో చెల్లెలుంది వయస్సు ఇరవై ఏడు సంవత్సరాలు వాళ్ళు మనలాగే సంబం దాలు చూస్తున్నారు ఇన్నాళ్ళు ఆ చెల్లెలికి వివాహమైతే తప్ప తను చేసుకోనని పట్టుదలతో ఆ అబ్బాయి ఇన్నాళ్ళు కూర్చున్నాడు ఇప్పుడు మన సంబంధం గురించి చెప్ప వెళ్తే వాళ్లేమన్నారంటే కుండ మార్పు చేస్తే బాగుంటుంది రెండు ప్రక్కల అమ్మాయిల అబ్బాయిల వయస్సు సరి పోతుంది అని మనలాగే వాళ్ళు కట్న కానుకలు ఇచ్చే స్థితిలో లేరుగాని వారిది చాల గౌరవమైన కుటుంబం చాల మంచివారు కూడ ఏమంటావు బావా? ఇట్లాంటి అవకాశం మరి రాదు ఆలోచించుకో

గతుక్కుమని కామేశ్వరమ్మ జనార్ధనయ్య ఒకరి ముఖాలు ఒకళ్ళు చూసుకున్నార్లు పెద్దవాడు ఆ జయలక్ష్మినే చేసుకుంటాడు గాని ఈ కుండ మార్పుకు ఒప్పుకోడని వాళ్ళకు బయంగా ఉంది

ఏం చెల్లీ ఏమిటి ఆలోచిస్తున్నావు?

మరేమిలేదు పెద్దవాడు రామంకు ఈ కుండ మార్పు ఇష్టముండదు

ఎందుకని?

వాడు మరో అమ్మాయిని చేసుకుంటా నంటున్నాడు

చూడు చెల్లెమ్మా–వాడు వాడి చెల్లెలికి పెండ్లి చేద్దామనుకుంటే వాడు ఆ అమ్మాయిని ఈ అమ్మాయిని చేసుకుంటాననేకంటే ఈ కుండ మార్పుకు ఒప్పుకోవాలి వాడేడి నేనే వాడ్ని అడుగుతా?

అయితే అన్నయ్యా ఒకపని చేసిపెట్టు వాడు వీదిలోకి వెళ్ళేడు ఇప్పుడే వస్తాడు వాడికి నువ్వు నచ్చచెప్పి ఒప్పించు మాకు ఎలాగైన సుభద్ర పెండ్లి జరగాలి–అదే మా ధ్యేయం

ఆ తల్లి దండ్రులకు మనస్సులో బాధగానే ఉన్నా వచ్చిన ఆ వకాశం వదలుకుందికి ఇష్టంలేదు ఎలాగేనా సుభద్ర పెండ్లి జరిపించి ఆ జీవిత సమస్యనుండి బయట పడాలని ఉంది కొడుకు జయలక్ష్మిని గాడంగ్గా ప్రేమిస్తున్నాడని తెల్సు ఈ పెండ్లి తప్పిస్తే ఆ ఎల్ల శాపం తమకు తగలగలదని తెల్సు–గాని మరి పెద్దమ్మాయి పెండ్లి జరిగేదెలా? అందుకే వారు మానసిక వ్యధ చెందుతున్నప్పటికి ఆ బంధువు వెంకటేశానికి ఆ బాధ్యత వప్పచెప్పేరు సుభద్ర ఆ ముందు వసారాలోంచి ఈ సంభాషణంత వింది

కాస్సేపటికి రామారావు వచ్చేడు

'ఏం మామయ్యా ఎప్పుడొచ్చేవు?

ఇప్పుడే!

అంతా కులాసాయేనా?

జరిగిన కథ - 10 : సుమతి జగ్గారావుల పెళ్ళి జరిగి పోయింది. కృష్ణకు ఉద్యోగం వచ్చిన తరువాత జయ లక్ష్మి పెళ్ళి రామారావుతో జరిపిస్తానని చెప్తాడు కుటుంబరావు. ఆ విషయం రామారావుతో చెప్పాలని వెళ్ళిన జయ రామారావు ఉత్సాహంగా లేకపోవటం గమనించి ఆశ్చర్యపోయింది. రామారావు తల్లి, తండ్రులు తమ పెద్ద కూతురు సుభద్ర పెళ్ళి అయిన తరువాత రామారావు పెళ్ళి చేస్తామని చెప్తారు. సుబ్బారావు మీద సుభద్రకు యెంతో సదభిప్రాయం కల్గింది.

ఆ బాపంతుని చెయివల్ల

ఈలోగా కామేశ్వరమ్మ జనార్దనయ్య మెల్లగ ఆ గదిలో నుండి జారుకున్నారు అక్కడ ఉండడానికి వారికి మనసు ఒప్పలేదు. ధైర్యము లేదు

రాముడూ అలా కూర్చో నీతో మాట్లాడాలి

ఏం మామయ్యా నాకేమైనా మంచి పెండ్లి సంబంధం తెచ్చావేమిటి త్వరగ చెప్పు? అని నవ్వుతూ మామయ్యకు ఎదురుగ కూర్చున్నాడు

సరిగా గ్రహించేవు అదే–బేషైన సంబంధం

చూడు మామయ్య నా పెండ్లి కేమి తొందరలేదు గాని మా చెల్లి సుభద్రకు ఓ మంచి సంబంధం చూసి పెడ్తూ నీకు ఋణపడి ఉంటాను

దానికీ ఓ మంచి సంబంధం చూసేనోయ్ నువ్వు ఇష్టపడితే ఆ సంబంధం ఖరారుచేసి సుభద్రకు ఈనెలలోనే ఆ మూడు ముళ్ళూ వేయించేద్దాం–ఏం?

అయితే అమ్మకూ నాన్నకు చెప్పేవా? వాళ్ళేమన్నారు?

వాళ్ళకు చెప్పేను వాళ్ళు ఒప్పుకున్నారు

ఇంకేం–కాని ఎందుకేనా మంచిది అమ్మాయి అబ్బాయి ఒకరి నొకరు చూసుకునే ఏర్పాటు చెయ్యి

అదికాదోయ్ సుభద్ర పెండ్లి నీ పెండ్లితో ముడిపడుంది "

రామారావులో ఉత్సాహం ఒక్కసారిగా నశించి పోయింది కొన్ని క్షణాలు స్తబ్దుగా ఉండిపోయేడు వెంకటేశం అతడిలోని నిరుత్సాహం గమనించేడు

మామయ్యా! ఇది కుండ మార్పు వ్యవహారమా?

అవునయ్యా–అబ్బాయి మంచి ఉద్యోగమే చేస్తున్నాడు–రూపసి కూడ అమ్మాయి చదువుకుంది బాగుంటుంది కూడ

మామయ్య ఇది జరిగే వ్యవహారం కాదు సుభద్రకు ఆ అబ్బాయిని వప్పించు నా తల తాకట్టు పెట్టైన ఓ ఆరు వేలు తెచ్చి కట్నం క్రింద ఇస్తాను అంతేకాని నన్ను ఆ అబ్బాయి చెల్లెల్ని పెండ్లాడమనడం సబబు కాదు

ఎందుకని?

నేను ఉద్యోగం చేస్తున్న ఓ అమ్మాయిని పెండ్లి చేసుకోబోతున్నాను అంతా నిశ్చయమయి పోయింది

అయితే సుభద్రకు పెండ్లి కుదరదు

"ఏమి?

ఆ అబ్బాయికి కట్నాలు కానుకలు వద్దు కుండ మార్పే కావాలి తన చెల్లెలు పెండ్లి జరుగుతే గాని తను పెండ్లి చేసుకోనని శపథంచేసి కూర్చున్నాడు మన కెలాగైతే మన పెండ్లి గురించి ఆరాటంగ ఉంటుందో మరి అవతల వాళ్ళకు ఆవిధంగ ఉండదు? ఇవాళా రేపూ అయిదు వేల రూపాయల కట్నంకు ఎవడో క్లాసు ఫోరు ఉద్యోగి వరుడుగ దొరకుతాడు గాని క్లాసు త్రీ ఉద్యోగి దొరకడు మీరు పది వేల కట్నం యిచ్చుకునే స్థితిలో లేరాయే మరి ఏవిధంగ సుభద్ర పెండ్లి చేద్దామనుకుంటున్నారు? మరి చెల్లెలి పెండ్లి చేద్దామంటే కాస్త త్యాగం చేయాలి ఆ అబ్బాయి ఏమన్నాడో తెలుసా?– ఆ పిల్ల ఎలాగున్న నాకు ఫరవాలేదు ఆ అబ్బాయి నా చెల్లెలుకి సరైన వాడుగా ఉండాలి నా చెల్లెలు కాపురం బాగుండాలి అదే నా కోరిక అన్నాడు అట్లాంటప్పుడు నువ్వేదో ప్రేమ గీమ' అని పట్టుకొని కూర్చుంటా వేమిటి రాముడు! తొందరేమీ లేదు బాగా ఆలోచించుకుని నాకు తెలియజెయ్యి మీ అందరికి సమ్మతమైతే నేను చూపులు ఏర్పాటు చేస్తాను కాని ఒక్క విషయం మాత్రం నువ్వు జవాబు చెప్పేలోగా గుర్తుంచుకో సుభద్ర పెండ్లికి ఇది చాల మంచి అవకాశం ఈ సదవకాశాన్ని విడుస్తే తరువాత విచారించి ప్రయోజనముండదు

వెంకటేశం కొంత చికాకుతోనే వెళ్ళిపోయేడు నర్సీపట్నం వెళ్తున్నప్పుడు తన చెల్లెలుకి బావగారికి ఓ హెచ్చరిక ఇచ్చే వెళ్ళేడు కాళ్ళవద్దకు వచ్చిన అదృష్టం విడనాడవద్దని, ఎలాగైన రామారావుని వప్పించమని చెప్పేడు

అంతా విన్న సుభద్ర ఎవ్వరికి తెలియకుండ సన్నగ ఏడ్వడం తప్ప మరేమి చేయలేక పోయింది తన బ్రతుకు కోసం, జయలక్ష్మి బ్రతుకు పాడు చేయడం ఆమెకు ఏవిధంగాను మనస్కరించలేదు జయలక్ష్మి అంటే సుభద్రకు ఎంతో ఇష్టం జయలక్ష్మి తనలాంటిదేనని సుభద్రకు తెల్సు ఆమధ్యన జయలక్ష్మి, సుభద్ర చాల మంచి స్నేహితులయ్యేరు ఒకరి అంతర్గత విషయాలు మరొకరితో ఏ అరమరికలు లేకుండ చెప్పుకున్నారు సన్నిహితులయ్యేరు సుభద్ర జయలక్ష్మిని వదినా అని అనురాగంతో పిలిచేది అట్లాంటిది తన పెండ్లివల్ల జయలక్ష్మికి ద్రోహం తలపెట్టడమే! సుభద్ర బాధపడ జొచ్చింది

రామారావుకి ఆ సందిగ్ధతే లేదు రామారావుకి తెల్సు తను తన ప్రాణమైన ఇవ్వగలడు గాని జయలక్ష్మిని ఏపరిస్థితిలోను విడనాడలేడని ఆ విషయమే తల్లి దండ్రులకు వారు మళ్ళీ తనను అడుగుతే నిస్సంశయంగ చెప్పదల్చేడు

తల్లికి ఏమైనా కూతురిమీద ప్రేమ ఎక్కువ అందుకే కామేశ్వరమ్మ ఎలాగైనా కొడుకుకి నచ్చజెప్పదల్చింది



బీద పూజ

నీ రాక కొరకు పందిళ్ళు వేయగలేను,
వచ్చ పచ్చని పంట వనలు దక్క!
నీ పాద్యమునకు పన్నీరు నీయగలేను,
కంపుడుత్పొడు కలయుంపి దక్క!
నీ పూజ కొఱకు మాణిక్యంబు లిడలేను,
ముద్దు గొత్పొడు బంతిపూలు దక్క!
నీ కీర్తి బొగడ పండితుల బిల్వగ లేను,
"హరిదాసు" వింత నృత్యంబు దక్క!
సాము గరిడీలు వెలయింప శక్తి లేదు,
బిగువు సడలని బసవని విద్య దక్క!
బీద పూజను గొని కనువిందు సేయ
కదలి రావమ్మ నేడు సంక్రాంతి లక్ష్మి!

—ఎం. పి. జానుకవి

కాగితపు పడవలు

18

ఈసంఘటన జరిగిన కొద్ది రోజుల తరువాత ఆదివారంనాడు జయలక్ష్మి కంటకాపల్లి వచ్చింది రామారావు తల్లి తండ్రి ఆమె నవ్వుతూ ఉత్సాహంగా పలుకరిస్తే ముభావంగ జవాబు చెప్పి ఊరుకున్నారు రామారావు మాత్రం మామూలుగ సరదాగానే మాట్లాడేడు కాని విజయలక్ష్మి ఆ ఇంట్లో తన యందు వాళ్ళలో ఏదో మార్పు కనిపెట్టింది కామేశ్వరమ్మ మనస్సులో చిన్న ఉద్దేశం కల్గింది కొడుకు చూస్తే మొండిగ ఒకే మాట మాట్లాడు-తున్నాడు–జయలక్ష్మి ని తప్ప ఇంకెవర్నీ పెండ్లి చేసుకోనంటున్నాడు పోనీ జయలక్ష్మికి తమ గడ్డు సమస్యను చెప్పి ఆమె మనస్సును మారుస్తే? ఆ అవకాశం కోసము ఎదురు చూస్తుంది. ఏదో పని చెప్పి రామారావుని బజారుకి పంపింది రామారావు బజారుకి వెళ్ళిం తరువాత జయలక్ష్మి సుభద్రతో మాట్లాడుదామని లేచింది

కూర్చోవమ్మా జయా! నీతో మాట్లాడాలి అని కామేశ్వరమ్మ ఎదురుగ నున్న స్టూలు మీద కూర్చుంది

ఏమిటండి?

మరేంలేదు మా సుభద్రకు మాంచి సంబంద మొకటి వచ్చింది అబ్బాయి మాంచి ఉద్యోగమే చేస్తున్నాడు నెలకు ఏడు వందలు జీతం

సంతోషకరమైన వార్త చెప్పేరు చూపులయిపోయాయా? అబ్బాయికి మన అమ్మాయి నచ్చిందన్నారా?

అన్నీ ఒప్పుకున్నట్టేగాని ఇందులో నీ సహాయం మాకు కావాలి

నా సహాయమా! జయలక్ష్మి చాల ఆశ్చర్యపోయింది ఆమెకేమీ అర్థం-కాలేదు

అప్పుడే వచ్చిన సుభద్ర తల్లి మాటల్నివింది

జయలక్ష్మి! నాతోరా నా గదిలోకి ఆ సహాయమేమిటో నే చెప్తా అని తల్లి వివరంగ చెప్పేందుకు అవకాశ మివ్వకుండ జయలక్ష్మిని తీసుకుని తన గదిలోకి పోయింది. కామేశ్వరమ్మ కోపంగ కూతురు వైపు చూసింది ఆపరిస్థితిలో తను చేసేదేమీలేక చికాకు పడి వంటగదిలోకి పోయింది

సుభద్ర నీకు పెండ్లి కుదిరినందుకు నాకు చాల సంతోషంగ ఉంది మరి నీకెలా ఉంది

నా మాటలా ఉంచు నీకు సంతోషమెందుకో నాకు తెల్సులేవోయ్

చెప్పు – వింటాను

ఏమీలేదు నా పెండ్లి అయిపోతే నా పెండ్లికి లైనే క్లియర్ అవుతుందని

ఇద్దరూ నవ్వుకున్నారు సుభద్ర నవ్వులో విషాదం లేకపోలేదు

"అబ్బాయి ఏం చదువుకున్నాడు? ఏ ఉద్యోగం చేస్తున్నాడు – ఏ ఊరు? మరి సంగతి సందర్భాలు చెప్పు

అన్నీ చెప్తాగాని – ముందు నా ప్రశ్నలకు నువ్వు జవాబు చెప్పు?

ఏమిటి సంగతి? ఈ పెండ్లి మాటలు నీకు జరుగుతున్నాయా లేక నాకా?

నాకేనోయ్ – నా సంగతితరువాత చెప్తాగాని ముందు నీ సంగతి చెప్పు?


ఏమని?


నువ్వు ఎవర్నైనా ప్రేమిస్తున్నావా?

సుభద్ర గంభీరంగ వేసిన ఈ ప్రశ్నకు జయలక్ష్మి ఆశ్చర్యపోయింది సరే సంగతేమిటో తెల్సుకుందాం – ఇందులో చిదంబర రహస్యం ఉండుంటుందని జయలక్ష్మి మన స్ఫూర్తిగ చెప్పనారంబించింది

ఆ! నేను – ఈ జీవితంలో ఒకే ఒక వ్యక్తిని ప్రేమించేను అదేమి అన్నయ్యా!

ఎంత గాడంగ ప్రేమించేవు?





సాగర్ స్కిమ్ మిల్క్‌తో ఆతిధ్యం




మీ యింటికెవరైనా రాగానే, గడపతొక్కి లోపలికి రాగానే, మీ అతిధులకి మీరు చేసే సత్కారం ఏమిటి? ఓ చిరునవ్వు. ఓ కప్పు టీ—అవునా? మరి పరంపరాగతంగా వస్తూన్నదది—మీ సంప్రదాయం, సంస్కృతి, ఆదరణ-వేటి చక్కని పరిణామ స్వరూపం.

మరి వాళ్లొచ్చేసరికల్లా మీ యింట్లో పాలు అయిపోయాయనుకోండి. మీకెలాగో యిబ్బందిగా అనిపించదూ? ఇక అప్పటి కప్పుడు ఉన్న పళంగా పాలు రమ్మంటే ఎలా వస్తాయి గనక?

సాగర్ స్కిమ్ మిల్క్ పౌడర్, మరి మీ అమ్మగారి, అమ్మమ్మగారి నుంచీ తరతరాలుగా వస్తూన్న ఆ చక్కని సంప్రదాయాన్ని నిలబెడుతుందిక అది గూడా హాయిగా, త్వరగా, తేలికగా ఇక తీపి పదార్థాలూ, పుడ్డింగులూ అవీ చేసుకోవడానికి యిదెంతో బాగుంటుంది


సాగర్
స్కిమ్ మిల్క్ పౌడర్

పాలలోని మంచిదనాన్నంతా యిస్తుంది, కొవ్వు పదార్థాలు లేకుండానే.



మార్కెట్ చేసేవారు
గుజరాత్ కోపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001 గుజరాత్

ASP/SMP/5/84



కాగితపు పడవలు

ఎంత గాఢంగ అంటే ఏం చెప్పమన్నావు? ఏ కారణంచేతనైన ఇద్దరం విడిచిపోయేమంటే నేను ఆ బెంగతో క్రమేపీ కృశించి నశిస్తానేమో!

"జయ నిజంగా నువ్వు చాల అదృష్టవంతురాలివి అంత చక్కని ప్రేమ నీకు కల్గినందుకు అబినందిస్తున్నాను నాకు అంత గాడంగ ప్రేమించాలని ఉంది – అందుకే అడిగేను

"ఓస్ – చంపేవు సుభద్రా! ఏదో బాంబు ప్రేలుతుందని బయపడ్డాను తుస్సుమనిపించేవు

సుబద్ర పేలవంగ నవ్వి ఊరుకుంది జయలక్ష్మితో తనతల్లి మాట్లాడ-డానికి అవకాశమివ్వలేదు ఈ లోగా రామారావు వచ్చేడు జయలక్ష్మి రామారావు మాట్లాడుతూ కూర్చున్నారు తరువాత జయలక్ష్మి మధ్యాహ్నం బస్సుకి కొత్త వలస వెళ్లిపోయింది

రామారావు మీద తల్లి దండ్రుల వత్తిడి ఎక్కువ కాజొచ్చింది ఈ కుండమార్పుకు ఎలాగైనా ఒప్పుకుని సుభద్ర పెండ్లికి దోహదం చేయమని కోరారు సుభద్ర భయమంతా తన క్షేమంకోరి అన్నయ్య తన ప్రేమను జయలక్ష్మిని ఎక్కడ త్యాగంచేస్తాడేమోనని జయలక్ష్మి ఆ యెడబాటుని సహించలేదని తెల్సుకుంది ఆ పరిస్థితిలో జయలక్ష్మి ఆత్మాహుతి చేసుకున్న చేసుకోవచ్చు అట్లాంటి స్థితి రాకూడదు తన గురించి ఇద్దరు – ఇద్దరేమిటి రామారావు కట్టుకునే ఆ కొత్త అమ్మాయితో ముగ్గురు బాధపడకూడదు ఈ కుండ మార్పు పెళ్లిళ్లవల్ల ఇంతమంది బలైపోకూడదు ఇలా సుబద్ర ఆలోచించగ ఆలోచించగ ఒక నిర్ణయం ఎదురైంది అదే తనే త్యాగం చేయాలి

ఎలా? రైలుక్రింద బుర్రపెడితే – తొందరగ వచ్చేలారీ ముందుకు దూకుతే – ఉరిపోసుకొని తనగదిలో రాత్రి చచ్చిపోతే – లేక ఏధైన విషం త్రాగి చనిపోతే? అందరికి తన గొడవపోతుందే కాని ఇలా చేయడంవల్ల అందరికి తను ఎందుకు చనిపోయిరిధా తెల్సిపోతుంది ఆ చింతతో అన్నయ్య ఏం సుఖపడగలడు? తన తండ్రి, తల్లి అన్నయ్యను జీవితమంత దెప్పి పొడవరు? తల్లిదండ్రులకు ఖేదమేకదా! అందుకే ఎవ్వరికి సిగ్గు, తలవంపులు, దుఃఖం కలుగకుండ చేయాలంటే చావు పొరబాటున జరిగినట్లుండాలి ఆత్మహత్య అని ఎవ్వరికి తెలియకూడదు

ఇలా సభద్ర ఆలోచిస్తుంటే సుబ్బారావు మేష్టరు తమ్ముడ్ని చూడ-డానికి వచ్చేడు

సుభద్రగారు! తమ్ముడు వెంకట రమణ ఎలా ఉన్నాడండి?"

"బాగానే ఉన్నాడేండి నాలుగు రోజులైంది ఇంట్లో తిరగగల్గుతున్నాడు తలకి కట్టు మాత్రముంది అలా కూర్చోండి

తల నొప్పింకావస్తుందా?

లేదండి కాని బారంగ ఉంటుంది అంటాడు

"రమణ ఏడీ?

ఇప్పుడే వచ్చేస్తాడు ఈ నెల్లాళ్ళు ఇంట్లో భందించేమని బోరు కొడుతుందని ఇవాళ అలా బజారువరకు పోయి వస్తానని వెళ్లేడు

"హల్లో సుబ్బారావుగారు! ఆ గదిలోకి వచ్చిన రామారావు పలకరించేడు

ఇవ్వాళ మీరు పట్నం వెళ్లలేదా?

బద్దకించి మానేసేను ఏ మంతపెద్ద పనేమీలేదనుకోండి ఏవో బట్టలు కొందామనుకున్నాను రేపు ఆఫీసు ఓ గంట ముందర వదలిపెట్టి అలా బజారుకు పోయివస్తాను

అదృష్టవంతులు! విశాఖపట్నంలో ఉద్యోగం చేస్తున్నారు నాకు ఈ గ్రామం ఎస్ కోట వదలిపెట్టినట్లు లేదు

ఏం? విశాఖపట్నంలో ఏధైన కాలేజీలో చేరకూడదు?

ఎలా? మనం గవర్నమెంటు సంస్థలను అత్యాశతో తిట్టుకున్న గవర్న-మెంటు సర్వీసులో ఉన్న సౌఖ్యం సదుపాయం శాశ్వత ప్రొమోషన్ల అవకాశం ఈ ప్రయివేటు కాలేజీలలో ఎక్కడుందండి? ముఖ్యంగ విశాఖ-పట్నం హైదరాబాదులాంటి నగరాలలో కాలేజీలు వ్యాపర సంస్థలైపోయేయి ఏ వ్యాపారంలో లేనంత లాబాలు ఈ విద్యా వ్యాపారంలో నున్నాయి అందుకే విశాఖపట్నంలో ఈ ప్రఖువేటు కాలేజీలుకు గొడుగుల్లా వెలసిపోయేయి మీకు హైదరాబాదులో కాస్త పెద్దవాళ్ల పరిఛయముండాలి లేకపోతే సరైన దగ్గర డబ్బు సర్దుబాటుగల స్థోమతైన ఉండాలి అవిలంచాలనకండి పెట్టుబడి అనండి ప్రయివేటు కాలేజీ వెలసిపోతుంది ముఖ్యంగ ఆ దిక్కుమాలిన ఇంటర్ జూనియర్ కాలేజీలు మరీన్ను మునుపు కాలేజీ కోర్సులన్ని యూనివర్శిటీ పరిదిలోనుండేవి అప్పుడు చదువు ఓ క్రమంలో సాగిపోయేది తరువాత ఏ మినిస్టరుకి ఏ దుర్బుద్ధి పుట్టిందో ఇంటర్మీడి[illegible]టు మటుకు గవర్నమెంటు పరిదిలో నుంటుంది ఓ ఆర్డరు జారీ చేసేడు అంతే అయిదేళ్ళ కాలేజీ కోర్సు అయికూర్చుంది హై స్కూలు కోర్సు ఓ సంవత్సరం తగ్గిపోయింది

ముఖ్యంగా తల్లిదండ్రులకు ఇబ్బందేనండి మునుపు రెండేళ్ళు ఇంటర్‌కు రెండేళ్ళు బి ఏ కి – లేకపోతే ఒకయేడు పి యు సి కి మూడేళ్ళు మొత్తం నాల్గు యేళ్లకు కాలేజీ పీజులు కట్టేవారు అట్లాంటి దిప్పుడు అయిదేళ్లకు జీతాలు కట్టాలి


అదేనండి మనిషి వ్యక్తిగత విలువల్ని బట్టి కాకుండ ఏ విద్య ఓ అర్హత లేకుండ ఎక్కువ ఓట్లను సంపాదించగల్గడమే అన్నిటికన్న ముఖ్యమైన అర్హతగ పరిగణించి వాళ్లను మినిష్టర్లను చేస్తున్నారు ఏ తిక్క శంకరయ్యో ఎడ్యుకేషను మినిష్టిరీలో ఇచ్చిన సలహా ననుసరించో లేక తన తిక్క బుర్రలో పుట్టిన బుద్ధివల్లో ఇట్లాంటివి జరుగుతుంటాయి మెజారిటి పార్టీల పాలన కాబట్టి ఎవరు ఎంత అరచుకున్నా ప్రయోజనముండదు అది అలసుగ తీసుకుని వ్యాపారస్థులు తమ పథకాలను వేసేరు గవర్నమెంటు విద్యార్థులకు సరిపడినన్ని కాలేజీలను నెలకొల్పలేకపోయింది ఎందుకంటే జనాబా విపరీతంగా పెరిగిపోతుంది ఎందుకంటే పిల్లల్ని కనడమే గ్రామాలలో చీపెస్టు ఎంటర్‌టయిన్‌మెంటు అయిపోతుంది పాపం బీదలు వాళ్ళు మరేం చేయగలరు? గర్భనిరోదక చర్యలు తీసుకుందుకు వాళ్ళకు బోలెడన్ని ఆక్షేపణలు సంశయాలు బయాలు

మేష్టరుగారు! మీరు పెద్ద పొలిటీషియనులా ఉన్నారే!

'నే నెక్కడ పొలిటీషియన్ అవగలనండి–నాకు ఓటు వేసే వాడెవడండి? కనీసం నా స్టూడెంట్సు కూడ నాకు వేయరు ఇవన్ని అర్ధకుని అరుపులేనండి

అయితే మేష్టరుగారు ప్రయివేటు కాలేజీలలో ఎందుకు చేర-నంటున్నారు? సుబద్ర అడిగింది

(ఇంకా ఉంది)




NIRODH

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వెంకట్, ఉరవకొండ

మన దేశంలో మత కలహాలు నివారించడం సాధ్యం కాదా?

★ ఎందుకు కాదు? ఎవరి మతం గౌరవించుకుంటూ ఎదుటి మతం వారిని గౌరవించ గల్గినప్పుడు కాని ఈ పని రాజకీయ వేత్తలు సాగనివ్వరు వాళ్ళు పిక్క గిల్లి ఓదార్చే అవకాశాలకోసం చూస్తారు!

విద్యుక్త ధర్మాన్ని విడనాడి, యౌవనపు ఆకర్షణలకు లొంగి జీవితాలను విషాదాంతం చేసుకునే వారికి మీ సలహా ఏమిటి?

★ విద్యుక్త ధర్మాలని యిదివరకు తల్లి తండ్రులు బోధించేవారు తరవాత గురువులు బోధించేవారు తరువాత మతం బోధించేది కాని ఇప్పుడు – ఎవరు చెప్పేవాళ్ళు? చెప్పినా వినేవాళ్ళెవరు?! యువత ఢక్కా మొక్కలకి తట్టుకుని తనకి తానే తన విద్యుక్త ధర్మం తెలుసుకోవాలి అప్పటికి – ఒకొక్కప్పుడు – టూలేట్ అయిపోతూంది అందుకే కొన్ని జీవితాలు విషాదాంతాలుగా ముగిసి పోతున్నాయి

సంసార నౌక 'పురుషుడు' చెడు తిరుగుళ్ళు అనే తుఫానులో కొట్టుకుపోతూ వుంటే సహనం అనే తెరచాపను దించి మాటల లంగరువేసి, మమతల తీరానికి చేర్చుకోవాలని ప్రతి స్త్రీ అనుకుంటే?

★ పురుషులుండరు!! అయినా 'ఇక లాభంలేదని' మునిగిపోయే నౌకని ఎలకలు కూడా వదిలేస్తాయంటారు ఆఖరుకి కాప్టన్ దూకుతాడంటారు స్త్రీ ఏ పాటిది? అయినా స్త్రీకే ఎందుకుండాలి యింత ఓర్పు? పిల్లల కోసమనా?!

సిద్ధినేని గుడివాడ

ఎదుటివారి తప్పుని వారి ఎదురుగానే చెప్పాలి అంటారు కొందరు 'నీలో తప్పున్నప్పుడు ఎదుటివారి తప్పును వేలెత్తి చూపించే అర్హత లేదు అంటారు కొందరు ఈ పరస్పర విరుద్ధ వాదనలలో ఏది పాటించమంటారు?

★ ఎవరూ ఎవరి తప్పులూ తేరి కూర్చుని విన్నక్కరలేదు నే చెప్పింది విను, చేసేసింది చెయ్యకు' అనే హక్కు ఎవరికీ వుండదు కాని తప్పు ఒప్పులలో దేన్ని పాటించాలన్న మీ సంశయం నాకు హాస్యాస్పదంగా వుంది

ఎ. ఎల్. డి. నిడదవోలు.

స్త్రీని సాటి మనిషిగా చూడాలనే మీ భావనలో ప్రజాస్వామ్యంమీద విశ్వాసం లేని స్త్రీని- పాలించ మనడం

★ ఏం? జీవచ్ఛవాల్లాంటి వాళ్ళని కూడా ఓట్లు వేయించుకుందుకు మోసుకు వస్తారే – అప్పుడీ భావన వుండదా – మీ కెవరికీ? 'మంచి' బలం కావాలి కాని మిమ్మల్ని మనిషిగా చూడడం – ప్రజాస్వామ్యానికి ద్రోహం' అనే మిమ్మల్ని ఏమనాలో నాకర్థం కావటంలేదు స్త్రీలు సంఘటిత శక్తిగా లేరు కనుక 'ఆడ' ఓట్లతో గద్దె ఎక్కుతున్నారు కాని కాస్త తెలివి మీరి మీ కెందుకెయ్యాలి ఓటు? అని అడిగి – వేయని రోజున – తెలుస్తుందామె శక్తి.

ఎస్. కె. ఎస్. బెంగుళూరు

అక్కయ్య ప్రేమలో ఎక్కువ మంది పడిపోడానికి కారణం?

★ చిన్న పిల్లల రోగాల్లాగా యిదీ వయస్సుతోపాటు వచ్చే జబ్బు – త్వరగా వచ్చిపోతే – సుఖం 'ఎల్' బోర్డు అంటే

★ ఎల్ బోర్డు – ఉంటే ఆకారు కింద తమరు పడితే ఆ తప్పు తమరిదేగాని – తోలేవారిది కాదని!

మనిషి సాధించని దేమైనా ఉందా?

★ ఉంటూనే వుంటుంది

ఎల్. వి. ఆర్. పెదరావూరు

జీవితంలో ఎదురయ్యే ప్రతి విషయాన్ని సమస్యాత్మకంగా ఆలోచించాలా? లేక ఎదురయ్యే సమస్యలను సాధారణ విషయంగా తీసుకోవాలా?

★ నాకు తెలియదు బాబూ, నేనైతే – 'వరదొస్తుందని' అటకెక్కి కూర్చొను వరదొచ్చాక ఎక్కి కూర్చుంటాను

వై. వి. టి. విజయవాడ.

నాకు జీవితంలో ఉద్యోగం సంపాదించడం గగనం అయిపోతోంది మీ రైనా

★ సారీ, నాకలా రికమెండు చేయడం అలవాటు లేదు నేను నావిల్లల కాలేజీ సీట్లకే తిరగ లేదు! ఉద్యోగాలకి తిరగలేదు

మనోహర్, బాపట్ల

ఉన్న తప్పును ఎత్తి చూపితే కొందరు ఒప్పుకోరెందుకు?

★ అది మానవనైజం, ఎవరికేనా సరే పుల్ల విరిచినట్టు కాకుండా చెప్పడం అవసరం, అంతే కాదు 'మన' గొప్ప ప్రదర్శించు కొందుకు ఎదుటివాడి తప్పు లెంచడం కూడా – తప్పు

ఎమ్.ఎస్.– మంగళగిరి

నేడు స్త్రీ వలన సమాజం పాడవుతోంది ఎలా?

★ వారిని లేకుండా చేస్తే సరి!


స్త్రీ సరైన కట్టుబాట్లతో వున్నప్పుడే దేశం ముందుకు నడుస్తుంది ఏమంటారు?


ఏమంటాను శర్మగారూ, మేం మగవాడు నీతి తప్పడంవల్లే దేశం యిలా మంది పోతోంది అనుకుంటూంటే!

వి. ఎస్. కోరాపుట్

మగువలో ఉన్న నిషాకు మధువులో వున్న నిషాకు తేడా ఏమిటండి!

★ ఒకటి తల కెక్కితే దిగదు రెండోది దిగిపోతుంది అంతే





పాలు మాత్రమే తీసుకుంటున్న మీ పాప ఘన పదార్థాలకి సులభంగా మారేలా చూడండి...

నెస్టమ్: సున్నితమైన మార్పు కోసం ప్రత్యేకంగా రూపొందించిన బేబీ సీరియల్

మీ పాపకి మీరు ఎంతో మంచి ఆహారం యివ్వాలనుకుంటారు. అందుకే మీరు పాపకి చనుపాలు యిస్తారు. మీరు యివ్వగలిగిన వాటిలో ఎంతో పోషకత్వం కలిగి, సులభంగా జీర్ణమయ్యే ఆహారం అదే.

పాపకి నాలుగు నెలలు నిండాక, పాపకి ఆహారంలో ఘన పదార్థాలు కావాలి. కాని పాప జీర్ణం చేసుకునే విధానం యింకా సున్నితంగా వుంటుంది అందుకే పాపకి సులభంగా జీర్ణమయే సీరియల్ కావాలి. నెస్టమ్ వంటిది

బియ్యంతో తయారు చేయబడినది కావడంతో నెస్టమ్ మొదటి ఘన పదార్థంగా సరియైనది. పోషకాహార నిపుణులు సీరియల్‌లలో ఎంతో సులభంగా జీర్ణమయే దానిగా దీనిని అంగీకరిస్తారు.

పాలతో కలిపి తయారు చేసినప్పుడు నెస్టమ్ పోషణ శక్తి విషయంలో పరిపూర్ణమైన ఆహారం. అత్యవసరమైన పోషక పదార్థాలన్నీ అందులో ఉంటాయి అందులోని విటమిన్‌లు మీ పాప చర్మానికి మెరుపు, కళ్ళకు కాంతి యిస్తాయి పాప రోగ నిరోధక శక్తి పెరుగుతుంది నెస్టమ్‌లో, ఆరోగ్యవంతమైన రక్తం కోసం ఇనుము, దృఢమైన ఎముకలు, పండ్ల కోసం కాల్షియం కూడా ఉన్నాయి.

పాలతో కలిపిన నెస్టమ్ బహు ఉపయోగకారి ఉడకబెట్టిన పండ్లతోను, వండి, గుజ్జుగా చేసిన కూరగాయలతోను, పప్పులతోను కూడా కలిపి తినిపించవచ్చును

ఇక మీ డాక్టర్‌ని సంప్రదించి మీ పాపకి నెస్టమ్ ఇవ్వడం ప్రారంభించండి.

ఉచితం!

మీ పాప తన ఆహారంలో మార్పుకి ఇష్టపడతాడు. కాబట్టి ఉచితంగా లభించే నెస్టమ్ వంటల ఫోల్డర్ కోసం వ్రాయండి!


నెస్టమ్
పోస్ట్ బాక్స్ నం. 6016 న్యూ ఢిల్లీ-110 008.





ఇనుము, విటమిన్‌లతో బలపరచబడింది

తయారు చేయడం సులభం



ముందుగా మరిగిన వెచ్చని పాలు పోయండి	నెస్టమ్ వేసి కలపండి	తినిపించడానికి తయారు

నెస్టమ్®

బేబీ సీరియల్

పాలతో కలపండి

NESTLÉ

SAA/FSL/N/3150 TELU

మమకారమే ఆరనిజ్యోతి

శ్రీమతి జి. భవానీ కృష్ణమూర్తి



"హలో డాక్టర్!" అతి పరిచయమైన కంఠధ్వని విని తలెత్తి చూసి, "హాయ్ కమలా!" రిలాక్సింగ్‌గా వెనుక్కి వాల్లబడుతూ కమలని ఆహ్వానించాను.

"ఏమిటిలా బయల్దేరావ్?" అడిగాను నవ్వుతూ

"మిమ్మల్ని చూసిపోదామని తమరెలానూ యమ బిజీ తమరి దర్శన భాగ్యం కోసం మేమే తిప్పలు పడాలిగా మరి."

"కొయ్యి కోయ్ కోతలు! ఊరక రారు మహాత్ములు అన్నారు పెద్దలు. ఏదో పని లేకుండా నువ్వు మా ఆస్పత్రికి ఎందుకొస్తావు?"

"మహాత్ములు అనే పదం మీబోటివారికేగానీ, మాబోటి వారికి కాదు" అంది కమల భుజాన ఉన్న హేండ్ బేగ్ తీసి టేబుల్ మీద పెడుతూ

"మనందరం ఒక బోటులో ప్రయాణిస్తున్న వాళ్ళమేనోయ్. ఊ! ఇంక రూటు మార్చు తల్లీ. నీ భాష వినలేక చస్తున్నాను" చిరుకోపం ప్రదర్శించేసరికి కమల నవ్వేసింది.

కమల, నేను చిన్ననాటి స్నేహితులం తల్లి దండ్రుల ఉద్యోగ రీత్యా కొన్నాళ్ళు వేరు వేరు ఊళ్ళు తిరిగినా భూమి గుండ్రంగానే ఉందన్నట్టు చివరికి ఒకే చోట స్థిరపడ్డాము.

కమల సెక్రెటేరియట్‌లో పని చేస్తోంది. ఆఫీసు నుంచి ఇంటికి వెడుతూ అప్పుడప్పుడూ నా డిస్పెన్సరీకి వచ్చి కాసేపు కూర్చుని కబుర్లు చెప్పి మరీ ఇంటికి వెళ్ళటం అలవాటు.

"ఏమిటే కమలా, కబుర్లు?" అడిగాను

"ఏమున్నాయి కరుణా మామూలే ఈమధ్య నాలుగైదు రోజుల నుంచి అత్తయ్యకి ఒంట్లో బాగుండటం లేదు నీ దగ్గరకు తీసుకొద్దామని ఎప్పటికప్పుడే ప్రయత్నం కానీ, వీలు కుదిరి చస్తేనా? ఇంక ఈ వేళ మావయ్యగారికి చెప్పాను పొద్దున్న వచ్చారా?" అడిగింది కమల.

"ఆ! వచ్చారు."

"ఈ మధ్య ఆవిడ ఆరోగ్యం బొత్తిగా బాగుండడం లేదే. మందులూ అవీ రాసిచ్చావా?" దాని గొంతులో అత్తగారి ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది

"కమలా! ఆవిడ వచ్చింది డాక్టరు కరుణ దగ్గరకి అన్న విషయం గుర్తుందా నీకు? నా దగ్గరకు రావడం అంటే రోగానికి దూరం అయినట్లే అన్నాను, గొంతులో కించిత్తు గర్వాన్ని మేళవిస్తూ

"అందుకే అత్తయ్యకి నువ్వన్నా, నీ వైద్యమన్నా గురి ఎక్కువ. నేనే దగ్గరుండి తీసుకొద్దామని నాలుగు రోజుల నుంచీ ప్రయత్నం కుదిరి...."

"అబ్బా! ఇంక సుత్తి ఆపవోయ్" విసుగ్గా అన్నాను.

"సర్లే! ఇంతకీ అత్తయ్యగారి అనారోగ్యం ఏమిటి?"

"చెప్పమంటావా?" కుర్చీలో ఇబ్బందిగా కదిలాను

"బాగుంది. నేనింత దూరం నిన్ను వెతుక్కుంటూ వచ్చింది ఈ విషయం కనుక్కోడానికి కాకపోతే మరెందుకనుకుంటున్నావు?" ఈసారి కమల నా మీద ధ్వజమెత్తింది, విసుగుతో.

"అదీ, ఇప్పుడు దొరికావు దొంగవి ఇందాకా ఊరక రారు మహాత్ములు అంటే పెద్ద ఫోజు కొట్టావుగా"

"అబ్బ వేళాకోళం చాలుగానీ, అసలు సంగతి చెప్పు"

"ఒకె! ఇక ఇప్పుడు డైరెక్టుగా పాయింటుకి వచ్చేస్తాను. కమలా! నువ్వు ఉద్యోగం చెయ్యకపోతే గడవదా మీ సంసారం?" నేనిలా సూటిగా అడిగేసరికి కమల కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"అంటే.... నీ ఉద్దేశ్యం...."

"నా ఉద్దేశ్యం కాదే పిచ్చి ముద్దూ చంటి, వెంటి అయిన ముగ్గురు పిల్లల్ని మీ అత్తగారి మీద వదిలేసి నువ్వు టింగు రంగా అంటూ ఉద్యోగం చెయ్యడం ఏమిటి?"

"కరుణా! మా అత్తగారు అలా నీతో అన్నారా?"

"కమలా! నువ్వు అపార్థం చేసుకోవద్దు, ఆవిడకి పెద్దగా అనారోగ్యం ఏమీ లేదు పెద్ద వయస్సు, దానికి తోడు ఈ ఎండలు. దానితో కాస్త నీరసం

నిస్త్రారణ అంతే కానీ ఆవిడ మనస్సుని ఏదో విషప్పురుగు తొలుస్తోంది "

"అంటే "

"అబ్బబ్బా! ఆ 'అంటే' 'కొంటే'లు కాస్సేపు కట్టి పెట్టు నేచెప్పేది పూర్తిగా విను" విసుక్కున్నాను

"సరే చెప్పు" ముఖం ఇంత చేసుకుని, నేనేం చెప్తానో అనే ఆరాటంతో నా మొహంలోకి చూస్తోంది కమల

"కమలా! నువ్వు ఉద్యోగం చెయ్యక తప్పనప్పుడు పిల్లల్ని చూసుకోడానికో ఆయాని పెట్టుకోవచ్చుగా "

"ప్లీజ్, కరుణా, చెప్పేదేదో సరిగా అర్ధమయ్యేలా చెప్పరాదూ?" కమల ఆత్రంగా అడుగుతుంటే నా మనస్సు విలవిల్లాడింది ఆ రోజు ఉదయం కమల అత్తగారు నాతో అన్న మాటలు గుర్తొచ్చాయి

"అమ్మాయ్! దాని మానాన అది టింగురంగా అంటూ తిరిగొస్తుంది ఆ పిల్లలు ముగ్గుర్నీ సముదాయించలేక నా ప్రాణం పోతోందనుకో నేను కన్న ఐదుగురు పిల్లల్ని పెంచడం, పెద్ద చేయడం, పెళ్లి పేరంటాలు, పురుడు పుణ్యాలు అన్నీ అయ్యాయనిపించి 'కృష్ణా రామా' అనుకుంటూ కూర్చోవచ్చనుకున్నాం ఇప్పుడు ఈ వయస్సులో ఆ పని పిల్లల బాధ్యత ఏమిటి చెప్పు మాకు? ఇంతకీ ఆయనగారు రిటైరవ్వడం, వాళ్ల పంచ బ్రతకాల్సి రావడం మా ప్రారబ్దం అనుకో", ఆవిడలా అంటూంటే ఎలాగో అనిపించింది తనకి

"ఆవిడన్నదీ నిజమే ఈ కమలకి అసలు బుద్ధి లేదు " అని కమలని బాగా తిట్టుకుంది కూడా తను కానీ, వెంటనే కమల ఉద్యోగంలో చేరడానికి ఎదురైన పరిస్థితులు వారి కుటుంబ పరిస్థితులు గుర్తొచ్చి ఆ ప్రయత్నం మానుకుంది తను

ఏది ఏమైనా ఈ విషయం కమల చెవిన వేసి ఈ సమస్యకో పరిష్కార మార్గం చూడాలి అందుకే అసలు ఫోను చేద్దామనుకుంటూంటే కమలే వచ్చింది ఈలోగా

"కరుణా! ఏమిటలా బొమ్మలా కూర్చుండిపోయావ్?" కమల రెట్టించడంతో ఆలోచనల నుంచి తేరుకుని అసలు విషయం చెప్పేశాను

నర్స్ తీసుకొచ్చిన కాఫీ తాగేసి భారంగా నిట్టూరుస్తూ లేచి వెళ్లిపోయింది కమల

* * *

ఆ రోజు కమల ఆఫీసు నుంచి ఇంటికొస్తూ సమారు ముఫ్ఫై ఏళ్ల నడి వయస్సు స్త్రీని వెంటబెట్టుకుని వచ్చింది

చంటాడికి పాలు పడుతున్న సీతా రామయ్య కమలనీ, ఆవిణ్ణీ మార్చి మార్చి చూసింది

కమల 'అత్తయ్యా! రేపటి నుంచీ పిల్లల్ని ఈవిడ చూసుకుంటారు " అంది అత్తగారితో ఆవిణ్ణి పరిచయం చేస్తూ

"అదేమిటే నేను చూస్తూనే ఉన్నానుగా " దీర్ఘం తీసిందావిడ

"మీకు విశ్రాంతి అవసరం అని కరుణ చెప్పింది మీకు కాస్త ఆ నీరసం అదీ తగ్గే వరకూ ఈవిడ చూసుకుంటారు" అని చెప్పి ఆ వచ్చిన ఆవిడతో "మామీ! రేపటినుంచి రండి పొద్దున్న ఎనిమిది, ఎనిమిదిన్నరకి వచ్చి సాయంకాలం ఆరు గంటల దాకా ఉంటే చాలు ఈ పిల్లల్ని చూసుకుంటూ అత్తగారికీ, మావగారికీ వేళకి మందులు అవీ ఇస్తూ ఉండాలి" అంది

"అలాగేనమ్మా రేపుదయం వస్తాను" అంటూ వెళ్లిపోయిందావిడ

కాళ్ల కడ్డం పడుతున్న చంటాణ్ణి ఎత్తుకుని లోపలికి నడిచి వంట ప్రయత్నం మొదలు పెట్టింది కమల

మరునాటి నుంచీ చీకటితోనే నిద్ర లేచి వంట ముగించి, అందరికీ భోజనాలు పెట్టి తను తినీ, తినకే హడావిడిగా ఆఫీసుకి పరుగెత్తడం, మళ్లీ సాయంకాలం పొద్దు గూకేక ఇల్లు చేరి మళ్లీ వంట భోజనాలు కమల యాంత్రిక జీవనంలో మార్పు లేదు

"హలో! ఆ! డాక్టర్ కరుణా స్పీకింగ్" పేషెంటుని పరీక్ష చేస్తూనే ఫోను ఎత్తి అన్నాను అలవాటుగా

"హలో డాక్టర్! నేను కమల భర్త రాజారావుని. మీరు వెంటనే బయలుదేరి ఒకసారి మా యింటికి రావాలి"

"వాటీజ్ ద మేటర్? వాట్ హేపెన్డ్" ఆత్రంగా అడిగాను

"కమలకి ఒంట్లో బాగా లేదు మా కెందుకో భయంగా ఉంది" రాజారావు గొంతులోని ఆదుర్దా గమనించి వెంటనే బయలు దేరాను

నేను వెళ్ళేసరికి కమలని ఒడిలో పడుకో బెట్టుకుని కాఫీ తాగిస్తోంది అత్తగారు సీతారావమ్మ

రాజారావు నాకు ఎదురొచ్చి లోపలికి తీసుకెళ్ళాడు


కమలని చూస్తే డాక్టరునైన నాకే చాలా భయం వేసింది రెండు మూడు నెలల్లో ఇంత మార్పా?ఆశ్చర్యపోయాను


మనిషి బాగా చిక్కిపోయి ఎముకల పోగులా తయారైంది కళ్ళకింద నల్లని చారలు పక్కనే కూర్చుని పరీక్షచేసి ఇంజక్షను ఇచ్చాను

" ఏమిటే మరీ ఇంత ఇలా తయారైంది? దానికి తోచకపోతే, మీరైనా నా దగ్గర కోసారి తీసుకురావాల్సింది కనీసం నాకు ఫోను చేసి ఉన్నా నేనైనా వచ్చేదాన్ని నాలుగైదుసార్లు ఆఫీసుకి ఫోను చేస్తే మామూలు మాటలే తప్ప తనకి ఆరోగ్యం బాగా లేదని మాట మాత్రంగానైనా చెప్పలేదే ఇది" అన్నాను కమల ముంగురులు సవరిస్తూ

ఏం చెప్పాలో తోచక చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు రాజారావు

"ఇది ఇలా తయారవ్వడానికి పాపిష్టిదాన్ని నేనే కారణం తల్లీ నా బిడ్డ పెళ్ళికోసం అప్పులుచేస్తే అవి తీర్చడానికి వేరే మార్గంలేక దీన్ని ఉద్యోగంలో పెట్టాడు నా కొడుకు పెళ్ళికి చేసిన అప్పులు తీరకుండానే పురుళ్ళు పుణ్యాలకి మళ్ళీ అప్పులు, నేను నీతో ఏదో మాట వరసకి అంటే నన్ను శ్రమ పెట్టడం ఇష్టంలేక ఈ ఆయాని పెట్టింది మొగుడు పెళ్లాం ఇద్దరూ సంపాదిస్తున్నారు కదా ఆయాకో వంద రూపాయ లివ్వలేరా అనుకున్నానే గానీ, ఇద్దరి సంపాదనలో మూడు వంతులు అప్పులు తీర్చడానికే పోతోందని, ఆలోచించలేక పోయాను ఆయాకి ఇవ్వాల్సిన వంద రూపాయల కోసం రెండు బస్సులు





దీపావళి కథలపై వ్యాసరచన పోటీలో మూడవ బహుమతి రు.100/- పొందిన వ్యాసం

సామాజిక సమస్యల చిత్రీకరణ

పోటీకి ఎన్నిక అయిన కథలన్నిటిలో సామాజిక సమస్యల చిత్రీకరణ ఉండటం హర్షించదగిన విషయం. ఎంపిక అయిన కథలను వాటి స్థాయిని అనుసరించి వరుస క్రమంలో సమీక్షించాను.

నాకూ ఓ ముహూర్తం పెట్టవే నాన్నా!

మధ్య తరగతి కుటుంబాలని వేధిస్తున్న సమస్యని రచయిత తీసుకున్నారు. తండ్రి అందరి పెళ్ళిళ్ళకి ముహూర్తం పెడుతూ ఉంటాడు. వాళ్ళ పెళ్ళిళ్ళు ఈయన ముహూర్తాలకి ఖచ్చితంగా అవుతాయి అని చెప్తూ ఉంటాడు. కాని తన కూతురు వివాహం ఎప్పుడు జరిగేది మాత్రం చెప్పలేడు. తన వివాహం కాకుండా తల్లి తండ్రులకి భారంగా ఉంటున్న ఒక పడుచుపిల్ల మనసులోని భావాలను హృదయానికి హత్తుకునేలాగున చూపించారు.

నేనేం చెయ్యనే, చెప్పవే అమ్మా?

ఈ కథ పిల్లల పెంపకాన్ని గురించి చెపుతుంది. పిల్లల భవిష్యత్తుని తీర్చిదిద్దవలసిన బాధ్యత మనపై ఉందంటూనే ఆ విషయాన్ని మనం విస్మరించి వాళ్ళని ఏవిధంగా నెగెటివ్‌గా పెంచుతామో చక్కగా రాశారు. చిన్నప్పటి నుంచి పిల్లలకి ఆశక్తి ఎక్కువ అవుతుంది. మనం ఏది చెప్పినా నిజమేనని నమ్ముతారు. పసితనం నుండే వారిలో తార్కికశక్తి పెంపొందేట్లు చూడాలని బోధ చేశారు.

మ్రోగని మువ్వ

ఈ కథ భమిడిపాటి వారి కీర్తిశేషులు నాటకాన్ని గుర్తుకు తెస్తుంది. ఒకప్పుడు తోక చుక్కలా వెలిగి తమవరి మిగిలిన కళాకారుని దుస్థితిని గురించి రాశారు. బతికి ఉన్నప్పుడు ఎంగిలి మెతుకులు వేయని మనం చచ్చిపోయిన తరువాత పిండ వంటలతో భోజనం పెడతాం. కథలో నవ్యత లేకపోయినా చెప్పిన పద్ధతి బాగుంది.

ఒంటెద్దు

ఈ కథ డబ్బు ఉన్న వాళ్ళ మూర్ఖత్వానికి అద్దం పడుతుంది. ఇతరుల బాధలు విచారించక పోవడం తామే పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అనుకోవటంవల్ల వచ్చే ఇబ్బందులు తెలిపారు. మూగ-జీవి తెలివిగా తన ప్రాణాలను తన యజమాని ప్రాణాలను ఏ విధంగా కాపాడింది తెలియపరిచారు. ఈ కథ ముగింపు రాజారాంగారి మరణం గుర్తుకు తెస్తుంది.

గురుస్సాక్షాత్

ఈనాటి విద్యా విధానానికి, సమాజ వ్యవస్థకి దర్పణం ఈ కథ. రమణయ్యగారి బోటి ఉపాధ్యాయులు కొందరైనా ఉండబట్టే శేషగిరిలాంటి కఠిన హృదయాలలో మార్పువస్తున్నది. కనీసం ఒక్కరి మనసయినా మారిస్తే ఆ ఉపాధ్యాయుడి జీవితం ధన్యం అయినట్లే.

తెల్లకాకి

ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలు ఏ విధంగా నలిగి పోతున్నారో చక్కగా తెలియపరచారు. నీతి నిజాయితీకి స్థానం ఏ విధంగా లేకుండా పోతున్నది. పెడమార్గాలని అవలంబించటాన్ని ఏ విధంగా ప్రోత్సహిస్తున్నది తెలియపరిచారు.

ఇ. రామారావు

మారి వెళ్ళాల్సిన దూరాన్ని బిక్క నడిచి వెళ్ళి నడచి వస్తోందట ఆపీసులో కాపి తాగడం కూడా మానేసిందట ఇందాకా ఆపీసులో కళ్ళు తిరిగి పడిపోయిందని తీసుకొచ్చిన దీనితోటి ఉద్యోగస్తురాలు ఈ విషయం చెప్తే విన్న నా గుండె చెఱువైందనుకో తల్లీ ఇప్పుడు దీనికేమైనా అయితే నా కొడుకు గతీ ఈ పసివాళ్ళ గతి ఏమిటమ్మా? అది తిరుగుతూంటేనే మాకూ సంతోషం నా కొడుక్కీ సుఖం ఈ ఇంటికీ కళ డబ్బు ఇవాళ కాకపోతే రెపు సంపాదించుకుంటాం మనుషులుపోతే ఆ లోటు మళ్ళీ పూడ్చుకోగలమా? అంత పెద్దావిడ వలవలా ఏడుస్తూంటే నిజంగానే నాకు చాలా జాలేసింది ఆలోచన లేకుండా అలా ప్రవర్తించిన కమలమీద కోపం కూడా వచ్చింది కానీ అంతలోనే వారి కటుంబ పరిస్థితీ ఆర్థిక ఇబ్బందులు తెలిసిన నేను కూడా సీతా రావమ్మగారు అన్న మాటలు పట్టుకుని కమలని హెచ్చరించడం గుర్తొచ్చి గిల్టీగా పీలయ్యాను

కమలకి చిన్నతనం నుంచీ ఆత్మాభిమానం ఎక్కువ ఎవరిచేత మాట పడదు తన కారణంగా మరొకరు ఏమాత్రం బాదపడడము సహించదు అత్తగారు నాతో చెప్పడం నేను తనని హెచ్చరించడంతో ఆమె మనస్సు గాయపడినట్లుంది తనని తాను హింసించుకుంటూ అత్త మామల్ని సుఖ పెట్టడానికి అహర్నిశలు పాటుపడి చివరికి ఈ స్థితికి వచ్చింది అప్పుడు నా

మమకారమే ఆరని జ్యోతి

దగ్గర కళ్ళ నీళ్ళు పెట్టుకున్న ఆ అత్తగారే చిత్రంగా మారిపోయి ఆ కోడలి ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ కంట తడిపెట్టుకుంటోంది ఒకరిపట్ల ఒకరికి ఎంతటి అభిమానం? ఎంతటి అనురాగం! అత్తల ఆరళ్ళు కోడళ్ళు కొంటితనాలు లోక సహజం కానీ అవి మితిమీరి ఒకరి ప్రాణాలు బలిగొనే పరిస్థితి ఏర్పడడంకంటే విచారించాల్సిన విషయం ఏముంటుంది? ఒకరిపట్ల ఒకరికి అభిమానం ఉండాలి ప్రేమ భావం పొంగి పొర్లాలి అత్తే తల్లి లాంటిది అని కోడలు అనుకుంటే కోడలే కూతురని అత్త అనుకుంటే – అనుకోగలిగే విశాల హృదయాన్ని ఇరువురూ పెంపొందించుకోగలిగితే ఏ చికులు చింతలు ఉండవు

ఆమ్మా కమలా! ఆప్యాయత పొంగిపొర్లుతున్న గొంతుతో పిలుస్తున్న సీతా రావమ్మని తృప్తిగా చూశాను

ఎలా ఉంది! కమల చేతిని చేతిలోకి తీసుకుంటూ అడిగాను

నాకేనే బాగానే ఉన్నాను నువ్వలా పరుగెత్తుకొచ్చావేమిటి? అయోమయంగా వర అత్తగార్ల వైపు చూసింది కమల

నువ్వు ఆపిసులో కళ్ళు తిరిగి పడిపోయావని నీ స్నేహితురాలు తీసుకొస్తే నాకు కాళ్ళు చేతులు ఆడక అబ్బాయికి పోను చేశాను వాడొచ్చి కరుణకి పోను చేశాడు నేనేదో చాదస్తంగా కరుణతో అంటి

అబ్బెబ్బే! అదేం కాదత్తయ్యా ఏదో కళ్ళు తిరిగాయి అంతే అనేసింది కమల కంగారుగా.


ఆమాత్రం అర్థం చేసుకోలేని అమాయకురాలిని కాదమ్మా నువ్వు ప్రాణాలమీదికి తెచ్చుకుంటూ అందించే సుఖం మా కొద్దే తల్లీ ఒరే అబ్బాయ్! ఆ ఆయమ్మకి ఇవ్వాల్సిన డబ్బు లెక్క చూసి ఇచ్చెయ్. కమల కొన్నాళ్ళు విశ్రాంతి తీసుకుని అప్పుడు ఆఫీసుకి వెడుతుంది పిల్లల్ని నేనే చూసుకుంటాను. దీని ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదు అప్పులు అవే మెల్లగా తీరుతాయి పోతే పది రూపాయలు పచ్చిగా పోతాయి ఆ! అంతే! ఖచ్చితంగా చెప్పేసింది సీతారావమ్మ

రాజారావు డబ్బు లిచ్చేసి మామిని వెంటనే పంపించేశాడు కమల వారిస్తున్నా వినకుండా.

మరి కాస్సేపు కబుర్లు చెప్పి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి లేచి బయటికి నడుస్తున్న నేను. వివిధ భారతిలో నుంచి మమకారమే ఆరని జ్యోతి, అది మదిలోన సుఖము శాంతి బాలు సుశీల యుగళ గీతం విని ఒక్క క్షణం అలాగే నిలబడి పోయాను.

అందరూ అలా ఆలోచించ గలిగితే ఈ ఆత్మహత్యలు హత్యలు హింసాకాండలు జరిగేవా?

కట్నాలకోసం మాట పట్టింపుల కోసం అపార్థాలు పెంచుకుని చివరికి ప్రాణాలు బలి తీసుకునే ఈ పరిస్థితులెప్పుడు మారతాయో? దీర్ఘంగా నిట్టూర్పుస్తూ మెల్లగా నడవ సాగాను □



'మాయామోహిని'లో జయమాలిని, సంగీత

"కాల రుద్రుడు"లో ప్రజల మనిషి

సోఫాలో కూర్చొని పేపరు చదువుకుంటున్న రంగనాథం (గొల్లపూడి) ఎవరో వచ్చిన అలికిడికి ఉలిక్కిపడి, పక్కకు తిరిగాడు. కొన్ని సంచులతో వచ్చిన రుద్రయ్య (త్యాగరాజన్)ను చూసి, "ఎవరు కావాలి? దారి తప్పి వచ్చి ఉంటావ్!" అన్నాడు.

"మాట తప్పడం, దారి తప్పడం రుద్రయ్యకు అలవాటు లేదు. అందులో - అమాయకుల ప్రాణాలు సునాయాసంగా తీసే నీలాంటి వాళ్ళ దారి వాడికి బాగా తెలుసు". అంటూ రుద్రయ్య సంచుల్లోంచి అస్థికలు కింద పోశాడు.

రంగనాథం గుడ్లు మిటకరించాడు. "ఏమిటవి?"

"నువ్వు చంపిన అమాయక జీవితాల అవశేషాలు. కూలిన బడిలో కూరుకు పోయిన పిల్లల ఎముకలు. ఈ చిన్నవి పిల్లలవి. ఈ పెద్దవి పాపం– పాఠాలు చెప్పే టీచర్లవి. బాగా చూడు. అన్యాయంగా, అమానుషంగా నీ కల్తీ సిమెంటుకి బలైన జీవితాలను చూడు. 'ఏం సమాధానం చెప్తావ్?"

"నిన్ను చూడగానే అనుకున్నాను నీ మెదడు దెబ్బతినుంటుందని. స్మశానానికి తీసుకెళ్ళవలసిన వాటిని ఇక్కడికెందుకు కష్టపడి మోసుకొచ్చావ్?"

"త్వరలో నువ్వు కూడా ఇలాగే మారుతావని గుర్తు చెయ్యడానికి. స్మశానంలో నీ గొయ్యి కూడా సిద్ధం చేశానని చెప్పడానికి."

"నోర్ముయ్! అసలు నువ్వెవరు?"

"కాలరుద్రుణ్ని". అంటూ రుద్రయ్య చివాలున కత్తి తీశాడు. ఇంతలో ఏదో చప్పుడయ్యేసరికి పరదాల చాటున దాక్కున్నాడు.

రంగనాథం భార్యవచ్చి, హారతి చూపించి, రంగనాథం కాళ్ళ మీద పువ్వులు పడేసి, దణ్ణంపెట్టింది.

చిత్తర చూపులు చూస్తూనే "ఏమిటో నీ చాదస్తం." అన్నాడు రంగనాథం.

జానకి తల ఎత్తింది. "ఏమిటండీ చెమటలు పట్టేశాయి?" అంది.

"అబ్బే.... ఋతువులు మారిపోతున్నాయి. చలికాలంలో ఎండ, ఎండా కాలంలో చలి ఎక్కువవుతోంది. అంతా కాల మహిమ.." అంటూ రంగనాథం లేచి, మేజా వద్దకు వెళ్ళి, మెల్లగా సొరుగులోంచి రివాల్వర్ తీసుకుని, పరదాల వద్దకు వెళ్ళాడు. అంతే... అవాక్కయి పోయాడు.

రుద్రయ్య అదృశ్యమయ్యాడు!

గోటేటి సమర్పణలో జి. నారాయణరావు నిర్మించే శ్రీ సద్గుణ సినీ ఆర్ట్స్ "కాలరుద్రుడు" చిత్రానికి కట్టా సుబ్బారావు దర్శకుడు.

నేను ముగ్గు వేస్తున్నట్టుగా ఫోటో తీస్తారా? మరి ముగ్గు తొందరగా వెయ్యండి, దాని ముందు నిలబడి దిగుతాను !



సీరియల్

ఎదవీణ మోగినవేళ

"కృష్ణజ"

(గత సంచిక తరువాయి)

ఈసారి శ్రీధర్ తెచ్చిన కాగితాలను చూస్తూ మరింత ఆవేశ పడిపోయింది సాకేత

రిజిష్టరు పెళ్ళికి అప్లికేషను కాగితాలు

'శ్రీధర్ నామాట వినవెందుకు ? నీ పంతం నీ మొండితనం నీదేనా ? నేనంటే అప్పుడూ ఇప్పుడూ నీకెందుకంత లోకువ "

ఆమె కళ్ళలో నీళ్ళు సుళ్ళు తిరిగాయి

ఆ కన్నీళ్ళు చూసిన శ్రీధర్‌కు జాలివేసింది

"నా సత్య నా బంగారుకు ఇక ముందు కన్నీళ్ళ అవసరమే లేకుండా కాపాడుకుంటాను సత్యా . ప్లీజ్ క్షమించు నిన్ను కష్టపెట్టక తప్పడంలేదు అనుకున్నాడు మనస్సులోనే పైకి మాత్రం తన ధోరణిలో, "పెళ్ళయ్యాక అంతా నీ యిష్టమే అప్పటివరకూ మాత్రం నా యిష్టం సాగాలి ఒకే

పెళ్ళి పెళ్ళి పెళ్ళి కడుపుతో ఉన్న దానికి పెళ్ళి ఛీ ఛీ

నేను నేను గర్భవతిని శ్రీధర్ "

"ఆ విషయం నాకు తెలుసు '

తెలిసీ "

అయితే ఏం ?"

"నీ బిడ్డ కాని బిడ్డకు తండ్రిని అని చెప్పుకోడానికి నీకు సిగ్గులేదూ ?'

అతనికి కోపం రావాలనే కఠినంగా అంది సాకేత

శ్రీధర్ ఎప్పటిలా నవ్వేశాడు

'వాటీజ్ దేర్ నువ్వు తల్లివి అయినప్పుడు నేను తండ్రిని కానా ?"

'నాకు తప్పదు నీకేం ఖర్మ చక్కగా ఓ లక్షణమైన పిల్లను చూసి పెళ్ళి చేసుకోక "

"పోనీ, నువ్వే ఓ పిల్లను చూసి పెట్టరాదూ ?

అతని కొంటె తనం ఆమెకు అర్థం అవుతూనే ఉంది

రోషంతో ఉడుక్కుంటూ మౌనంగా ఉండి పోయింది

జరిగిన కథ - 11 : స్వామీజీ చేసిన మోసం తెలుసుకున్న సాకేత కుమిలిపోతుంది. తన భర్త నపుంసకుడని స్వామీజీ ద్వారా తెలుసుకున్న సాకేత అత్త మామల ఇల్లు విడిచి పుట్టింటికెళ్ళి, తన వారి మధ్య చనిపోవాలని నిశ్చయించుకుంటుంది. మూడు రోజులు హాస్పిటల్‌లో బెడ్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె తన వాళ్ళ మధ్య కళ్ళు తెరిచింది. సాకేతను తను వివాహం చేసుకుంటానని డైవోర్సు కాగితాలపై సంతకాలు చేయమని బలవంతం చేస్తాడు శ్రీధర్. సాకేత సంతకాలు చేసింది.

'అచ్చు నీలాగే ఉండాలి ఆ కలువకళ్ళు పగడాల పెదవులూ ఆ కోపం రోషం అంతా అంతా నీలాగే 'ఉండాలి సుమా

ఏవిటీ మనిషి సిగ్గులేదు కోపం రాదు ఇక తనేం చేయడం

ఇదేనా నీ ధర్మ సందేహం

"కానీ, శ్రీధర్ '

'ఊఁ చెప్పు "

"ఆ బిడ్డకు తల్లిని కావాలని లేదు నాకు

కన్న తల్లితో కూడా చెప్పుకోలేని విషయం శ్రీధర్‌కు చెప్పి బరువు దించుకున్నట్లు ఊపిరి తీసుకుంది

తను వింటున్నదేమిటో అర్థంకానట్లు చూశాడు శ్రీధర్

తలదించుకుని మౌనంగా కూర్చున్న ఆమెను చూస్తున్న అతనిలో పూర్వపు అల్లరీ, ఆనందం, కొంటితనం స్థానే కళ్ళల్లో ఆలోచన చోటు చేసుకుంది

అతనలా చాలా సేపు ఆలోచనల్లో మునిగిపోయాడు

అతన్నే చూస్తూ కూర్చుంది సాకేత

కొంతసేపటికి అతను ఆలోచనల్లోనుండి తేరుకుంటున్నట్లుగా అడిగాడు, "సత్యా ఎన్నో మంత్ నడుస్తుంది?'

"థర్డ్ మంత్ "

"అయితే నేను డాక్టరును కన్సల్ట్ చేస్తాను ఆ తరువాత ఆలోచించుకోవచ్చు

'శ్రీధర్ నాకు భయంగా ఉంది

"భయం ఎందుకూ నేను లేనూ ?'

"పాపం కదూ ?"

"ఏవిఁటి ?' అర్థంకానట్లు అడిగాడు శ్రీధర్

"అదే అదే ఎబార్షన్ "

"నీ మొహం పాపమేమిటి ?"

అతనలా ప్రేమగా కసురుతుంటే హాయిగా అనిపించింది సాకేతకు ఆమెకు తెలియకుండానే

తనకు తెలియకుండానే తన బరువు బాధ్యతలను అతనికి అప్పగించింది

"తన కిష్టంలేని గర్భాన్ని తొలగించుకునే హక్కు స్త్రీకి ఉంది

శిశువుకు జన్మనివ్వడం, ఇవ్వక పోవడం అనేది కేవలం స్త్రీ ఇష్టం మాత్రమే "

అతను చెప్పేది వింటూ, కళ్ళప్పగించి అతన్ని చూస్తూ మంత్ర ముగ్ధలా ఉండిపోయింది

డాక్టరు సలహాతో సాకేతను హాస్పిటల్‌లో అడ్మిట్ చేశాడు శ్రీధర్ వారం రోజుల తరువాత ఆరోగ్యంగా ఇంటికి తిరిగివచ్చింది సాకేత

శ్రీధర్, సాకేత విడాకుల నిమిత్తం మాధవ్‌కు లాయర్ నోటీస్ పంపించాడు

కోర్టువరకూ వెళ్ళడం ఇష్టంలేని జానకమ్మా – మోహన్రావులు నలుగురు పెద్ద మనుషుల సమక్షంలో సాకేతకు విడాకులు ఇచ్చారు సాకేత భయంకరమైన దుస్స్వప్నంలాంటి వివాహం బంధంనుండి విముక్తురాలయ్యింది

క్రమంగా పూర్వపు కాంతి ఆమె కళ్ళలో చోటుచేసుకుంటోంది పెదవులు చిరునవ్వులు పూస్తున్నాయి

అయినా ఆమె నలుగురిలో కలిసేందుకు బిడియపడుతోనే ఉంది తన జీవితం అందరికీ చర్చనీయాంశం అవుతుందేమోననేదే ఆమె భయం శ్రీధర్ ఆమెకు ఎన్నో విధాలుగా ధైర్యం నూరిపోస్తున్నా, తరుచూ రకరకాల ఆలోచనలతో బేలగా మారే సాకేత వివాహంతోగానీ పూర్తిగా మారదనే విషయం గ్రహించాడు

ఆమె శ్రీధర్‌తో కూడా స్వేచ్ఛగానే మాట్లాడుతోంది

సాకేతలోని ఈ మార్పు ఇంటిల్లిపాదికీ ఆనందాన్ని కలిగించింది తిరిగి తనబిడ్డ మొహంలో పూర్వపు చిరునవ్వు చూడలేమేమో అని బెంగపెట్టుకున్న రాధమ్మాకూ, రాజారావుగారికీ శ్రీధర్‌లో దేవుడే కనిపించాడు.

శ్రీధర్‌కు సాకేతే లోకం

రంగు రంగుల భవిష్యత్తును దర్శిస్తూ చెప్పుకునే కబుర్లకు అంతుండదు సాకేత మనస్థితి చాలా విచిత్రంగా ఉంటోంది. అందుకో-బోయే అందమైన భవిష్యత్తు ఆనందం కలిగిస్తూంటే, గతం పీడకలలా మనస్సును తొలుస్తూంటే ఆనందం, భయం, బేలతనం అనుభవిస్తూ ఆరాటపడుతూ గడుపుతోంది .

"శ్రీధర్ "

" "

"మాట్లాడవేం "

"కోపం వచ్చింది "

"ఎందుకూ ?"

"శ్రీధర్ ఏమిటీ ఇంకా "

"ఏమని పిలవను ?"

"అదీ నేనే చెప్పాలా ఈ పాపాయిగారికి

"ఏవండీ అని పిలవనా ?"

"కాదు "

"మరి ?"

"ఇది వరలా "శ్రీ" అని పిలవాలి ఆ కమ్మని పిలుపుకు దూరమై ఎంత కాలమైందో తెలుసా ?"

ఆమె తల నిమురుతూ అన్నాడు శ్రీధర్

ఆ స్పర్శ ద్వారా అతనిలోని ప్రేమ వాహిని ఆమెలోకి ప్రవహిస్తూంటుంది

"మూడు సంవత్సరాలు "

"సత్యా! కోనేటి ఒడ్డున మొదటిసారి నువ్వు "శ్రీధర్" అని పిలిచినప్పుడు ఎంతబాధ వేసిందో తెలుసా ? నీకు వేల మైళ్ల దూరం అయినట్టుగా గింజుకుంది నా మనస్సు వేదన పడి . అప్పుడైనా ధైర్యం చెయ్యలేక-పోయాను. ."

"అప్పుడు నువ్వు ధైర్యం చేసినా నేను ఒప్పుకుని ఉండేదాన్ని కాదు "

"ఏం ?"

"అప్పటికే నాన్న మాటిచ్చారు ."

"నాకు మాత్రం ఈ తెలివితేటలే ఆనాడు ఉంటే నువ్వు ఒప్పుకోకపోయినా ఎత్తుకుపోయి ఉండేవాడిని ఎవరూ మళ్లీ నిన్ను ఎత్తుకుపోకుండా గుండెల్లో దాచుకునే వాడిని ."

ఆమె పెదవులనూ, కనులనూ, నుదిటినీ పదే పదే చుంబిస్తూ, స్పృశిస్తూ, జుట్టు నిమురుతూ కబుర్లు చెబుతుంటాడు శ్రీధర్. . అతని చేతులు క్షణం కూడా ఆమెను తాకకుండా ముద్దు చేయకుండా ఉండలేవు. .

ఆ ప్రేమ వాహినిలో తన్మయత్వం చెందుతుంది సాకేత

"శ్రీ ."

"అబ్బ. ..ఎంత కాలానికి సత్యా . ఈ జన్మకి పిలుపు మరి వినలేనేమో అని బాధపడ్డాను . ఏడ్చాను."

"శ్రీ నిజంగా నాకోసం అంత దిగులు పడ్డావా. .?"

సత్యా . సత్యా ' ఎంతబాధ పడ్డానో ఎలా చెప్పను . ఆ రోజులు గుర్తుకు వస్తే అసలు ఈ ఆనందం నిజమేనా ? అనే భయం కలుగు-తుంది ' ఆర్తిగా ఆమెను కౌగిలిలో ఇముడ్చుకుంటూ అన్నాడు శ్రీధర్

"శ్రీ, నీకు నేనంటే ప్రేమలేదనుకుని. . ఎంత ఏడ్చానో తెలుసా . ?" అప్పటికప్పుడే ఆమె కళ్లలో తడి చోటు చేసుకుంది .

"ప్చ్ ఏవిటో అంతా అలా అయిపోయింది నా జీవితం ఇక అయిపోయిందనుకున్నాను. సత్యా ఇప్పట్నించే నా జీవితం ప్రారంభం అని నాకేం తెలుసు ."


తిరిగి కబుర్లు ఎడతెగని కబుర్లు సంవత్సరాల కబుర్లు వేదనలూ కలబోతలు మధురమైన ఓదార్పులు భయాలూ మూగ-జాసలూ ఊరడింపులూ.


ఆ గది ఓ ప్రణయ ప్రపంచం

"శ్రీ "

"ఊఁ "







ఎదవీణ మ్రోగిన వేళ

"అత్తయ్యకు ఇష్టంలేదు కదూ ?"

ఏమో "

"నువ్వు చెప్పలేదా ?'

"లేదు '

'అసలు విషయం తెలుసా ?"

"అంటే ?'

"అదే నా విషయం "

"ఓ ఆ విషయమూ చెప్పాను . బాధ పడింది ."

"నాకు భయంగా ఉంది శ్రీ '

"పిచ్చి భయం ఎందుకు ? నేను లేనూ ఆదరించి ఆహ్వానిస్తే చుట్టపు చూపుగానైనా నాలుగు రోజులు ఉంటాం లేదూ జై పాతాళ భైరవీ అంటూ మన ఇంటికి మనం వెళ్ళిపోతాం "

"శ్రీ అత్తయ్య బాధ పడదూ ?"

"పడనీ సత్యా వాళ్ళవి అర్థంలేని బాధలు తెచ్చిపెట్టుకున్న కష్టాలు ఆమెకు ఆనాడే నాయిష్టం తెలుసు . కానీ తన ఇష్టం తన పట్టుదల నెగ్గించుకునేందుకే చూసింది ఆనాడు పిరికివాడినై నిన్ను పోగొట్టుకున్నాను కానీ ఈనాడు ఎవరికోసమూ నిన్ను ఒదులుకోలేను "

"శ్రీ కరుణ వస్తుందా . ?"

"ఆఁ. దానికీ లెటర్ వ్రాశాను మురళీ, తనూ ఆ రోజుకు వస్తామని వ్రాసింది "

"నాకేవిఁటో భయంగా ఉంది శ్రీ

'ఇలా. రా . నీభయం పోగొట్టేమందు నా దగ్గరుంది

"ఊహుఁ . నేను రాను నాకు తెలుసు . "

"పోనీ, నేనే వస్తాను "

శ్రీధర్ ఒక్కడుగు ముందుకు వేసి ఆమెను రెండు చేతుల్లోనూ పొదివి పట్టుకున్నాడు గుండెలకు హత్తుకున్నాడు ఆప్యాయంగా ఆ గుండె-నుండి ఈ గుండెకు అనురాగం, ప్రేమ, ధైర్యం ప్రవహించాయి

హృదయాలు స్పందించాయి. .

"సత్యా ."

"ఊఁ "

"భయం పోయిందా., ?"

పోయిందన్నట్టుగా చిరునవ్వుతో తల ఊపింది సాకేత

"మరొక్క వారం రోజులు. . వారం రోజుల తరువాత నిన్ను ఈ గుండెల్లో శాశ్వతంగా భద్రపరచుకుంటాను . ఎప్పుడూ ఎవరివల్లా భయం లేకుండా నా గుండెల్లో దాచుకుంటాను. "

సాకేత చేతులు అతని మెడకు హారంగా మారాయి

శ్రీధర్ పెదవులు, ఆమె మెడ ఒంపులో చెక్కిలిపై, అధరాలపై మధువులు కురిపించాయి

* * * *

వరండా గుమ్మంలో కూర్చుని పూజకు పత్తితో ఒత్తులు చేసుకుంటున్న పార్వతమ్మ ఇంటి ముందు రిక్షా ఆగడంతో 'వస్తున్నది ఎవరా ? అన్నట్టు పరకాయించి చూసింది

రిక్షాలోనుండి దిగిన వాళ్లను చూస్తూనే ఆమె ముఖం ఆనందంతో వెలిగిపోయింది .

కరుణా ఆమె భర్త మురళి .

రండి 'రండి అంటూ ఆహ్వానించింది కూతుర్నీ – అల్లుడ్నీ.

వాళ్ళు ఇంకా గుమ్మం ఎక్కకుండానే మరో రిక్షా ఇంటి ముందు ఆగడమూ, ఆ రిక్షాలోనుండి శ్రీధర్, సాకేత దిగడమూ చూసిన పార్వతమ్మ స్తంభించి-పోయింది

క్రొత్త బట్టలూ మెడలో దండలూ కలిసి జంటగా రిక్షా దిగిన వైనమూ ఆమెకు విషయం చెప్పకుండానే తెలిసిపోయింది

తను కన్నబిడ్డ నిన్నటివరకూ అమ్మా అమ్మా అంటూ తన కొంగు పట్టుకుని తిరిగిన బిడ్డ ఇంత సాహసిస్తాడనీ, తనను ఇంత అవమా-నిస్తాడనీ ఆమె కలలో కూడా ఊహించి ఉండదు జంటగా తన పాదాలు తాకుతున్న కొడుకునూ – కోడల్నీ ఆశీర్వదించి లేపింది

ఎంతో పెద్ద గొడవ జరుగుతుందనుకున్న నలుగురూ మొదట తెల్ల-బోయారు

ఆపైన రిలీఫ్‌గా ఫీలయ్యారు

"ఇలా దొంగతనంగా పెళ్ళి చేసుకోవాల్సిన ఖర్మేం రా తండ్రీ."

అమ్మా విషయం ఇదీ " అంటే నీ ఇష్టాన్ని కాదంటామా? అంది నిష్ఠురంగా

మనస్సులో కాస్త కష్టపెట్టుకున్నట్టు మాట్లాడినా తల్లి గొడవ పెట్టుకోకుండా ఆశీర్వదించినందుకు సంతోషించారు


పార్వతమ్మ గయ్యాళి కాదు

కాకపోతే తన మాటే నెగ్గాలనే పట్టుదల కొంచెం ఎక్కువ ఆ పట్టుదల-తోనే ఆనాడు సాకేతను తిరస్కరించింది కూతురు కులంకాని వాణ్ణి ప్రేమించాను అన్నప్పుడు మొదట నిర్ఘాంతపోయింది ఆ తరువాత వీల్లేదంటూ చాలా గొడవే పెట్టుకుంది పార్వతమ్మ

రంగనాధంగారికి మాత్రం పిల్లల వివాహ విషయాల్లో వాళ్ల ఇష్ట ప్రకారమే పెద్దవాళ్ళు నడుచుకుంటే మంచిదనే అభిప్రాయం. కరుణ

విజయ్ మిక్సి

55 నిమిషాలు నిర్విరామంగా
పనిచేయగలదు.



Vijay ® – *a friend of your family*

Associated Marketing Agencies
4-4-340/బి, గిరిరాజ్ లేన్,
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు 500 001

Jaisons/AMA/87/84

ఎదవీణ మ్రోగిన వేళ

పట్టుదల మొండితనంగా, మూర్ఖత్వంగా కనిపించేది పార్వతమ్మకు....

శ్రీధర్ అప్పటికే ఉద్యోగస్థుడై ఉండీ పెళ్ళికి పెడ మొఖంగా ఉండటం.. . కరుణ పట్టుదల.... పార్వతమ్మకు పులిమీద పుట్రలా వచ్చి పడ్డాయి.

కరుణ ఇంట్లోంచి వెళ్ళిపోయి అయినా సరే.. . మురళితోపెళ్ళాడేందుకు సిద్ధపడటంతో పార్వతమ్మ దిగిరాలేక తప్పలేదు... ఆనాడే తెలుసుకుంది ఆమె....

పిల్లలు పెద్ద వాళ్ళయ్యారనీ, అన్ని సమయాల్లోనూ తన ఇష్టం సాగదనీ .

ఆనాడు, కరుణ ఇష్ట ప్రకారం మురళితో పెళ్ళి జరిపించారు. . అందుకే ఈనాడు ఈ సంఘటనను జీర్ణించుకో గలిగింది పార్వతమ్మ. సాకేతకు నెత్తి-మీదినుండి పెద్దకొండ దిగిపోయినంతగా తేలికగా నిట్టూర్చింది. .

పార్వతమ్మకు కొడుకు పెళ్ళి ఇంటి ముందు అట్టహాసంగా చెయ్యలేక-పోయామే అనే బాధ మాత్రం కలిగింది. ఆ దిగులు కూడా లేకుండా ఇరువైపుల పెద్దలూ ఆనందంగా వేడుకలు జరిపించారు....

పెద్దవాళ్ళ ఇష్టాలతో, వారి సమక్షంలో, సరదాల సంబరాలతో వేడుకల మధ్య మనస్సులు కలిసిన జంటకు జరిగే వివాహం జీవితంలో మరపురాని ఒక మధురమైన ఘట్టం ...

పార్వతమ్మ సంతృప్తి చెందింది

కొడుకు బ్రహ్మచారిగానే ఉండిపోతాడేమో అని బెంగపెట్టుకున్న పార్వతమ్మకు వధువును గురించిన పట్టింపు చాలావరకూ తగ్గిపోయింది ...

ఎవరో ఒకరు.... వాడో ఇంటి వాడైతే చాలు.... .

పార్వతమ్మ సంతృప్తిలో చోటు చేసుకున్న భావం అదే.

* * * *

"సత్యా .."

"ఊ... ..."

"మాట్లాడు... "

"ఊహుం.... మాటలు రావడం లేదు."

"సత్యా! నా జన్మలో ఇంత ఆనందం వుందని నేనెప్పుడూ అనుకోలేదు. .."

"ఈ ఆనందం .. నమ్మశక్యం కాని ఈ అదృష్టం.... నేను ఇంత అదృష్ట-వంతురాలినని నాకు తెలీదు శ్రీ... "

"సత్యా చేజార్చుకున్న వజ్రం ...ఇక దొరకదేమో అన్ని నిరాశ పెంచుకున్న తరుణంలో దొరకడం నా అదృష్టం కాదూ .. ?

"ఊహుం.. . అదృష్టం నాది...."

"కాదు.... మనది. ఒ.కె."

సాకేత మృదువుగా నవ్వేసింది.

"సత్యా! నామీద కోపం పోయిందా....?"

"ఊహుం... " చిలిపిగా తల తిప్పింది సాకేత

"సత్యా! నీకోపం పోగొట్టే మందు నా దగ్గరుంది ... ఇలారా... ఇంకొంచెం అబ్బే....మరి కాస్త... ."

మమతానురాగాలు నిండిన మధురమైన కౌగిలి.

మనస్సు పండిన కమ్మని ఊసులు.... స్నేహాన్ని మమతను పండించే మధురమైన బాసలు.... కలిసిన హృదయాలు పండించే మధురిమలు...

మల్లెల ఫక్కున నవ్వాయి గదిలో.

చందమామ తొంగి చూసి సిగ్గుపడి మరీ తప్పుకుంది.

ఎద వీణ మధురంగా మ్రోగిన వేళ –

సాకేత, శ్రీధర్ గుండెలో ఒదిగిపోయింది తన్మయంగా.

(అయిపోయింది)


మాటలకు మౌనానికి
మధ్య మధుర క్షణాలు
ఏదియేమయినా పరవాలేదనుకొనే మధుర క్షణాలు మీ జీవితంలో ఎన్నో. మౌనసామ్రాజ్యం వాడిలో ఉద్వేగపూరితమైన నవ్వుతో—ఏకమైన వేళ. ఇంకెవ్వరూ, కాదు ఈ ప్రపంచమే ఏమైనా పరవా లేదు నిజమే. మీకు ఈ మధుర క్షణాలకు మధ్య ఏదీ అడ్డురాకుండా ఉండేందుకు అవసరమైనది కోహినూర్ లేత ఎఱుపు మీ మృదువైన ఆలోచనలకు సున్నితత్వానికి రక్షణనిస్తుంది. శ్రేష్ఠమైన లేటెక్స్‌తో తయారుచేయబడినది. పూర్తి రక్షణ నివ్వడానికి ఎలెక్ట్రానిక్ సాధనాలతో పరీక్ష చేయ బడినది. మృదువుగా ఉండేందుకు ల్యూబ్రికేట్ చేయబడింది.
KOHINOOR
కొత్త ప్యాకింగ్‌లో ముచ్చటగా మూడు
KOHINOOR
లేత ఎఱుపు సుకుమారమైన కండోమ్
TTK తయారీ.

లావెక్కినందుకు ఉద్యోగంలోనుంచి ఉద్వాసన!

పారిస్‌కు చెందిన బ్రిటాని ఎలక్ట్రానిక్ కంపెనీ అనే వో కంపెనీలో బెర్నార్డ్ అనే వో 52 ఏళ్ళ కార్మికుడు కాస్త లావెక్కాడని 123 కిలో గ్రాముల బరువు తేలాడని, అతను పని చేయలేడనీ ఆ సంస్థ అతన్ని పనిలో నుంచి తొలగించిందట. నేనెంత లావుంటే మీకేల! నేను పని చేయగలను అని అతను మొర్రో- మన్నా యాజమాన్యంవారొప్పక పోయేసరికి ఆతని తోటి కార్మికులంతా చేరి సమ్మె ఆరంభించారట- భించరా మరి!

వర్గపోరాటానికి ఇద్దరి బలి!

కడప జిల్లా బద్వేలు తాలూకాకు చెందిన పోరు మామిళ్ళ అనే గ్రామంలో జక్కా నాగిరెడ్డి వర్గానికి శీలం చిన్నగురివిరెడ్డి వర్గానికి మధ్య గత ఏడాదిగా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోందట. మొన్న డిశంబరు 17 ఉదయం వున్నట్టుండి పచ్చగడ్డి భగ్గు- మందట ఈ ఘర్షణలో బల్లాలు, ఈటిలు, కత్తులూ, రాళ్ళూ రప్పలేగాక, నాటు బాంబులు కూడా వాడారట. తత్ఫలితంగా ఇద్దరు నాయకులూ, వారితో పాటు ఉప్పర పెదరామయ్యనే 50 ఏళ్ళాయనా కూడా చనిపోయారట. చాలామందికి తీవ్రంగా గాయాలయ్యాయట

చెట్టుపైనించి పడి వృద్ధుని మృతి!

జగిత్యాల తాలూకా కుమ్మరిపల్లి గ్రామానికి చెందిన 60 ఏళ్ళ నర్సింహులు అనే వృద్ధుడు కల్లు గీతకని తాటిచెట్టెక్కి అక్కణ్ణుంచి పడి, మొన్న 11వ తేదీన చనిపోయాడట.

ప్రాణం తీసిన ప్రియుడు!

ఆంబూరు పన్నీర్ సెల్వం నగరుకు చెందిన కళ అనే వో 25 ఏళ్ళ వివాహితురాలు తన మొగుడు గోవిందసామితో పోట్లాడి, ఇద్దరు పిల్లలనూ చేత్తో పుచ్చుకు తన మొగుడున్న గుడియాతం నుంచి తన వూరు వచ్చేసి పాతవాడి స్కూలులో 'ఆయా'గా పనికి కుదిరి 30ఏళ్ళ విన్సెంట్ అనే అతని ప్రేమలో పడి, అతనితో రహస్యంగా కాపురమే చేయనారంభించిం- దట. కోపంతో పుట్టింటికి పోయి, అనక తానే తిరిగి వస్తుందని ఎదురు చూసిన గోవిందసామి అంబూరు వచ్చి తన అక్క ఇంటికి వెళ్ళి అక్క కూతురైన తన భార్యను కాపరానికి రమ్మన్నాడట ఆ రోజు మధ్యాహ్నం పెరటిదోవన విన్సెంట్ వచ్చి మంచి లాడ్జిలో రూమ్ బుక్ చేశాను హాయిగా కాలం గడుపుదాం గమ్మున రా అని ఆమెను పిలిచాడట. పరిస్థితులు బాగులేవని, రాత్రికి ఎలాగయినా వచ్చి కోర్కె తీరుస్తానని ఆమె అతనికి చెప్పిందట దానికా విన్సెంటు తాను సిద్ధంగా తెచ్చిన డబ్బాలోని కిరస- నాయిలు దిగ్గునామె మీద గుమ్మరించి, నిప్పంటించి, తృటిలో పారిపోయాడట ఆ 'కళ' కాలి చని- పోయిందట

ప్రేమ్‌చంద్‌వర్మ హత్య!

ఒకనాటి యం పి. 65 ఏళ్ళ ప్రేమ్‌చంద్ వర్మ అనే ఆయన ఇంటికి (ఢిల్లీ) 14వ తేదీ రాత్రి వెళ్ళి తలుపు తట్టారట కొందరు దుండగులు. ఇంట్లో వారు తలుపు తీయగానే లోపలకు సరసర ప్రవేశించి ప్రేమ్‌చంద్ వర్మను యినప్పెట్టి తాళం యివ్వమని గద్దిస్తే ఆయన లొంగకపోయేసరికాయన్ని కాళ్ళూ చేతులూ కట్టేసి; పరుపులో చుట్టేసి ఆ పరుపును ఇనుప కమ్మిలతో కొట్టేసరికాయన దారుణంగా చనిపోయారట. ఆ దుండగలు యిల్లంతా భీభత్సం చేసి, నగా నట్రా తీసుకు పారిపోయారట.

గర్భస్రావ వ్యతిరేకుల సంఘం కోరిక!


టెస్ట్ ట్యూబ్ బేబీని రూపొందించిన డాక్టరు రాబర్ట్ ఎడ్వర్డ్స్‌ను శిక్షించి తీరాలని బ్రిటీషు గర్భ- స్రావ వ్యతిరేకుల సంఘం కోరిందట. ఆయన కృత్రిమ పిండాన్ని తయారు చేయు పనిలో ఆ కణాలను తల్లి గర్భంలో ప్రవేశపెట్టడానికి బదులు ఒక రకం ప్లాస్టిక్ కంచంలో వుంచి అందులోనే పిండంగా మారు- తుందా అని చేసిన ప్రయోగంలో ఆ అండం పిండంగా మారక, చనిపోయిందని, ఇది శిశు హత్యే- నని వారు పేర్కొన్నారట.


ఉద్యోగ ప్రకటనలలో వింత పోకడలు!

డల్లాస్ ఉద్యోగ ప్రకటనల్లో వో ప్రకటన ఈ విధంగా వున్నదట. "అందమైన అమ్మాయి కావలెను కన్ను చెదురు అందము, చక్కని అవయవముల పొంకము, తెలివి, ఆధునిక వస్త్రధారణ, చక్కగా రుచికరంగా వంట తెలిసి నాలుగైదు భాషలు తెలిసిన, శుభ్రమైన, ఓరిమి కలిగిన, ప్రపంచ దేశాలు తిరిగిన, చక్కని సన్నని పిక్కలు, తొడలు కలిగిన, మెత్తని చదునైన పొత్తి కడుపుతో, సంగీతము వచ్చి వున్న అందమైన అమ్మాయి కావలెను."


అమెరికాలో ఆల్కహాల్‌పై మోజు!

అమెరికాలోని వో ఆల్కహాలు కంపెనీకి చెందిన రిసర్చి- డెవలప్‌మెంట్ విభాగం వారు జనులాల్కహా- లెంత వరకూ ఉపయోగించుతున్నారు అని 750 మంది మగ, ఆడల మీద ప్రయోగించారట. ఒక రకం మూత్ర పరీక్ష ద్వారా రెండ్రోజుల క్రితం మత్తు పదార్థాలు వాడినా తెలియ చేసే పరీక్ష చేశారట. ఆశ్చర్యకరంగా మొత్తం 750 మందీ మత్తు పదా- ర్థాల సేవలోనే వున్నట్టు తేలిందట. అధిక శాతం "మార్జు ఆనా" అనే మత్తు పదార్థమే ఎక్కువ సేవించినట్టు తేలిందట- ఓం! తత్ సత్యం !! □






నంగునూరు శ్రీనివాసరావు
సమర్పణ
లక్ష్మీఫిలింస్ కంబైన్స్
ఆలయదీపం
నిర్మాత: ఎన్.ఆర్.అనురాధాదేవి
PRAGATHI
శ్రీధర్



కె. ఎస్. ఆర్.–విజయవాడ

నా వయస్సు 21 సంవత్సరాలు. నేను 'అమీబియాసిస్' వ్యాధితో బాధ పడుతున్నాను. ఈ వ్యాధి ఎందువలన వస్తుంది? ఇది పూర్తిగా తగ్గు-తుందా? ఏదైనా పులుపు, కారపు వస్తువులు తింటే విరోచనాలు అవుతాయి.

★ అమీబియాసిస్ అనేది ఎంటమీబా హిస్టోలిటికా అనే సూక్ష్మ క్రిమి వల్ల వస్తుంది. దీనికి జీవకణాలను నాశనం చేసే శక్తి ఉంటుంది. ప్రేవులలో ఇవి సాధారణంగా నివాస మేర్పరుచుకొని, అక్కడినుండి రక్తం ద్వారా లివర్‌కి, ఊపిరి తిత్తులకీ, ఇతర శరీర భాగాలకీ వెళ్ళే అవకాశం కలిగి ఉంటాయి. వ్యక్తిగత అపరిశుభ్రత, కలుషితమైన నీరు, ఆహార పదార్థాలు ఈ రోగం రావటానికి కారణా లవుతాయి. వైద్యుల సలహా ప్రకారం క్రమబద్ధంగా మందులు వాడితే తప్పకుండా ఈ రోగం పూర్తిగా నయమవుతుంది.

ఎమ్. ఆర్. ఆర్.–హైదరాబాద్

నాకు పెండ్లయి ఒక సంవత్సరము అయినది. ఒక బాబు ఉన్నాడు. నేను ఇంకా రెండు, మూడు సంవత్సరములు పిల్లలు వద్దు అనుకుంటున్నాను. నిరోధ్ వాడదామని అనుకొంటున్నాను. కాని షాప్‌కి వెళ్ళి కొనాలంటే సిగ్గుగా వున్నది. పోస్టల్‌లో వచ్చే అడ్రస్ వుంటే చెప్పండి.

★ ఆ షాపు వారి అడ్రసుకే లెటరు వ్రాయండి. వి. పి. పి. లో పంప-మనండి. లేక మీకు దగ్గరలో ఉన్న ఫామిలీ ప్లానింగ్ సెంటర్‌లోని లేడీ డాక్టర్‌లను కలిసి అడిగి తీసుకోవటం అన్నిటికన్నా శ్రేష్ఠం.

జి. యస్. ఆర్.–గుంటూరు

నా వయస్సు 17 సంవత్సరములు. ప్రస్తుతం ఇంటర్ చదువు-తున్నాను. నేను 6 వ క్లాసులో వుండగా ఎడమ కాలుమీద స్పర్శజ్ఞానం లేనట్లు తెలుసుకొని స్కూల్లో పరీక్ష చెయ్యటానికి వచ్చిన డాక్టరుకి చూపిస్తే కాలుమీద తెల్లగా వచ్చినచోట నూనె రాయమని చెప్పారు. 10 వ క్లాసుకి వచ్చిన తరువాత చేతులమీద, పిర్రలమీద తెల్లని స్పర్శజ్ఞానం లేని మచ్చలు కనబడినవి. వెంటనే సబ్-సెంటర్‌కి వెళ్ళి చూపిస్తే 10 రోజులకు మందులిచ్చారు. ఇప్పుడు నా ఎడమ కాలు మొత్తం అంతా వ్యాపిస్తోంది. కాలు మొత్తం సర్శ జ్ఞానం లేకుండా పోతుదేమోనని భయంగా వున్నది.

★ మీరు మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో స్కిన్ డిపార్ట్‌మెంటులో గాని, లెప్రాలజిస్టులవద్ద గాని చూపించుకోవటం చాలా అవసరం.

వై. ఎన్. ఆర్.–ఏలూరు

నాకు కాళ్ళమీద పాము పొలుసుల్లాగ వుంటుంది. శీతాకాలములో పొట్టు రాలిపోతుంది. దీనికి కారణ మేమిటి? చాలా మందులు వాడినా గుణం కనిపించలేదు. దీనికి మందులు ఏమివాడాలి?

★ డిపోసాలిక్ అనే ఆయింట్‌మెంట్ పైపూతగా వాడి చూడండి.

గవర్నర్ హితవు :

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ డిసెంబర్ 20 న జాతీయ భూభౌతిక శాస్త్ర పరిశోధన సంస్థలో జరిగిన భారత భూ భౌతిక శాస్త్రజ్ఞుల సంఘం 21 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, నిరంతర క్షామ పీడితమైన రాయలసీమలోని భూగర్భ సంపదను ప్రజోపయోగం చేయడానికి జాతీయ భూ భౌతిక శాస్త్ర పరిశోధన సంస్థ ప్రత్యేక పరిశోధనలు జరపాలని సూచించడం సముచితంగా ఉంది రాయలసీమ జిల్లాలలో అపారమైన ఖనిజ సంపద ఉంది అర్ధ శతాబ్ది క్రితం ఒక విదేశీ సంస్థ అనంతపురం సమీపంలో పెన్న ఇసుకను ఉపయో-గించి ఒక గొప్పగా జు ఫ్యాక్టరీ పెట్టదలచింది. పెన్న ఇసుక చాల సున్నితమైంది గనుక సున్నితమైన గాజు వస్తువులను తయారు చేయడం సాధ్యమని ప్రచారం చేసింది. కీర్తిశేషులు కల్లూరి సుబ్బారావు-గారు వరిటి నాయకులు దానిని సమర్థించారు కూడ కాని కొందరు పెద్దలు విదేశ సంస్థల బహిష్కారం సాకుతో ప్రతిఘటించడంవల్ల ఆ ఫ్యాక్టరీ రాక-పోయింది. అది ఏర్పడివుంటే అనంతపురం జిల్లా, పెక్కు అనుబంధ పరిశ్రమలతో ఎంతో అభివృద్ధి-చెంది ఉండేది అనంతపురం జిల్లా లో ముగ్గు-రాళ్ళు, సున్నపు రాళ్ళు, వజ్రాలు, బంగారం లభిస్తాయి. కడప జిల్లా లో ముగ్గురాళ్ళు, సున్నపు-రాళ్ళు, రాతినార, ముద్దుబంకమన్ను, తెల్లబంక-మన్ను, కర్నూలు జిల్లాలో సున్నపురాళ్ళు, ముగ్గు-రాళ్ళు, ఇనుము, రాతినార, చిత్తూరు జిల్లాలో ఇనుప ఖనిజం, టంగ్‌స్టన్ మున్నగు ఖనిజాలు విరివిగా లభిస్తాయి వీటిని జాతికి ఉపయోగ-కరంగా వినియోగిస్తే రాయలసీమలో కరువు ఎప్పుడో పరారయిపోయేది. ఈ విషయంలో అరబ్బు దేశాలను వరవడిగా తీసుకోడం అవసరం. వాటికి ఉన్న మహత్తర ఖనిజం ముడి పెట్రోలు. దానిని వినియోగించి అవి నేడు అష్టైశ్వర్యాలతో తుల-తూగుతున్నాయి.

హైదరాబాదు నోట్‌బుక్

రాకేష్ శర్మ విశ్వాసం

భారత దేశానికి 1990 కి రోదసిలో నౌకను ప్రయోగించగల సంపూర్ణ శక్తి ఏర్పడుతుందని, ఆర్థిక సంపత్తి పరిమితులవల్ల వ్యోమగాములను రోదసిలోకి పంపజాలక పోతున్నదని ప్రథమ భారతీయ వ్యోమగామి స్క్వాడ్రన్ లీడర్ శ్రీ రాకేశ్ శర్మ డిసెంబర్ 14 న ఉస్మానియా విశ్వవిద్యాలయం తనకు సన్మానం జరిపినప్పుడు తెలిపారు. వ్యోమ-గామిని రోదసిలోకి పంపడానికి భారతీయ రోదసీ పరిశోధన సంస్థ శాస్త్రీయమైన శక్తిని సంపా-దించినా ధనలోపం ఉందని ఆయన అన్నారు. రోదసిలో తన పదిరోజుల అనుభవాన్ని ఆయన వివరిస్తూ, రోదసినుంచి భూమండలం మహా-సుందరంగా కనిపిస్తుందని, రంగురంగుల మట్టి దిమ్మలాగ వింతగొలుపుతుందని అన్నారు. "నేను భారత దేశంతోపాటు అన్ని దేశాలనూ చూడ-గలిగాను" – అని అన్నారు. రోదసీ నౌకనుంచి శ్రీమతి ఇందిరాగాంధితో శ్రీ రాకేశ్ శర్మ సంభాషించినప్పుడు, భారత దేశం ఎలా వుందనే ప్రశ్నకు సారే జహాసే అచ్ఛా హిందోస్తాఁహ మారా అని ఆయన అన్నారు. అంత-రిక్షంలో సిల్వర్ జర్మానియం మిశ్రమలోహంనుంచి లోహపు గాజును తయారు చేయడానికి సంబంధించి చేసిన అద్భుత ప్రయోగ ఫలితాలు వచ్చే జనవరికి తెలుస్తాయని, మిశ్రమలోహం ముచ్చులను సోవియట్ యూనియన్‌నుంచి భారత దేశానికి తెప్పించారని, వాటిపై పరిశోధనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోదసిలో తను జరిపిన యోగాభ్యాసం మంచి ఫలితం ఇచ్చిందని ఆయన అన్నారు. రెండో రోజు యోగాసనంవల్ల తన వెన్నెముక నొప్పి-పోయిందని, తాను రోదసినుంచి భూమికి తిరిగి వచ్చిన పిదప తన బరువు 200 కిలో గ్రాములున్నట్టు అనిపించిందని, ఈ భావం దాదాపు మూడు రోజు-లుందని ఆయన అన్నాడు.

సురంగ మార్గాలు అవసరం :

జంట నగరాలలో నానాటికీ జన సమ్మర్దం, వాహనాల సమ్మర్దం ఎక్కువ కావడంవల్ల పౌరుల రాకపోకలకు చాల ఇబ్బందిగా ఉంది. నగరపౌరులు ట్రాఫిక్ నిబంధనలను పాటింపక పోవడం సహజం కావడంవల్ల ప్రమాదాలు మరీ ఎక్కువవుతున్నాయి. వాటిని నివారించడానికి మునిసిపల్ కార్పొరేషన్ పెక్కుచోట్ల సురంగ మార్గాలు – చిన్నవి ఏర్పాటు చేయడం అవసరం. అలాటి ముఖ్య ప్రాంతాలు కొన్నింటిని సూచిస్తాను. కోఠీ సర్కిల్, నయాపుల్ సర్కిల్, చార్మినార్, నాంపల్లి సర్కిల్, ఆబిడ్స్ సర్కిల్, ఆర్టీసి సర్కిల్, చార్‌మినార్ చౌరస్తా సర్కిల్, కాచిగూడా సర్కిల్, నారాయణ గూడ సర్కిల్, సికిందరాబాద్ స్టేషన్ సర్కిల్, సీతాఫల్-మండి సర్కిల్ మున్నగుచోట్ల అవసరం.

ఉపశ్రుతి :

మీరు బాగా ప్రసంగించారండీ? –అన్నాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఒక కాంగ్రెస్ ప్రముఖునితో. ఎందుకు మాట్లాడనూ. మాగురువు-గారు కల్లూరు సుబ్బారావుగారు. ఆయన నాన్ కో ఆపరేషన్ పైన నాలుగు గంటలు, కో ఆపరేషన్‌పైన మూడు గంటలు, ఆపరేషన్‌పైన రెండు గంటలు, రేషన్‌పైన గంట, షన్‌పైన అరగంట మాట్లాడేవారు తెలుసా? – అన్నారు ఆయన.

–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor : S. Radhakrishna, Phones : P. B. X : 61247, 61248 & 75667.

పెరిగే పిల్లలకి కావాలి కాంప్లాన్



కేవలం కాంప్లాన్ లోనే వాళ్ళకు ప్రతి రోజూ అవసరమయ్యే 23 కీలక ఆహార పదార్థాలున్నాయి.

పిల్లల పెరుగుదల సామాన్యంగా, వాళ్ళకి 15, 16 ఏళ్ళొచ్చేసరికి రమారమి పూర్తవుతుంది.

ప్రోటీన్లు, పెరుగుదలకు నేరుగా తోడ్పడే పోషక పదార్థాలు. అందుకే, మీ పిల్లలకు అవసరం, కాంప్లాన్—యిప్పుడు. కాంప్లాన్‌లో అత్యుత్తమమైన ప్రోటీన్లు–పాల ప్రోటీన్లు (20%) ఉన్నాయి. దాంతోబాటే దాన్లో 22 యితర కీలక అహారపదార్థాలు ఉన్నాయి.

కాంప్లాన్ రుచికరమైన సువాసనల్లో దొరుకుతుంది.

23

కీలక ఆహార పదార్థాలు ఆరోగ్యబద్ధమైన పాళ్ళలో

ప్రొటీన్	రిబొఫ్లానిక్
కొవ్వు పదార్థాలు	నికొటినమైడ్
కార్బోహైడ్రేట్	కాల్షియమ్
కేల్షియమ్	పాంటొథెనేట్
పాస్ఫరస్	కోలిన్
సోడియం, క్లోరైడ్ (సిఎల్ రూపంలో)	పైరిడాక్సిన్ (బి6)
	విటమిన్ బి12
పొటాషియమ్	ఫోలిక్ ఏసిడ్
ఐరన్	విటమిన్ సి
అయోడిన్	విటమిన్ డి
విటమిన్ ఎ	విటమిన్ ఇ
విటమిన్ బి1	విటమిన్ కె

పాలు కలపనవసరం లేదు.



కాంప్లాన్® – సంపూర్ణంగా ఆరోగ్యబద్ధమైన ఆహారం

GK&E.B84.GLC.68 Tel

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

